

కార్మికుల మాసపత్రిక

# మన వర్కర్

ఏప్రిల్ 2020 వెల: రూ .10/-



## వందల మైళ్ళు నడిచిన వలస కార్మికులు









ఏప్రిల్ 2020

# మనవర్కర్

సి.ఐ.టి.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ మాసపత్రిక

సంపుటి : 07 సంచిక : 04

విడి ప్రతి వెల : రూ. 10/-

సం॥ చందా : రూ. 100/-

## విషయ సూచిక

కార్టూనీయం -------------------- 4
కవర్‌స్టోరీ -------------------- 5-7
సిఐటియు గొంతుక -------------- 8, 9
వలస కార్మికులకు ------------- 10, 11
సిఐటియు ఆధ్వర్యంలో ----------- 12-14
కేరళ సాంఘిక విప్లవకారుడు ---------- 15
విశ్లేషణ -------------------- 16
అతిధులుగా వలస కార్మికులకు --------- 17
దృశ్యమాలిక ------------------ 18-22
శ్రామిక మహిళ --------------- 23, 24
బ్యాంకులు ----------------- 25, 26
పోరాటం ------------------ 27, 28
కరోనా విపత్తులో -------------- 29, 30
వినదగునెవ్వరు చెప్పినా ---------- 31, 32
కవితలు ------------------ 33, 34

మేనేజర్
మనవర్కర్
ఇ.నం.1-7-139/44, ఎన్.వి.బి.స్మారక కేంద్రం,
ఎస్.ఆర్.కె.నగర్, రిసాలగడ్డ, జమీస్తాన్‌పూర్, ముషీరాబాద్,
హైదరాబాద్-20. ఫోన్ : 27612474.
E-mail :manaworker14@gmail.com
ఫ్యాక్స్ : 27646565

ఎడిటోరియల్‌బోర్డు
ఎడిటర్ : పద్మశ్రీ
సభ్యులు :
ఎం.సాయిబాబు, భూపాల్, ఆర్.సుధాభాస్కర్, కె.భాస్కరరావు, జి.తిరుపతయ్య, సత్యభాస్కర్.

మేనేజెరియల్ బోర్డు
మేనేజర్ : పి. రాజారావు
అసిస్టెంట్ మేనేజర్ : పి. సుధాకర్
సభ్యులు
చుక్క రాములు, పాలడుగు భాస్కర్, వై.సోమన్న, కె. రమేష్, పి. శ్రీకాంత్

Printer, Publisher P. Rajarao on behalf of CITU Telangana State Committee, Printed at Prajasakthi Daily Printing Press, Plot No.21/1, Azamabad, Industrial Area, Near RTC Kalyana Mandapam, Musheerabad, Hyderabad - 20. Published from CITU Office, 1-7-139/44, SRK Nagar, Zamistanpur, Hyderabad - 20. Editor : Padmasri.

సంపాదకీయం

# పని పరిస్థితుల మెరుగుదల కోసం మరో పోరాటం

**కా**ర్మిక వర్గానికి మేడే శుభాకాంక్షలు. ఈ సంవత్సరం కార్మిక దినోత్సవం ఒక అసాధారణమైన పరిస్థితుల్లో జరుపుకో బోతున్నాము. ఎన్నడూ కనీవినీ ఎరుగని ఉత్పాతం కరోనా వైరస్ రూపంలో ప్రపంచాన్ని చుట్టుముట్టింది. అగ్ర రాజ్యం, అభివృద్ధి చెందిన దేశాల మొదలుకుని చిన్న ద్వీపాలను, దేశాలను కూడా వదలకుండా తన ప్రతాపం చూపిస్తోంది. గత నెలన్నర రోజులుగా ఏ ఇద్దరు కలిసినా, పేపర్, టీవీ, సోషల్ మీడియా, రేడియో చూసినా 'కరోనా' కబుర్లు తప్ప మరో మాట లేదు. యావత్ మానవాళి జీవితాన్ని అతలాకుతలం చేస్తోంది. మొత్తం మీద అన్ని వర్గాల ప్రజానీకం దీని ప్రభావానికి గురైనప్పటికీ, కోట్లాదిగా ఉన్న కార్మికవర్గం మరింత ఎక్కువ ఇబ్బందుల పాలవుతున్నదనేది మన ముందున్న 'నగ్నసత్యం'.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఎన్నడూలేని రీతిలో తలెత్తిన కరోనా వైరస్ అంతర్జాతీయ సంక్షోభం ఫలితంగా దాదాపు 40 కోట్ల మంది భారతీయులు దారిద్ర్యంలోకి జారుకునే ప్రమాదముందని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఒ) హెచ్చరించింది. వీరందరూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారేనని పేర్కొంది. అంతేకాదు, ప్రపంచ వ్యాప్తంగా వందల సంఖ్యలో దేశాలను అతలాకుతలం చేస్తున్న కరోనా వైరస్ వల్ల 2020 సం॥లో సుమారు 9.5 కోట్ల ఫుల్ టైమ్ ఉద్యోగులు, లేదా 6.7 శాతం పని గంటలకు ఉచితం అయ్యే అవకాశం వుందని కూడా పేర్కొంది.

భారతదేశంలో తీసుకుంటున్న లాక్‌డౌన్ చర్యల వల్ల ఇప్పటికే ఉద్యోగాలు కోల్పోవటం, వేతనాల్లో కోతలు వంటి ప్రభావాలు చోటు చేసుకుంటున్నాయి. అంతేకాదు, ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల నేపధ్యంలో రిటైర్ ఉద్యోగులకు కూడా ముప్పువాటిల్లనుంది. దేశవ్యాప్తంగా సుమారు ఎనభై వేల మందిని తొలగించే అవకాశాలున్నాయని రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సర్వేలో వెల్లడైంది.


ఇదిలా వుండగా, రాష్ట్రం పరిస్థితి దానికి భిన్నంగా ఉండబోదు. కోవిడ్ -19 దెబ్బకు రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు కుప్పకూలే పరిస్థితి వచ్చింది. పరిశ్రమలపై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఆధారపడిన 18.5 లక్షల మంది కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడ్డారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు అత్యధిక సంఖ్యలో కర్ణాటక, మధ్యప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, ఒరిస్సా, బెంగాల్ రాష్ట్రాలకు చెందిన వారు కూడా వున్నారు. లాక్‌డౌన్‌తో ఎక్కడి పనులక్కడ ఆగిపోవటంతో భవన నిర్మాణ రంగ కార్మికులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. దాదాపు 30 రోజులుగా ఆదాయం లేకపోవటంతో మహానగరాల నుండి వారి స్వంత ఊర్లకు చేరుకునేందుకు కాలినడకన ప్రయాణం చేస్తున్నారు.

దేశంలో నిరుద్యోగ రేటు ఏప్రిల్ 5 నాటికి అంతకుముందు ఎన్నడూ లేనంతగా 23.4శాతానికి పెరిగింది. ఉపాధి కల్పన రేటు 38.2 శాతానికి పడిపోయింది. దేశవ్యాప్త మూసివేత మొదలైనప్పటినుంచి ఇప్పటిదాకా దేశంలో సుమారు 12కోట్ల ఉద్యోగాలు పోయాయని నివేదికలు చెబుతున్నాయి.


తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు కల్పించాలని ఏళ్ళ తరబడి పోరాటం చేస్తున్న ఆశాలు, అంగన్‌వాడీలు, రెండవ ఎ.ఎన్.ఎం లు, కాంట్రాక్ట్ నర్సుల బాధలు, డిమాండ్లు వినటానికి కూడా ఇన్నాళ్ళూ అటు కేంద్ర ప్రభుత్వానికి, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధగాని, బాధ్యత గాని లేకపోయింది. కానీ ఈ రోజు మొత్తం దేశమే 'కరోనా' మహమ్మారి కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతుంటే ఈ 'ఆశా' దీపాలే ముందుకొచ్చి నిరంతరం తమ సేవలను అందిస్తున్నారు. అటు రోగులకే కాదు, ఇటు తమతోటి కార్మికులకు కూడా ఆపన్నహస్తం అందిస్తున్నారు.


అయితే సందట్లో సడేమియా లాగా మన కేంద్ర ప్రభుత్వం కరోనా బూచిని ముందు పెట్టుకుని కార్మిక చట్టాల్లో మరిన్ని కఠోర మార్పులు తేవటానికి రంగం సిద్ధం చేస్తోంది. ఉత్పత్తిని పట్టాలెక్కించాలనే పేరుతో రోజుకు పని గంటలను 8 నుండి 12 గంటలకు మార్చటానికి పూనుకోబోతున్నదని మీడియాలో వార్తలు వస్తున్నాయి. దీనికోసం ఫ్యాక్టరీ చట్టంలోని సెక్షన్ 51ను సవరించే యోచన చేస్తున్నట్లు కూడా తెలుస్తోంది. ఇందుకు అవసరమైన పారిశ్రామిక సంబంధాల కోడ్ బిల్లు 2020 ను పార్లమెంట్‌లో ఇప్పటికే ప్రవేశపెట్టింది. కేంద్ర ప్రభుత్వం యొక్క ఈ మోసపూరిత చర్యను కార్మికవర్గం నిరోధించాలి.

8 గంటల పనిదినం కోసం పోరాడి, ప్రాణాలు విడిచిన కార్మికయోధుల స్మృతిలో మేడే ను అంతర్జాతీయంగా కార్మిక దినోత్సవంగా జరుపుకుంటాము. ముందే చెప్పుకున్నట్లు ఈ 2020 మేడే సందర్భంగా కూడా మనం మరలా ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావలసిన అవసరం ఎంతో ఉంది. భవిష్యత్ విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేలా యావత్ కార్మికవర్గం సన్నద్ధం కావటం నేడు మనముందున్న తక్షణ కర్తవ్యం.






పట్నంలో బోల్డు ఇళ్లు కట్టానన్నావు, నాలుగు రోజుల కోసం నీకు ఇల్లే లేదా!




# కార్టూనీయం




# కోరలు సాచిన కరోనా - విలవిలలాడుతున్న శ్రామికజనం

- పాలడుగు భాస్కర్

**యా**వత్ ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా మహమ్మారి భారత్ పైన కోరలు సాచింది. కరోనా వ్యాధి ప్రబలకుండా ప్రజలంతా ఇంటికే పరిమితమయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లాక్‌డౌన్‌కు పూనుకున్నాయి. మొదట ఏప్రిల్ 30 వరకు ప్రకటించినప్పటికీ వైరస్ ప్రమాదం తీవ్రతరం కావడంతో కేంద్ర మే 3 వరకు, రాష్ట్రంలో మే 7 వరకు పొడగించాయి. అంతర్ రాష్ట్ర సరిహద్దుల్ని మూసివేశారు. ప్రజా రవాణాను బంద్ చేశారు. వీధుల్లోకి వచ్చేవారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాణాంతక కరోనా మహమ్మారి పై దేశం మొత్తం కలసికట్టుగా సాగించాల్సిన సమరంలో పౌరులకు విధించిన నియంత్రణలు శిక్షకాదు - ఆరోగ్యాలకు రక్ష.

కరోనా ప్రభావం నేపథ్యంలో జాతినుద్దేశించి ప్రధాని మోడీ చేసిన ప్రసంగం ప్రజలకు మనోధైర్యాన్నిచ్చేదిగా లేదు. వైరస్ ప్రబలకుండా కొన్ని సూచనలు చేసి చేతులు దులుపుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతలను నిర్వహించలేదు. బాధ్యతంతా ప్రజలపై నెట్టేసి తప్పించుకున్నారు. ఇతర దేశాలు కూడ లాక్ డౌన్ ప్రకటించాయి. రానున్న ఇబ్బందులను ఎదుర్కొనడానికి సిద్ధం కావాల్సి ఉన్నందున, ప్రజల హక్కులను గౌరవిస్తూ అనేక దేశాలు లాక్ డౌన్ విధించడానికి మూడు రోజుల ముందు నోటీసులు జారీ చేశాయి. 130 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో మాత్రం జనతా కర్ఫ్యూ 3 రోజుల ముందు ప్రకటించి లాక్‌డౌను కేవలం 4 గంటలు మాత్రమే గడువు ఇచ్చి ప్రకటించింది. నాలుగు గంటల వ్యవధి లోపు దేశమంతా మూతపడుతున్నట్లు మోదీ ప్రకటించారు. రైళ్ళు, విమానాలు, బస్సులతో సహా వాహనాలన్నీ ఎక్కడికక్కడే నిలిపివేయాలని ఆదేశాలిచ్చారు. ప్రారంభంలో ప్రజలను ఆదుకోవడానికి ఎలాంటి ఆర్థిక ప్యాకేజీనిని ప్రకటించ లేదు. శాస్త్ర విజ్ఞానంతో కరోనా భూతాన్ని ఎదుర్కొటానికి, వేక్సిన్ కనిపెట్టటానికి, మందులు తెలుసుకోవడానికి ప్రపంచమంతా తలమునకలవుతుంటే ప్రధాని మోదీ మాత్రం దీపం చిట్కాలతో సరిపెట్టుకున్నాడు.

అదే సందర్భంలో దేశ వ్యాపితంగా నగరాల్లో 'రెక్కాడితేనే - డొక్కాడే' కోట్లాది మంది వలస కార్మికులు, రోజు వారీ కూలీలు, అసంఘటిత రంగ కార్మికుల గురించి కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా ఆలోచించలేదు. పారిశ్రామిక కేంద్రాల్లోనూ, ఇతర రంగాల్లో కాంట్రాక్ట్ కార్మికులుగా, నిర్మాణ రంగ కార్మికులుగా, రైస్ మిల్లు వర్కర్స్, ఆపరేటర్స్‌గా, హమాలీలుగా,




ట్రాన్స్ పోర్టు రంగంలో డ్రైవర్లు, క్లీనర్లుగా, అడ్డమీద కూలీలుగా, డెలివరీ బాయ్స్‌గా, సెక్యూరిటీ గార్డులుగా,ఇంటి పనివారు, రెస్టారెంట్లు, హోటల్స్, సినిమా హాల్స్, షాపింగ్ మాల్స్, స్వయం ఉపాధి ద్వారా జీవనం సాగించే వారంతా ఉపాధి కోల్పోయి దయనీయ స్థితికి చేరారు. అత్యవసర లాక్ డౌన్ వల్ల తిండి కూడ దొరక్క స్వదేశంలోనే కాందిశీకులై స్వగ్రామాలకు నడిచి వెళ్తున్నారు. గ్రామాల్లో ఉపాధి దొరకక తరిమివేస్తే పట్టణాలకు ఆశ్రయం కోసం వచ్చిన వారు అదే గ్రామాలకు ప్రాణ భయంతో పరుగులు పెడుతున్నారు. అంతర్ రాష్ట్రాల వలస కార్మికుల బాధలు వర్ణనాతీతం.

కరోనా వైరస్ విషవాయువు కాదు. సునామీ కాదు, అది రోగి నుండి అంటుకునే మహమ్మారి. మన దేశంలో కేరళ రాష్ట్రంలో కరోనా మొదట 2020 జనవరి 30న సోకింది. దాదాపు నెల రోజులకు పైగా కేంద్రం పట్టించుకోలేదు. ఈ కాలంలో అమెరికా అధ్యక్షుడు ట్రంఫ్ భారత పర్యటన మీద దృష్టి కేంద్రీకరించారు.

ఫిబ్రవరి 24-25 తేదీల్లో నమస్తే ట్రంప్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ తరువాత మధ్యప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం వస్తే అక్కడ అధికారం చేజిక్కించుకునే బీజేపీలో మునిగి తేలారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించిన తరువాతనే

కరోనా తీవ్రత వారికి గుర్తొచ్చింది. ఈ విషయంలో రాష్ట్రాలే ముందుగా మేల్కొన్నాయి, కేరళ ప్రభుత్వం అక్కడ ముందుగా రంగంలోకి దిగి తన ప్రజలను కాపాడుకునే ప్రయత్నాలు సమర్థవంతంగా చేసింది.

కరోనా వైరస్ నియంత్రణకు రాష్ట్రాన్ని లాక్ డౌన్ చేస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు గారు ప్రకటించారు. ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జనతా కర్ఫ్యూ సందర్భంగా తెలంగాణ సమాజం ఐక్యతను చాటిందని కితాబిచ్చారు. ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డకు ధన్యవాదాలు తెలియజేశారు, ఇదే స్ఫూర్తితో లాక్ డౌనను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా ఎదుర్కొనాలంటే స్వీయ నియంత్రణ తప్పదని, ఎవరి ఇండ్లకు వాళ్ళు పరిమితం కావాలన్నదే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అన్నారు. అనవసరంగా బయటకి వచ్చి ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని హెచ్చరిస్తూ, మరింత కఠినంగా అమలుచేయాలని ఆదేశించారు. 1897 అంటువ్యాధుల చట్టం అమలులోకి తెచ్చారు. రాష్ట్ర పాలనా యంత్రాంగమంతా ఆగమేఘాలపై రంగంలోని దిగింది. పోలీసులు ఎక్కడికక్కడ చెకపోస్టులు ఏర్పాటుచేశారు. అన్నిరకాల వాహనాలపై ఆంక్షలు విధించారు. అనే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. తెలంగాణ రాష్ట్రమంతా నిర్బంధంలోకి వెళ్ళింది. రాష్ట్రంలో ఉగాది, శ్రీరామనవమి, గుడ్ ఫ్రైడే, ఈస్టర్ ఉత్సవాలను రద్దు చేశారు. మసీదులు, గురుద్వారాలు, దేవాలయాలు మూసివేస్తున్నట్లు ప్రకటించారు.

కోవిడ్-19ని కట్టడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 116.25 కోట్లతో వసతి, ఆహారం, వైద్య సంరక్షణ, నమూనా సేకరణ పరికరాలు, తనిఖీలు, స్క్రీనింగ్ తదితర ఖర్చులకు కేటాయించారు. ముఖ్యమంత్రి గారు ప్రైవేట్ పరిశ్రమల యాజమాన్యాలకు కాంట్రాక్ట్ కార్మికులకు లాక్ డౌన్ కాలంలో పూర్తి వేతనాలివ్వాలని ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో 87.59 లక్షల తెల్లరేషన్ కార్డులున్నాయని, ఒక్కొక్క రేషన్ కార్డుకు రూ. 1,500/-లు, ప్రతి వ్యక్తికి 12 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామన్నారు. నేటికీ లబ్దిదారులందరికీ అవి చేరలేదు. రేషన్ కార్డు లేని వారి సంఖ్య ఇంకా లక్షల్లోనే వున్నారు. లక్షలాది మందిగా వున్న భవన నిర్మాణ రంగ కార్మికుల ఊసే లేకుండాపోయింది. భవన నిర్మాణరంగ వెల్ఫేర్ బోర్డులో సుమారు 13 లక్షల మంది పేర్లు నమోదు చేసుకున్నారు. రూ.2300ల కోట్లు సంక్షేమ నిధులు బోర్డులో మూలుగుతున్నాయి. వాటిని లాక్ డౌన్ సమయంలో వీరి జీవన భృతి కోసం ఖర్చు చేయడానికి ప్రభుత్వానికి చేతులు రావడం లేదు. ఇప్పటికే కేరళ, ఢిల్లీ రాష్ట్రాల లాంటి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వెల్ఫేర్ నిధుల నుండి ప్రతి కార్మికుడికి రూ.5000/-లు వారి బ్యాంక్ అకౌంట్లలో వేసి వారికి చేయూతనిచ్చాయి. రవాణ రంగ కార్మికులకు కూడ కేరళ, ఢిల్లీ ప్రభుత్వాలు రూ.5000/-లు సహాయం అందించాయి. ఉత్తర తెలంగాణలో లక్షలాది మంది మహిళలు బీడీ పరిశ్రమపై ఆధారపడ్డారు. ఈ కార్మికులు నిరాదరణకు గురౌతున్నారు.

రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్న బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఒరిస్సా, ఛత్తీస్ గడ్, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కార్మికులు వలసవచ్చి తెలంగాణలో జీవిస్తున్నారు. మొదట్లో వారికి రూ. 500/-లు, 12 కిలోల బియ్యం ఇచ్చే హడావుడి చేశారు. ఇప్పుడు వారి ఊసే ఎత్తడం లేదు. ఎలాంటి సహాయం అందక కష్టాల్లో ఉన్న వారి గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లే వారు చేతులెత్తేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని గ్రేటర్ హైదరాబాద్‌లోని చుట్టుప్రక్కల జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుండి ప్రతిరోజు లక్షలాది మంది కార్మికులు ఉపాధి కోసం వచ్చి జీవనం కొనసాగిస్తున్నారు. పనిచేస్తేనే బుక్కెడు బువ్వ దొరుకు తుంది. కరోనా వ్యాధి ప్రమాదం గురించి అంతగా తెలియని నిరక్షరాసులు వారు. 2020 మార్చి 22న విధించిన జనతా కర్ఫ్యూ మరుసటి రోజుకి సాధారణ స్థితికి వస్తాయని భావించి ఆ ఒక్కరోజు ఎక్కడో ఒకచోట తలదాచుకున్నారు. కానీ లాక్ డౌన్‌ను పొడిగించడంతో రైళ్ళు, బస్సులు, ఇతర ప్రైవేట్ రవాణా సౌకర్యాలు కూడా ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దాంతో ఉపాధి కోసం హైదరాబాదు వచ్చిన భవన నిర్మాణ రంగం, ట్రాన్స్ పోర్ట్ కార్మికులు, అడ్డా కూలీలు, స్వయం ఉపాధి చేసుకునేవారు, ఇతర రాష్ట్రాల నుండి వలసవచ్చిన వారు. వారికి స్థిర, అద్దె నివాసాలు లేకపోవడంతో రోడ్ల ప్రక్కన, చెత్తకుప్పల సమీపంలో బిక్కుబిక్కున దినదిన గండంగా రోజులు గడుపుతున్నారు.

ఈ లాక్ డౌన్ కాలంలో అనేకమందిని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించింది. అత్యవసర సేవల పేరుతో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సహాయక చర్యల్లో పాల్గొంటున్న మున్సిపల్, గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు, ఇతర ఉద్యోగులు, ఆరోగ్య - వైద్య సిబ్బంది, ఆషా వర్కర్లు వారికి సంబంధించిన రక్షణ, ఆరోగ్య భద్రతల గురించి మాత్రం ప్రభుత్వం పట్టించుకోలేదు. గాంధీ హాస్పిటల్ లో సహా వరంగల్, ఆదిలాబాద్, నిర్మల్, గద్వాల, వనపర్తి, నిజామాబాద్, కామారెడ్డి ఇంకా అనేక జిల్లాల్లో డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఆషా వర్కర్లు, పంచాయితీ కార్మికుల పై దాడులు జరిగాయి. వీరి సేవలకు చప్పట్లే సరిపోవు. వీరు కరోనా బారిన

పడకుండా వారికి సరైన సదుపాయాలు అందించాలి. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలను గమనిస్తే అత్యవసర సేవలందించే సిబ్బందికి అవసరమైన అన్నిరకాల రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. అయితే దానికి భిన్నంగా మన దగ్గర పరిస్థితులు కన్పిస్తున్నాయి. పారిశుద్ధ్య సిబ్బందికి కనీసం మాస్కులు సైతం సరఫరా చేయని దయనీయ స్థితిని ఎలా అర్థం చేసుకోవాలి.

ప్రారంభంలో కేవలం మాటలు, సూచనలు చేసి అసలు బాధ్యత నుండి మోడీ సర్కార్ తప్పించుకుంది. వారం రోజుల తరువాత అంతర్జాతీయంగానే విమర్శలు రావడంతో మోడీ ప్రభుత్వం రూ.1.70 వేల కోట్లు ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. ఇది ఏ మూలకు సరిపోదు. ప్రధాని కొత్త నివాసానికి రంగులు, ఇతర సింగారాలు, నూతన పార్లమెంట్ సెంట్రల్ విస్టా సుందరీకరణ, నిర్మాణ ప్రాజెక్ట్ కోసం రూ.20,000 కోట్లు కేటాయిస్తే, మొత్తం దేశ ప్రజలకు ఆర్థిక ప్యాకేజి కోసం రూ.1.70 కోట్లు కేటాయించారు. కరోనాను ఎదుర్కొనడానికి యుకె 39 బిలియన్లు (రూ.2,965 కోట్లు), యుఎస్ 1.2 ట్రిలియన్లురూ. 9,12,300 కోట్లు), ఫ్రాన్స్ 45 బిలియన్లు, (రూ.3,42,135 కోట్లు), న్యూజిలాండ్ 8 ట్రిలియన్లు (రూ.6,0824 కోట్లు), ఇటలీ 28 బిలియన్లు (రూ.2,12,884 కోట్లు), కెనడా 56 బిలియన్లు (రూ.4,25,768 కోట్లు), సౌత్ కొరియా 10 బిలియన్లు (రూ.76,0,30 కోట్లు) కేటాయించింది.

మోడీ ప్రభుత్వ తన ప్రభు భక్తిని చాటుకోవడం కోసం కార్పొరేట్లకు ఇప్పటికే రూ.7.78 లక్షల కోట్లు రాయితీలిచ్చింది. విగ్రహాల ఏర్పాట్లకు రూ.3,000 కోట్లు, ఆర్భాటపు ప్రచారాలకు రూ. 5,000 కోట్లు, ఎన్నికల నిర్వహణకు రూ.2,700 కోట్లు కార్పొరేట్లకు రూ.14,000 కోట్లు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ పర్యటన సందర్భంగా నమస్తే ట్రంపు రూ.100 కోట్లు ప్రజాధనాన్ని మంచినీళ్ళలాగా ఖర్చు చేసిన మోడీ సర్కార్ కరోనా వైరస్ పై పోరాటానికి నామమాత్రపు కేటాయింపులు చేసి చేతులు దులుపుకుంది. ప్రభుత్వ గోడౌన్లలో 7.60 ఆహార ధాన్యాలు నిల్వ ఉన్నాయి. అవన్నీ ఎలుకలపాలౌతున్నా ఈ విపత్కర పరిస్థితుల్లో పేదలకు ఉచితంగా పంపిణీ చేయడానికి మాత్రం మోడీ సర్కారుకు చేతులు రావడంలేదు. ఈ స్థితిలో కూడా మోడీ ప్రభుత్వం తన వర్గ స్వభావాన్ని చాటుకుంది.

కేంద్రం ప్రవేశపెట్టిన 2020-2021 బడ్జెట్‌లో పెట్టుబడి దారులకు 5 లక్షల కోట్లు రాయితీలు ప్రకటించడానికి మాత్రం తెగ ఉబలాటపడింది. సందట్లో సడేమియా అన్నట్లు లీటర్ పెట్రోల్ రూ.18/-ల వరకు, డీజిల్ పై రూ.12/-లు ఎక్సైజ్ డ్యూటీ పెంచుకునేందుకు ఆర్థిక బిల్లుపై చర్చ లేకుండానే పార్లమెంట్‌లో చట్టసవరణ చేసుకొని ప్రజలపై రూ.39,000 కోట్ల అదనపు భారం మోపింది.

కేరళ మోడల్ దేశానికి ఆదర్శం కావాలి. దేశ వ్యాపితంగా నిర్వహిస్తున్న సహాయక శిభిరాల్లో 70శాతం కేరళ ప్రభుత్వమే నిర్వహిస్తున్నది. ఆర్థిక సంక్షోభ ప్రభావం, నిఫా తదితర వ్యాధుల బారీ నుండి కోలుకుంటున్న సమయంలోనే కరోనా వైరస్ వచ్చి పడింది. పేదలు, అణగారిన వర్గాలు, దినసరి కూలీల, జీవనోపాధి దెబ్బతింటున్న నేపథ్యంలో కూలీలకు, దారిద్ర్య దిగువున ఉన్న వారికి కేరళ వామపక్ష ప్రభుత్వం రూ.20 వేల కోట్ల ఆర్థిక ప్యాకేజీని ప్రకటించి దేశానికే ఆదర్శంగా నిలిచింది. కేరళలో వివిధ పథకాల ద్వారా ఇస్తున్న సామాజిక పెన్షన్లను అడ్వాన్స్ గా ఇవ్వాలని, ఏ పెన్షన్ పొందని వారికి కూడ రూ.1,000/-లు చొప్పున ఇవ్వడానికి రూ.1,320 కోట్లు కేటాయించింది. ఆరోగ్య సంరక్షణ ప్యాకేజీ క్రింద మరో రూ.500 కోట్లు కేటాయించింది. పేదలకు 20 రూపాయలకే ఆహారం అందించింది. అందుకు రూ.1,000 కోట్లు కేటాయించింది. ఆహార పదార్థాల ధరలను రూ.20 /-లకి తగ్గించి అందుబాటులోకి తెచ్చింది. ఈ ధరలను కూడా భరించలేని పేదలకు ఉచితంగానే ఆహార పదార్థాలను అందజేసింది. ప్రయాణ వాహనాలకు పన్ను రాయితీలు, విద్యుత్, నీటి బిల్లులు చెల్లింపులకు గడువు సడలిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిది. ఎపిఎల్, బిపిఎల్, అనే తేడా లేకుండా ఏ కార్డుకైనా ప్రతి ఒక్కరికి ఒక నెల సరుకులు ఉచితంగా అందజేస్తున్నది. డ్వాక్రా సభ్యులందరికీ రూ.2,000/-ల రుణం ఇస్తున్నది.

దీపాలు వెలిగించడం, చప్పట్లు కొట్టడం వంటివి పేదల కడుపులు నింపవు. కరోనా నివారణకి రాష్ట్రాలకు మోడీ ప్రభుత్వం సరిపడా ఆర్థిక ప్యాకేజీ అందించాలి. ప్రతి కుటుంబానికి తక్షణమే బ్యాంక్ అకౌంట్‌లో రూ.7,500/-లు వేయాలి. పేదలకు ఉచితంగా మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేయాలి. తక్షణం దేశవ్యాప్తంగా పబ్లిక్ హెల్త్ సిస్టం బలహీనంగా ఉన్న రాష్ట్రాలకు జాతీయ విపత్తుగా పరిగణించి కేంద్రం సహకారం అందించాలి. ఆరోగ్య రంగం కేంద్ర బడ్జెట్‌లో కనీసం 6 శాతం నిధులు పెంచాలి. టెస్టింగ్ సౌకర్యాలు పెంచాలి, ఆరోగ్య శాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి, కార్పొరేట్ వైద్యాన్ని నియంత్రించాలి. కరోనా వైరస్ వల్ల ఆర్థిక ఇబ్బందులు వల్ల విలవిలలాడుతున్న పేదలు, అసంఘటితరంగ, వలస కార్మికులకు ఆర్థిక సహాయం చేయాలి. కరోనా వైరస్ నివారణ కోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేయడానికి పూనుకోవాలి. పౌర సమాజం యావత్తు అందుకు సహకరించాలి. ✤

# కార్మికవర్గ సంఘీభావం - భౌతికదూరం పాటించడం

## దేశవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పట్ల కార్మికవర్గ సంఘీభావం

దేశ వ్యాప్తంగా అమలవుతున్న లాక్‌డౌన్ కారణంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటూ వారికి సంఘీభావం తెలపాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) పిలుపునిచ్చింది. లాక్‌డౌన్ ప్రభావానికి గురైన ప్రజలకు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా వున్న సిఐటియు యూనిట్లన్నీ ప్రయత్నిస్తున్నాయి. ముఖ్యంగా ఆహారం అందుబాటులో లేని వలస కార్మికులను ఆదుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు.

దేశంలోని పలు ప్రాంతాలలో వున్న వలస కార్మికులకు సహాయ కార్యక్రమాలు నిర్వహించే పనిలో ఇప్పటికే సిఐటియు కార్యకర్తలు నిమగ్నమయ్యారు.

దేశ రాజధాని ఢిల్లీ పరిధిలో ఒంటరిగా మిగిలిన అనేక మంది వలస కార్మికులకు ఆహార పొట్లాలనూ, రేషన్ సరుకులనూ అందించారు. సహాయం అర్థిస్తూ వస్తున్న విజ్ఞప్తులను అందుకునేందుకు సిఐటియు ఢిల్లీ రాష్ట్ర కమిటీ నిధి వసూళ్ళ కోసం పిలుపునిచ్చింది. 5మంది వున్న ఒక కుటుంబానికి ఆహారం మరియు నిత్యావసరాలకు ఒక వారానికి రూ.1200/-లు ఖర్చవుతుందని అంచనా వేశారు. దానికి అనుగుణంగా కొన్ని నిధులు కమిటీకి అందాయి. ఇప్పటివరకు ఈ విధమైన ఆహారం, నిత్యావసరాలను ఒక వారానికి సరిపడే విధంగా 30 మంది చేనేత కార్మికులకు, బెంగాల్ నుండి వచ్చిన 90 మంది రోజు కూలీలకు మరియు జమ్ము కాశ్మీర్ నుండి వచ్చిన 40 మంది కార్మికులకు అందించడం జరిగింది. దీనితోపాటు 3 ప్రాంతాలలో పారిశ్రామిక కార్మికులకు ఆహారం అందించడంతో పాటు కొంతమంది కోసం సామూహిక వంటశాలలను కూడా నడుపుతున్నారు. నోయిడా సిఐటియు కమిటీ మాల్దాలోని 80 మంది కార్మికులకు ఆహార వస్తువులను అందజేసింది.

గుజరాత్‌లోని భావ్‌నగర్ ప్రాంతంలో 1053 మంది వలస కార్మికులకు ఒక వారానికి సరిపడా రేషన్ సరుకులను సిఐటియు కమిటీ అందించింది.

మహారాష్ట్రలోని పశ్చిమ ముంబైలో అంధేరీ ప్రాంతంలోని 250 మంది వలస కార్మికులకు సిఐటియు ఆహార పొట్లాలను పంచింది. ఈ ఆహార పొట్లాలను అందించే కార్యక్రమం ఇంకా పలు ప్రాంతాల్లో నిర్వహించారు. పశ్చిమ జోగేశ్వరీ ప్రాంతంలో, విల్లేపార్లీ, ఖార్‌రోడ్, బంద్రా, శాస్త్రీనగల్, మాహిమ్ మరియు ఇతర పరిసర ప్రాంతాల్లో ఈ విధమైన పంపిణీ నిర్వహించారు. కూరగాయల వ్యాపారులు ఈ ఆహార పొట్లాల తయారీకి కూరగాయలు అందించారు.

కర్నాటకలోని పలు జిల్లాల్లో సహాయ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సిఐటియు కమిటీ బెంగుళూరు మరియు పరిసర ప్రాంతాల్లోని వలస కార్మికులకు ఒక వారానికి సరిపడే ఆహార వస్తువుల కిట్‌ను 10,000 మంది కార్మికులకు అందించింది.

హర్యానా రాష్ట్రంలోని జిల్లా కమిటీలు వలస కార్మికులకు సంబంధించిన సర్వేలు నిర్వహించి వారిని గుర్తించి వారికి స్థానిక ప్రజల నుండి, ఎన్.జి.ఓ ల నుండి సహాయం అందేలా కృషి చేస్తున్నారు. కైతాల్ జిల్లాలో కొంతమంది ఉత్తరప్రదేశ్ నుండి వచ్చిన వలస కార్మికులకు ఒక వారినికి సరిపడా రేషన్ సరుకులు అందించారు. గుర్‌గావ్‌లో పశ్చిమబెంగాల్ మరియు ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన వందలాది మంది కార్మికులు ఒంటరిగా మిగిలి ఆహార సమస్యతో ఇబ్బందిపడుతున్నారు. సిఐటియు కమిటీ వారికి సహాయ మందించేందుకు కృషి చేస్తోంది. ఫరీదాబాద్‌లోనూ ఇతర జిల్లాల్లోనూ ఇటువంటి సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

కేరళలో రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఇతర ప్రజాసంఘాలతో కలిసి అన్ని కేంద్రాలలోనూ వలస కార్మికులకు ఆహారం అందించడంతో పాటు ఇతర సహాయ కార్యక్రమాలను నిర్వహించడంలో పెద్దయెత్తున కృషి చేస్తోంది.

ఉత్తరప్రదేశ్‌లో లక్నో సిఐటియు కమిటీ 10 మంది భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు 10 కిలోల బియ్యం, 3 కిలోల పప్పు, 1 సాల్ట్ పాకెట్ అందించారు.

కాన్పూర్‌లోనూ, సహరాన్‌పూర్‌లోనూ, అలహాబాద్‌లోనూ అక్కడ వున్న పరిమిత వనరులతోనే అవసరమైన వారికి ఆహార వస్తువులను అందించేందుకు కృషి చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో ఉత్తరప్రదేశ్ నుండి వచ్చిన గ్రానైట్ కార్మికులకు ఆహార వస్తువులను అందించారు. హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో పశ్చిమబెంగాల్ నుండి వచ్చిన వలస కార్మికులకు సహాయం అందించారు. తమిళనాడులోని చెన్నైలో వలస కార్మికులకు సహాయం అందించారు.

అనేక రాష్ట్రాలలో సిఐటియు కమిటిలు అత్యంత ప్రభావానికి గురైన వలస కార్మికులను ఆదుకొనేందుకు కృషి చేశారు.

ఈ సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు, నిధుల కొరతతో పాటు, ప్రయాణ ఆంక్షలతో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. అనేక రాష్ట్రాలలో ప్రత్యేకించి బిజెపి పాలిత ప్రాంతాలలో సిఐటియు కార్యకర్తలకు కర్ఫ్యూపాస్‌లను ఇవ్వడానికి

→

# కరోనా సాకుతో కార్మిక హక్కులపై దాడి

**క**రోనాను అడ్డం పెట్టుకుని కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల పనిదినాన్ని 8 నుండి 12 గంటలకు పెంచబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ గాని ఆర్డినెన్స్ గానీ ప్రభుత్వం తెచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

మోడీ ప్రభుత్వం యొక్క ఈ కార్మిక వ్యతిరేక చర్యను సిఐటియు ఖండించింది. అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తపన్ సేన్ విడుదల చేసిన పత్రికా ప్రకటన.

కేంద్ర ప్రభుత్వం కార్మికుల దినసరి పనిగంటలను 8 నుండి 12కు పెంచబోతున్నట్లు మీడియా లో వస్తున్న వార్తల పట్ల సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) తీవ్ర ఆందోళన వ్యక్తపరుస్తోంది.

లాక్ డౌన్ మరియు తదనంతర కాలంలో ఉత్పత్తి / సేవారంగాలకు సహాయమందించాల్సిన ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం పని గంటల పెంపును పరిశీలిస్తున్నట్లు కన్పిస్తోంది. ఇందుకోసం ఫ్యాక్టరీ చట్టంలోని సెక్షన్ 51 ను సవరించే యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

లాక్ డౌన్ / తదనంతర ప్రత్యేక పరిస్థితులలో కార్మికులు అదనపు గంటలు పని చెయ్యాల్సిన అవసరముందనుకున్నా అందుకు ఫ్యాక్టరీ చట్టంలోని ఓవర్ టైం క్లాజ్‌ను ఉపయోగించు కోవచ్చని, దీనికోసం ఫ్యాక్టరీ చట్టాన్ని సవరించాల్సిన అవసరం లేదని సిఐటియు అభిప్రాయపడుతోంది. తమ మాస్టర్లైన కార్పొరేట్లు / యాజమాన్యాలు కార్మికులచేత ఉచితంగా అదనపుగంటలు పని చేయించుకునే అవకాశం కల్పించడమే ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశ్యం! కార్మికుల జీతాలు / ఆదాయాల్లో నేరుగా కోత విధించి కార్పొరేట్లకు/ యాజమాన్యాలకు కాసులవర్షం కురిపించడానికి కరోనా పరిస్థితిని ప్రభుత్వం ఉపయోగించుకుంటోంది.

అంతర్జాతీయ ప్రమాణంగా అంగీకరించబడిన 8 గంటల పనిదినాన్ని మార్చే ఆలోచనతో ఇప్పటికే మోడీ ప్రభుత్వం పావులు కదుపుతోంది. ఇందుకవసరమైన పారిశ్రామిక సంబంధాల కోడ్ బిల్లు 2020 ను పార్లమెంట్ లో ఇప్పటికే ప్రవేశపెట్టింది.

పనిదినమనేది ఎన్నిగంటలనేది ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించుకోవచ్చని బిల్లులో పేర్కొనబడింది. అంటే ఒక చట్టం ద్వారాగాక ప్రభుత్వం యొక్క కార్యనిర్వాహక ఆదేశాల ద్వారా పనిగంటలు ఖరారవుతాయి. అయితే ఈ బిల్లు ఇంకా పార్లమెంట్ ఆమోదం పొందాల్సి వుంది.

ప్రస్తుత పరిస్థితుల్లో ఒక కార్యనిర్వాహక ఆదేశం ద్వారా, ఒక ఆర్డినెన్స్ ద్వారా సాధారణ దినసరి పని గంటలను 8 నుండి 12కు పొడిగించే అవకాశాన్ని కొట్టిపారెయ్య లేము.

ఈ చర్య కార్మికులకు ఓవర్ టైం చెల్లించాల్సిన బాధ్యత నుండి కార్పొరేట్లు / యాజమాన్యాలను తప్పించి, కార్మికులచేత ఉచితంగా అదనపు గంటలు పనిచేయించుకునే అవకాశం కల్పించే ప్రభుత్వ కుతంత్రం తప్ప మరోటికాదు.

ప్రభుత్వం చేపట్టబోయే ఈ దుష్టచర్య గురించి ఇంతవరకూ ఏ కేంద్రకార్మిక సంఘాన్నీ ప్రభుత్వం సంప్రదించకుండా త్రైపాక్షిక నియమాల్ని కాలరాసింది. కరోన మహమ్మారిని అందరం కలిసి సమైక్యంగా ఎదుర్కొందామన్న ప్రధానమంత్రి, ఇతర మంత్రుల భాషణలు సూక్తులు వట్టి మోసపూరితమైనవని రుజువయ్యింది.

కేంద్రప్రభుత్వం యొక్క ఈ మోసపూరిత చర్యను సిఐటియు తీవ్రంగా ఖండిస్తోంది. ఈ వినాశకర మార్గంలో ముందుకెళ్ళరాదని సిఐటియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. యూనియన్ల అనుబంధాలతో సంబంధం లేకుండా జాతీయ స్థాయిలో మరియు స్థానిక పని ప్రదేశాలలో కార్మికులంతా ఏకమై ప్రభుత్వం యొక్క ఈ తిరోగమన చర్యను ప్రతిఘటించాలని సిఐటియు పిలుపు నిస్తోంది.

---

→

నిరాకరించారు. అయినా కూడా సిఐటియు యూనియన్లు కార్యక్రమాలు నిర్వహించడానికే ముందుకు వచ్చాయి. ఈ కార్యక్రమాలు నిర్వహించే కార్మికులను ప్రభుత్వం గుర్తించి వారికి రేషన్ వస్తువులను అందించడంతో పాటు సామూహిక వంటశాలలను నిర్వహించాలని సిఐటియు ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసింది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు నిస్సహాయులకు రేషన్ మరియు ఆర్థిక సహాయం అందించాలని చేసిన విజ్ఞప్తులకు కూడా సిఐటియు కమిటీలు స్పందించి కృషి చేశాయి. దీనితో పాటు కార్మికులను పనిలో నుండి తొలగించడానికి వ్యతిరేకంగానూ వారికి జీతాలు చెల్లించకపోవడం లాంటి సమస్యలపైననూ సిఐటియు కార్యకర్తలు పోరాడుతున్నారు.

చాలా రాష్ట్రాలలో ఆరోగ్య మరియు అత్యవసర రంగాలలో పని చేస్తున్న కార్మికులకు కనీస రక్షణ సౌకర్యాలైన రవాణా, పారిశుద్ధ వస్తువులు, ఆహారం లాంటివి కూడా ప్రభుత్వాలు అందించడం లేదు.

ఈ మహమ్మారిని ఎదుర్కొనేందుకు కార్మికులు ధృఢ సంకల్పంతో వుండడమే కాక, ఆపదలో వున్న తమ సోదర సోదరీమణులకూ సహచర కామ్రేడ్లకూ అండగా నిలబడుతున్నారు. కార్మికులూ, కార్మికవర్గమూ దీనిని జయించి నిలబడుతుంది.

✤

# వలస కార్మికులకు సిఐటియు జిల్లా కమిటీలు చేసిన కృషి

1. **కోమరంభీం:** 38 మంది ఛత్తిస్‌ఘడ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ కార్మికులకు శానిటైజర్స్, మాస్కులు, గ్లౌజులు, సబ్బులు అందించారు. - 200 మంది మహారాష్ట్ర కార్మికులకు ఒక్కపూట భోజనం పెట్టారు.
2. **నిర్మల్ :** రాజస్థాన్‌కు చెందిన 60 మంది కార్మికులకు భోజనం పెట్టారు. - 350 ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బెంగాల్ కార్మికులు ప్రభుత్వ అధికారులతో బియ్యం, డబ్బులు అందించారు.
3. **మంచిర్యాల :** 9 మంది బెంగాల్ కార్మికులకు బియ్యం నిత్యవసర సరుకులు అందించారు.
4. **కరీంనగర్ :** 300 మంది మధ్యప్రదేశ్, బెంగాల్ కార్మికులకు అధికారులతో మాట్లాడి బియ్యం, డబ్బులు ఇప్పించారు.
5. **పెద్దపల్లి :** 295 మంది బెంగాల్, ఏపి కార్మికులకు బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఎన్‌టిపిసి కార్మికులకు 2000 మందికి యాజమాన్యంతో మాట్లాడి 16లక్షలు విలువ చేసే నిత్యావసరాల సరుకులు ఇప్పించారు. ఆర్.ఎఫ్.సి.సి కార్మికులు 1000 మందికి బియ్యం, రూ.500/-లు అధికారులతో మాట్లాడి ఇప్పించారు. 8000 మంది ఇటుక బట్టి కార్మికులకు బియ్యం, రూ. 500/-లు ఇప్పించారు.
6. **జగిత్యాల :** 50 మంది బెంగాల్ రైల్వే కార్మికులకు ఎమ్ఆర్ఓ ద్వారా బియ్యం, రూ.500/-లు ఇప్పించారు. సిఐటియు, యుటిఎఫ్ సంఘాల అధ్వర్యంలో మహారాష్ట్ర, ఒరిస్సాకు చెందిన 15 కుటుంబాలకు కుటుంబానికి 25 కేజీల బియ్యం, కూరగాయలు పంపిణి చేశారు.
7. **సిరిసిల్ల :** 300మంది బీహార్, ఉత్తర ప్రదేశ్ కార్మికులకు యమ్.ఆర్.ఓ ద్వారా బియ్యం, రూ. 500/-లు ఇప్పించారు.
8. **నిజామాబాద్ :** 80మంది బెంగాల్, బీహార్ కార్మికులకు బియ్యం, కూరగాయలు అందించారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ సంఘాల అధ్వర్యంలో రాజస్థాన్‌కు చెందిన 20 కుటుంబాలకు బియ్యం పంపిణి చేశారు. సిపి(ఐ)యం, సిఐటియు, ఆధ్వర్యంలో 20 కుటుంబాలకు కిరాణా సరుకులు అందించారు.
9. **కామారెడ్డి :** ఒరిస్సా, మహారాష్ట్రాకు చెందిన 300 మంది ఇటుక బట్టి కార్మికులకు యమ్.ఆర్.ఓ. ద్వారా బియ్యం, రూ. 500/-లు ఇప్పించారు.
10. **మెదక్:** మహారాష్ట్రకు చెందిన 60 కుటుంబాలకు ఒక్కపూట భోజనంతో పాటు, నిత్యావసర సరుకులు అందించారు.
11. **సిద్దిపేట :** బీహార్, మహారాష్ట్ర, నేపాల్‌కు చెందిన 30 కుటుంబాలకు బియ్యం, పంపిణి చేశారు. సిపి(ఐ)యం, సిఐటియు ఆధ్వర్యంలో 150 మంది మున్సిపల్, బీహార్, జార్ఖండ్, రాజస్థాన్ కార్మికులకు బియ్యం, కూరగాయలు, పండ్లు పంపిణి చేశారు.
12. **సంగారెడ్డి :** 33 బెంగాల్ కుటుంబాలకు 75 కిలోల బియ్యం, కూరగాయలు అందించారు. 50 మంది బిల్డింగ్ నిర్మాణ వలస కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేశారు. బెంగాల్‌కు చేందిన 8 కుటుంబాలకు కుటుంబానికి 25 కేజీల బియ్యం, రూ. 500/-లు చొప్పున అందించారు. అధికారులతో మాట్లాడి 750 మంది వలస కార్మికులకు బియ్యం, రూ.500/-లు ఇప్పించారు. 40మంది వలస కుటుంబాలకు బియ్యం సరుకులు అందించారు. మహింద్ర & మహింద్ర యూనియన్ అధ్వర్యంలో ఐస్‌క్రిం పరిశ్రమలో పనిచేస్తున్న 72 మంది ఒరిస్సా కుటుంబాలకు 50కేజీల బియ్యం, నిత్యావసరాల సరుకులు ఇచ్చారు. శాండ్విక్ యూనియన్ అధ్వర్యంలో 30మంది వలస కూలీలకు బియ్యం, సరుకులు, కూరగాయలు అందించారు.
13. **వరంగల్ (అ) :** 424 మంది బెంగాల్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఒరిస్సా, ఏపి కార్మికులకు 50 కేజీల బియ్యం, కూరగాయలు, వాటర్, 50కేజీల బ్లీచింగ్ పౌడర్, 60మాస్కులు, రూ. 9000 లు నగదు పంపిణి చేశారు.
14. **వరంగల్ (రూ) :** ఒరిస్సాకు చెందిన 50 మంది కుటుంబాలకు కూరగాయలు, గుడ్లు పంపిణి చేశారు. 50మంది ఉత్తరప్రదేశ్ కార్మికులకు యమ్.ఆర్.ఓ ద్వారా బియ్యం, రూ. 500/-లు ఇప్పించారు.
15. **జనగాం :** ఏపికి చెందిన 20 కుటుంబాలకు బియ్యం, సరుకులు అందించారు. సిఐటియు, ఎఐకెఏయస్, ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్, ఎమ్.కె.యమ్.కె.యస్, ఆధ్వర్యంలో బీహార్, ఏపికి చెందిన 200 కుంటుంబాలకు 3 కేంద్రాల్లో బియ్యం, కూరగాయలు పంపిణి చేశారు.
16. **భూపాలపల్లి :** బెంగాల్, బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, ఏపికి చెందిన 75 కుటుంబాలకు అధికారులతో మాట్లాడి బియ్యం, రూ.500/-లు ఇప్పించారు.
17. **ములుగు :** ఒరిస్సా, ఏపికి చెందిన 90మందికి యమ్.ఆర్.ఓ. ద్వారా బియ్యం, రూ. 500/-లు ఇప్పించారు.
18. **ఖమ్మం :** బెంగాల్, ఒరిస్సా, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్‌కు చెందిన 150 మంది కార్మికులకు భోజనాలు పెట్టారు. 250 మందికి నిత్యవసరాల సరుకులు అందించారు.
19. **కొత్తగూడెం :** 186 వలస కుటుంబాలకు 2 క్వింటాళ్ళ బియ్యం, 3క్వింటాల టమాట, 1క్వింటా పచ్చిమిర్చి, 50కేజీల నూనె, 50కేజీల గోదమ పిండి పంపిణి చేశారు.
20. **మహబూబ్‌నగర్ :** బెంగాల్, ఒరిస్సా, ఛత్తిస్‌ఘడ్, బీహార్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్‌కు చెందిన 600 మందికి మాస్కులు, సబ్బులు పంపిణి చేశారు. 35 మంది ఒరిస్సా కార్మికులకు బియ్యం, నిత్యవసరాల సరుకులు అందించారు.

**21. నాగర్ కర్నూల్ :** 100 మంది బీహార్, రాజస్థాన్ కార్మికులకు మాస్క్‌లు, సబ్బులు అందించారు. సిఐటియు, సిపి(ఐ)యం, ఆధ్వర్యంలో బీహార్, ఛత్తీస్‌గాడ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌కి చెందిన 200 మంది ఐస్‌క్రీం, చేరుకు రసం, పానిపూరి కార్మికులకు ఏప్రిల్ 8 నుండి ఒక్కపూట భోజనం పెడుతున్నారు.

**22. గద్వాల్ :** బీహార్‌కు చెందిన 20మంద హమాలీ కార్మికులకు యాజమాన్యంతో మాట్లాడి బియ్యం, సరుకులు ఇప్పించారు.

**23. నల్లగొండ :** 8 కేంద్రాల్లో 1110మంది బీహార్, జార్ఖండ్, ఒరిస్సా కార్మికులకు నిత్యవసరాల సరుకులు, బియ్యం, కూరగాయలు, పండ్లు, మాస్క్‌లు, సబ్బులు పంపిణి చేశారు. ఒక్కపూట భోజనం పెట్టారు. సిపి(ఐ)యం, సిఐటియు, ఆధ్వర్యంలో 4 కేంద్రాల్లో బీహార్, ఒరిస్సా కు చెందిన 200 మంది కార్మికులకు భోజనాలు, మాస్క్‌లు అందించారు.

**24. సూర్యాపేట :** బెంగాల్, బీహార్, జార్ఖండ్‌కు చెందిన 120 మంది కార్మికులకు యమ్.ఆర్.ఓ ద్వారా బియ్యం, రూ. 500/–లు ఇప్పించారు. ప్రైవేట్ వ్యక్తుల సహకారంతో 3 రోజుల పాటు ఒక్కపూట భోజనం అందించారు.

**25. యాదాద్రి :** 1000 మంది ఏపి, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర కార్మికులకు అధికారులతో మాట్లాడి బియ్యం, రూ.500/–లు ఇప్పించారు. 150 మంది ఉత్తరప్రదేశ్, ఏపి కార్మికులకు బియ్యం, నిత్యవసరాల సరుకులు పంపిణి చేశారు.

**26. మేడ్చల్ :** బెంగాల్, ఒరిస్సా, బీహార్‌కు చెందిన 500 మందికి 2 క్వింటాళ్ళ బియ్యంతో పాటు ఒక్కక్కరికి రూ.1000/–ల విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. 250 మంది బెంగాల్, బీహార్, మహారాష్ట్ర కార్మికులకు అట్లాస్ యూనియన్ సహకారంతో వారం రోజులపాటు ఒక్కపూట భోజనం పెట్టారు. సిఐటియు, జె.వి.వి, అధ్వర్యంలో చర్లపల్లి ప్రాంతంలో బెంగాల్, బీహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ లకు చెందిన 600 మందికి ఆహార ప్యాకెట్స్ పంపిణి చేశారు.

**27. రంగారెడ్డి :** బెంగాల్, అస్సాం, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన 900 మంది కార్మికులకు 21 కేంద్రాలలో భోజనాల ఏర్పాట్లతో పాటు ప్రభుత్వం ద్వారా బియ్యం, రూ.500లు అందించారు.

**28. హైదరాబాద్ (సెంట్రల్) :** బెంగాల్, బీహార్, మహారాష్ట్ర లకు చెందిన 440 మంది కార్మికులకు 20 కేంద్రాలలో బియ్యం, నిత్యవసరాల సరుకులు పంపిణి చేశారు. ఎల్ఐసి యూనియన్ సహకారంతో 200 మంది వలస కార్మికులకు బియ్యం, నిత్యవసరాల సరుకులు అందించారు.

**29. హైదరాబాద్ (సౌత్) :** 30 బెంగాల్ కుటుంబాలకు యమ్.ఆర్.ఓ, సహకారంతో రూ. 500/–లు విలువ చేసే నిత్యవసరాల సరుకులు పంపిణి చేశారు. బీహార్, ఒరిస్సా, బెంగాల్‌కు చెందిన 150 మంది కార్మికులకు అధికారులతో మాట్లాడి బియ్యం, రూ. 500/–లు ఇప్పించారు. ప్రైవేట్ వ్యక్తుల సహకారంతో బెంగాల్, కర్ణాటకకు చెందిన 80 మంది కార్మికులకు 4 క్వింటాళ్ళ బియ్యం అందించారు. సిఐటియు, ఎఐడిడబ్ల్యుఏ సంఘాల అధ్వర్యంలో 200 మంది బెంగాల్ కార్మికులకు ఆహార ప్యాకేట్స్ పంపిణి చేశారు. ఓ.సి.డి యూనియన్ అధ్వర్యంలో 30 బెంగాల్ కుటుంబాలకు 8 రోజులుగా ఒక్కపూట పెడుతున్నారు. ✤

## ఇతర రాష్ట్రాల నాయకులు ఇచ్చిన సమాచారం మేరకు వలస కార్మికులకు సిఐటియుగా చేసిన సహాయాలు

1. బెంగాల్ టియు నాయకులు కా॥ చిరంజితో దాస్ ఇచ్చిన సమాచారం మేరకు వరంగల్ అర్బన్‌లో వున్న ఆరుగురు బెంగాల్ కామ్రేడ్స్‌కు ప్రభుత్వ సహకారం బియ్యం, రూ. 500 లు ఇప్పించారు.
2. కర్ణాటకకు నాయకుడు తామన్‌లాల్ ఇచ్చిన సమాచారం మేరకు కుషాయిగుడలో 8 మంది కార్మికులకు బియ్యం, కూరగాయలు అందించారు.
3. బెంగాల్ కామ్రేడ్స్ ఇచ్చిన సమాచారం ద్వారా మేరేడ్‌పల్లిలో ఉన్న 100 మంది కార్మికులకు సిఐటియు హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్వర్యంలో ఒక్కపూట భోజనంతో పాటు ప్రభుత్వం అందించే బియ్యం రూ. 500/–లు ఇప్పించారు.
4. కా॥ అమల్ జౌమక్ సిఐటియు నాదియ జిల్లా అధ్యక్షుడు ఇచ్చిన సమాచారం మేరకు ఎల్.వి ప్రసాద్ కంటి అసుపత్రిలో చిక్సిత్స కోసం వచ్చిన ముగ్గురు బెంగాల్ కామ్రేడ్స్‌కు బియ్యం, నిత్యావసరాల సరుకులు టి.యస్.యు.ఇ.ఇ.యు అధ్వర్యంలో అందించారు.
5. కా॥ వాసుదేవ్ అచార్య గారు ఇచ్చిన సమాచారం మేరకు రంగారెడ్డి, సంగారెడ్డి, జిల్లాలో 80మంది కార్మికులకు బియ్యం, సరుకులు ఆ జిల్లా కమిటీల సహకారంతో ఇప్పించాము. బంజారాహిల్స్‌లో ఉన్నా 40 మంది బెంగాల్ కార్మికులకు బియ్యం, రూ.500/–లు అధికారులతో మాట్లాడి ఇప్పించారు.
6. కా॥ దెబషిష్‌రాయ్ ఇచ్చిన సమాచారం మెరకు సంగారెడ్డి, రంగారెడ్డి, నిజామాబాద్, హైదరాబాద్, వరంగల్ అర్బన్ జిల్లాలో ఉన్నా 473 మంది కార్మికులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ప్రభుత్వం అందించే సహాయం కూడా వారికి ఇప్పించారు.
7. బిసిడబ్ల్యు బెంగాల్ కామ్రేడ్స్ ఇచ్చిన సమాచారం మెరకు బాలానగర్, మాదాపూర్‌లో ఉన్న 47 మంది కార్మికులకు ఆహార ప్యాకెట్స్‌తో పాటు నిత్యావసరాల సరుకులు హైదరాబాద్ సిటీ కమిటీ సహకారంతో ఏర్పాటు చేశారు. ✤

# సిఐటియు ఆధ్వర్యంలో అసంఘటిత రంగ కార్మికులకు సహాయ కార్యక్రమాలు

1. **ఆదిలాబాద్:** ఆదిలాబాద్ టౌన్‌లో 4 క్వింటాళ్ళ కూరగాయలు 150 కుటుంబాలకు పంపిణి. 200 మందికి మాస్క్‌లు, 150 మందికి సబ్బులు, పంపిణి చేశారు. ఉట్నూర్ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ 50 కుటుంబాలకు రూ.100 లు నగదు, 150 మందికి మాస్క్‌ల పంపిణీ చేశారు.
2) **మంచిర్యాల :** మంచిర్యాల టౌన్‌లో గవర్నమెంట్ హాస్పిటల్ వర్కర్స్ 35 మందికి సబ్బులు, మాస్క్‌లు, గ్లౌజులు పంపిణీ. సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం నుండి 150 మందికి మాస్క్‌ల పంపిణీ. బెల్లంపల్లిలో మున్సిపల్ కార్మికులకు మాస్క్‌ల పంపిణీ చేశారు.
3. **ఆసిఫాబాద్ :** అంగన్‌వాడీ యూనియన్ ద్వారా 4వేల మాస్క్‌లు, 7 మండలాల్లో 10వేల మాస్క్‌లు, తిర్యాని మండలంలో ఆదివాసీలకు 300 మందికి భోజన ప్యాకేట్ల పంపిణీ చేశారు. కాగాజ్‌నగర్‌లో అంగన్‌వాడీ వర్కర్స్ ఆధ్వర్యంలో 13 మంది మున్సిపల్ కార్మికుల కుటుంబాలకు సబ్బులు, కూరగాయల, మాస్క్‌లు పంపిణీ చేశారు.
4. **నిర్మల్ :** నిర్మల్ టౌన్‌లో 2 కాలనీలలో 100 కుటుంబాలకు కూరగాయలు పంపిణీ. మొండి గుట్ట వద్ద 60 మందికి భోజన ప్యాకెట్స్ పంపిణీ. అంగన్‌వాడీ యూనియన్ **1)రాజామణి 2) లలిత 3) శశికళ** ద్వారా 100 కుటుంబాలకు మాస్క్‌లు, సరుకులు పంపిణీ చేశారు.
5. **నిజామాబాద్ :** సిఐటియు సిపి(ఐ)యం పార్టీ ఆధ్వర్యంలో 250 పేద కుటుంబాలకు కూరగాయలు, భవన నిర్మాణ, గ్రామపంచాయితీ 200 మంది కార్మికులకు కూరగాయలు, మాస్క్‌లు, గ్రామపంచాయితీ 100 మంది కార్మికులకు సబ్బులు కొబ్బరినూనె అందజేశారు.
6. **కామారెడ్డి :**
7. **కరీంనగర్ :** ఎల్.ఐ.సి యూనియన్ వారి సహకారంతో ఇంటి పనివారు, ఆటో డ్రైవర్స్, భవన నిర్మాణ కార్మికులకు 50 మందికి నిత్యవసరాల సరుకులు, కూరగాయలు, మున్సిపల్ 100 మంది కార్మికులకు బియ్యం, కూరగాయలు, మున్సిపల్ కార్మికులకు బియ్యం, నిత్యవసరాల సరుకుల పంపిణీ చేశారు.
8. **జగిత్యాల :** యుటిఎఫ్, సిఐటియు, ఆధ్వర్యంలో 15 కుటుంబాలకు 25 కేజిల బియ్యం, నిత్యవసరాల సరుకులు, కూరగాయలు, మల్యాల ప్రాజెక్టు అంగన్‌వాడీ యూనియన్ రజిత, ఆధ్వర్యంలో ఆశా, గ్రామపంచాయితీ గర్భిణీ స్త్రీలకు మాస్క్‌లు, సబ్బులు, 50 మందికి పంపిణీ చేశారు.
9. **పెద్దపల్లి :** భవన నిర్మాణ 50 మంది కార్మికులకు కూరగాయలు, సరుకులు, గోదావరిఖని మున్సిపల్ రిక్షా కార్మికులు 80 మందికి బియ్యం, నిత్యవసరాల సరుకులు, సింగరేణిలోని పారిశుద్ధ కార్మికులు 50 మందికి కూరగాయలు, ఇసుక లోడింగ్ అన్‌లోడింగ్ 30 మంది కార్మికులకు బియ్యం, సరుకులు, గ్రామపంచాయితీ కార్మికులు 25 మందికి భోజనాలు, ఆశా, గ్రామపంచాయితీ 400 మంది కార్మికులకు మాస్క్‌లు పంపిణీ చేశారు. మట్టి పని కార్మికులు 50 కుటుంబాలకు, ప్లాస్టిక్ కవర్స్ చెత్త ఏరుకునే 50 కుటుంబాలకు, ఇండ్లలో పని చేసే కార్మికులు 40 కుటుంబాలకు, సీసా కమ్మరి కార్మికులు 20 కుటుంబాలకు, బియ్యం, కూరగాయలు నిత్యవసరాల సరుకులు మాస్క్‌లు అందచేశారు.
10. **భుపాలపల్లి :** సుభాష్ కాలనీలో ఆశా, గ్రామపంచాయితీ, మున్సిపల్ కార్మికులకు 200 మాస్క్‌లు పంపిణి చేశారు.
11. **ములుగు :** తాడ్వయి మండలంలో 100 మంది ఆశా, గ్రామపంచాయితీ, పోలీసు అధికారులకు మాస్క్‌లు పంపిణీ చేశారు.
12. **వరంగల్ అర్బన్ :** ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ సహకారంతో మున్సిపల్ కార్మికులకు 12 రకాల నిత్యవసరాల సరుకులు 30 కుటుంబాలకు పంపిణీ చేశారు.
13. **వరంగల్ రూరల్ :** 100 కుటుంబాలకు గుడ్లు కూరగాయల పంపిణి, అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో 100 మాస్క్‌లు అందచేశారు.
14. **జనగాం :** 3 కేంద్రాలల్లో 200 కుటుంబాలకు బియ్యం, కూరగాయలు, 400 పేద కుటుంబాలకు భోజన ప్యాకెట్లు, మజ్జిగ, వాటర్ పంపిణీ చేశారు. సిఐటియు సిపియం ఆధ్వర్యంలో పాలకుర్తి, దేవరుప్పులలో 50 కుటుంబాలకు బియ్యం, కూరగాయలు అందచేశారు.
15. **మహబూబ్‌బాద్ :** మహబూబబాద్ టౌన్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలు 50 కుటుంబాలకు నిత్యవసరాల సరుకులు, మర్రిపేడలో అంగన్‌వాడీ యూనియన్ ద్వారా ఆశాలకు 100 మాస్క్‌లు, కూరగాయలు 50 కుటుంబాలకు, గార్లలో 100 కుటుంబాలు, డోర్నకల్‌లో 30 కుటుంబాలకు బియ్యం, కూరగాయలు, నిత్యవసరాల సరుకుల పంపిణీ చేశారు.
16. **ఖమ్మం :** ఖమ్మం 3టౌన్‌లో మిర్చి కోల్డ్‌స్టోరేజ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 800 కుటుంబాలకు కూరగాయలు, మున్సిపల్ కార్మికులకు భోజన ప్యాకెట్లు, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు కూరగాయలు, నిత్యవసరాల సరుకులు, బోనకల్లు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో కూరగాయలు, ముదిగొండ మండలంలో ఆశా, గ్రామపంచాయితీ, కార్మికులకు బియ్యం, కూరగాయలు అందచేశారు.
17. **భద్రాద్రి కొత్తగూడెం :** చంద్రుగొండలో 60 మందికి బియ్యం,

టమాట, కూరగాయలు, **పాల్వంచలో** 186 కుటుంబాలకు కూరగాయలు నిత్యవసరాల సరుకులు, **ములకలపల్లిలో** కూరగాయలు, నిత్యవసరాల సరుకులు, **అశ్వపూరంలో** 58 మందికి బియ్యం, నిత్యవసరాల సరుకులు, ఉల్లిపాయాలు, **కొత్తగూడెంలో** 1200 మాస్కులు, ఎ.యస్.పి.టిలో 185 మందికి బియ్యం, **ఇల్లందులో** 100 మాస్కులు, **చర్ల** మండలంలో 5 గ్రామాల్లో 550 మందికి మాస్కులు, **భద్రచలం** టౌన్‌లో గ్రామపంచాయితీ వర్కర్లకు 250 మందికి నిత్యవసరాల సరుకులు, ఆశా వర్కర్లకు 13 మంది, హస్పిటల్ వర్కర్స్ 40 మంది, కార్పెంటర్ కార్మికులకు 150 మంది, హమాలీలు 20 మందికి నిత్యవసరాల సరుకులు, **దుమ్మూగూడెం** 4 గ్రామాలల్లో 400 మందికి మాస్కులు పంపిణీ చేశారు.

18. **సూర్యాపేట :** సూర్యాపేట ఫెర్టిలైజర్స్ షాపు హమాలీలకు 150 మందికి ఒక్కరికి రూ.500/–లు నగదు మరియు నిత్యవసరాల సరుకులు కూరగాయలు, హుజూర్‌నగర్‌లో పేదకుటుంబాలకు 100 మందికి బియ్యం, నిత్యవసరాల సరుకులు, కూరగాయలు, యుటిఎఫ్ సహాకారంతో మున్సిపల్, గ్రామపంచాయితీ, 450 మంది కుటుంబాలకు సబ్బులు కూరగాయలు, భక్తాల్లాపూర్‌లో 4 క్వింటాల ఉల్లిగడ్డలు 200 కుటుంబాలకు, నేల్లచేరువు 150 మంది పేదకుటుంబాలకు కూరగాయలు, నిత్యవసరాల సరుకులు అందజేశారు.

19. **నల్లగొండ :** 11వ వార్డులో మున్సిపల్ కార్మికులకు 20 కుటుంబాలకు కూరగాయలు, 210 రైస్‌మిల్లుల్లో 6300 మంది కార్మికులకు కరోనా బారిన పడకుండా ప్రభుత్వం యాజమాన్యాలు అందించే విధంగా హెల్త్ ఇన్సూరెన్స్ క్రింద రూ. 25లక్షలు, ప్రతి కార్మికునికి ఆదనపు వేతనంగా మిల్లు ఆపరేటర్‌కు రూ. 500/–, హమాలీకి రూ. 200/–లు, దినసరి కూలీలకు రూ.100/–లు చొప్పున రైస్‌మిల్లు యాజమాన్యం ఇచ్చే విధంగా ఒప్పదం చేశారు. ఈ ఒప్పందం వల్ల 10వేల మంది కార్మికులకు లాభం జరిగింది. ఐ.కె.పి. కొనుగోలు కేంద్రాలలోని హమాలీలకు 2 లక్షల ఇన్సూరెన్స్‌తో పాటు మౌలిక వసతులు కల్పించే విధంగా ఒప్పదం జరిగింది. మున్సిపల్, గ్రామపంచాయితీ, ఆశా, హమాలీ, ట్రాన్స్‌పోర్టు, కార్మికులకు సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 3220 కుటుంబాలకు కూరగాయలు, భోజనం, నిత్యవసరాల సరుకులు పంపిణి చేశారు.

20. **యాద్రాద్రి భువనగిరి :** యాద్రాద్రి భువనగిరిలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 50 మంది కార్మికులకు మాస్కులు, బిబినగర్‌లో బాబినో కంపెనీ కార్మికులకు 75 కుటుంబాలకు బియ్యం, నిత్యవసరాల సరుకులు, 100 మంది కుటుంబాలకు కూరగాయలు, 150 మందికి భోజన ప్యాకెట్లు, పవర్‌లూం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 25 కుటుంబాలకు బియ్యం, నిత్యవసరాల సరుకులు అందచేశారు.

21. **మేడ్చల్ :** కాప్రా ప్రాంతంలో 150 మంది మున్సిపల్ మరియు పేదలకు భోజన ప్యాకెట్లు, ప్రగతి నగర్‌లో సిపియం, సిఐటియు ల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు కూరగాయలు, బియ్యం, నిత్యవసరాల సరుకులు అందచేశారు.

22. **హైదరాబాద్ సెంట్రల్ :** 67 సెంటర్లల్లో 2410 కుటుంబాలకు బియ్యం, కూరగాయలు, సబ్బులు, సరుకులు, భోజన ప్యాకెట్స్, మజ్జిగ అందచేశారు.

23. **హైదరాబాద్ సౌత్:** బేగంబజార్‌లో 300 మంది కార్మికులకు నిత్యవసరాల సరుకులు, రీక్షా ఆటో ట్రాలీ డైవర్లు 250 మందికి నిత్యవసరాల సరుకులు, **గోషామాహాల్‌లో** 250 మందికి బియ్యం, మున్సిపల్, ఆశా, కార్యకర్తలకు మాస్కులు అందచేశారు.

24. **రంగారెడ్డి :** 3 మండల కేంద్రాలలో 65 మందికి మాస్కులు, 5 మండలాల్లో 200 కుటుంబాలకు కూరగాయలు, 16 మండలాల్లో భోజన ప్యాకెట్లు, 2 మండలాల్లో యుటిఎఫ్ వారి సహాకారంతో బియ్యం అందచేశారు.

25. **నాగర్‌కర్నూల్ :** 80 మంది భవన నిర్మాణ కార్మికులకు సబ్బులు, మాస్కులు, 20 మంది రైస్ మిల్లు కార్మికులకు భోజన ఏర్పాట్లు. 120 మంది హమాలీ, మున్సిపల్ కార్మికులకు సబ్బులు మాస్కులు అందజేశారు.

26. **మహబూబ్‌నగర్ :** జడ్చర్లలో 600 మందికి మాస్కులు, సబ్బులు, మున్సిపల్, ఆటో డైవర్స్‌కు 100 మందికి 3 కేజీల బియ్యం, కూరగాయలు, మహబూబ్‌నగర్ టౌన్‌లో ఇంటి పనివారు, ఆటో డైవర్స్, హమాలీలు 150 మందికి 10 రకాల సరుకులు అందజేశారు.

27. **వనపర్తి :** 3 వార్డులల్లో పేద ప్రజలకు కూరగాయలు, బియ్యం, అంబేద్కర్ జయంతి సందర్భంగా 300 మందికి భోజన ఏర్పాట్లు, భవణ నిర్మాణ, రీక్షా కార్మికులకు 100 మందికి మాస్కులు, ఆమరచింతలో బియ్యం, కూరగాయలు, మాస్కులు అందజేశారు.

28. **జోగులాంబ గద్వాల్ :** పారిశుద్ధ కార్మికులకు 50 మందికి మాస్కులు, గవర్నమెంట్ హాస్పిటల్ అధికారులకు మాస్కులు, 40 మంది ఆశాలకు మాస్కులు, ఆంబేద్కర్ జయంతి సందర్భంగా గద్వాల్ టౌన్‌లో 11 టన్నుల కూరగాయలు పేద కుటుంబాలకు పంపిణీ చేశారు. గట్టు మండలంలో 38 మందికి కూరగాయలు, ఆశా, పోలీస్ అధికారులకు 100 మందికి మాస్కులు అందజేశారు.

29. **సంగారెడ్డి :** కంది మండలంలో ఓడిఎఫ్ యూనియన్

ఆధ్వర్యంలో 50 మంది ఆశా వర్కర్లకు మరియు ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు బియ్యం, నిత్యవసరాల సరుకులు, ఆర్‌టిసి హేయిర్ బస్ డ్రైవర్సకు బియ్యం, సరుకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు మాస్కులు పంపిణీ చేశారు. సంగారెడ్డిలో ఆశాలకు సరుకుల పంపిణి. పి.ఎ.సి.యస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ కార్మికులకు నిత్యవసరాల సరుకులు, 200 మంది మున్సిపల్ కార్మికులకు బియ్యం, కూరగాయలు, హత్నూరలో ప్రెస్ వారికి మాస్కులు, సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్మికులకు 4రోజుల పాటు కూరగాయలు, సబ్బుల స్నాక్స్, టీలు అందజేశారు. ఎ.ఎస్.ఎ ఆధ్వర్యంలో 20 మందికి కూరగాయలు, సదాశివపేటలో 350 కుటుంబాలకు కూరగాయలు, మాస్కులు, పటాన్‌చెరువులో 800 మందికి మాస్కులు, 250 మందికి కూరగాయలు, 230 మంది మున్సిపల్ కార్మికులకు కూరగాయలు, శానిటేజర్లు, 100 మంది భవన నిర్మాణ కార్మికులకు బియ్యం, నారాయణఖేడ్ 150 మందికి మాస్కులు 40 మంది మున్సిపల్ కార్మికులకు సబ్బులు మరియు నిత్యవసరాల సరుకులు అందజేశారు.

**30. సిద్దిపేట :** గజ్వేల్, ప్రజ్ఞాపూర్ ప్రాంతాలలో ఆటో డ్రైవర్స్ 50 కుటుంబాలకు కూరగాయలు, కోమరవెల్లిలో 40 పేద కుటుంబాలకు కూరగాయలు, ఆంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో ఆశా, గ్రామపంచాయితీ 50 మందికి మాస్కులు, మిరుదొడ్డిలో 50 పేద కుటుంబాలకు నిత్యవసరాల సరుకులు అందజేశారు.

**31. మెదక్ :** మెదక్ టౌన్‌లో మున్సిపల్ కార్మికులు 100 మందికి కూరగాయలు, 35 మందికి భోజనాలు, బ్యాంకుల వద్ద వేచియున్న ప్రజలకు పోలీసులకు అంబలి, నర్సాపూర్‌లో 20 మందికి కూరగాయలు, 5 మండల కేంద్రాలలో అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ, ఆశా కార్యకర్తలకు, పేదలకు మాస్కులు అందచేశారు.

**32. వికారాబాద్ :** ముస్లీం పెద్దల సహకారంతో 17 కుటుంబాలకు బియ్యం, వికారాబాద్ టౌన్‌లో 4రోజులపాటు 750 మందికి భోజనాలు, రైతుల సహకారంతో 3క్వింటాల కూరగాయలు, మాస్కులు పేద కుటుంబాలకు, పరిగిలో 180 కుటుంబాలకు బియ్యం, కూరగాయలు అందజేశారు. 325 మందికి 5రోజులు భోజనాలు, 500 మందికి మాస్కులు, దోమలో 60 మాస్కులు అందజేశారు. తాండూర్‌లో 15 మంది 10రోజులు వాలంటిర్లుగా పని చేశారు. 250 కుటుంబాలకు ప్రభుత్వం అందించే నిత్యవసరాల సరుకులు ఇంటింటికి అందేలా తోడ్పడ్డారు.

**33. సిరిసిల్లా :** జిల్లా కేంద్రంలో ఆశా, మున్సిపల్, భవన నిర్మాణ, హమాలీ కార్మికులకు 50 కుటుంబాలకు బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు.

**34. నారాయణపేట్ :** అంబేద్కర్ జయంతి సందర్భంగా 25 మంది రక్తదాన కార్యక్రమం చేశారు. జిల్లా కేంద్రంలో 7గురు వాలంటీర్లుగా పనిచేస్తున్నారు. 7 గ్రామాలల్లో 1500 మాస్కులు, మున్సిపల్ వర్కర్స్ 50 మందికి కూరగాయలు, మాస్కులు అందజేశారు. ✣

## మహారాష్ట్రలో చెరకును నరికే 1,31,000 మంది వలస కార్మికుల సమస్యలను పరిష్కరించిన సిఐటియు

**ల**క్షా ముప్పై ఒక్క వేల మంది చెరకును కట్ చేసి, రవాణా చేసే, వలస కార్మికులను స్వస్థలాలకు పంపించేందుకు మహారాష్ట్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ తేదీ 17 ఏప్రిల్ 2020న ఆర్డరు జారీ చేసింది. 38 చక్కెర పరిశ్రమల్లో పనిచేసే సదరు కార్మికులు ఉన్నపళంగా ప్రకటించిన లాక్ డౌన్ కారణంగా మహారాష్ట్రలో 24 మార్చి 2020 న చిక్కుకుపోయారు. మంచినీరు, సరుకులు, మొదలగు నిత్యవసర వస్తువులు లేక కార్మికులు ఇబ్బంది పడ్డారు. ఈ అంశాన్ని సిఐటియు కి అనుబంధ సంఘమైన "షుగర్ కేన్ కటింగ్ మరియు ట్రాన్స్‌మెర్ట్ వర్కర్స్ యూనియన్" చేపట్టింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉ ద్ధవ్ ఠాక్రే కు, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కి నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శరద్ పవార్ లకు మెమోరాండం ఇచ్చింది. సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ డి.ఎల్. కరాద్ ఈ అంశమై ప్రత్యేకంగా శరద్ పవార్ కు ఫోన్ చేసి అక్కడ వర్కర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి తాను కల్పించవలసిందిగా కోరారు. ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్న ఈ వర్కర్లను తమ స్వస్థలాలకు పంపే ఏర్పాట్లు చేయాలని, అందుకోసమని వారు పని చేస్తున్న చక్కెర పరిశ్రమ యజమానులు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ అంశాన్ని నిరంతరము ఫాలోఅప్ చేయడంతో, 17 ఏప్రిల్ న పరిష్కారమైంది. ఈ 38 చక్కెర పరిశ్రమల్లో పనిచేస్తున్న వర్కర్లు అందరికీ మెడికల్ టెస్టులు నిర్వహించి, వారి యొక్క వివరాలు అన్నీ పొందుపరిచి, తమ సంస్థల వివరాలు కూడా తీసుకుని, పంపించే ఏర్పాట్లు చేయమని ప్రభుత్వం ఆర్డర్ వేసింది. దీంతో 1,31,000 మంది వలస కార్మికులు తమ సొంత స్థలాలు కి వెళ్లే మార్గం సుగమమైంది. పట్టువదలకుండా నికరంగా పోరాడి సమస్యను సాధించిపెట్టిన సిఐటియు కి వందల సంఖ్యలో కార్మికులు వచ్చి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం వెలువరించిన ఈ ఆర్డరును తక్షణమే అమలుపరచాలని సిఐటియు డిమాండ్ చేసింది. ✣

# కేరళ సాంఘిక విప్లవకారుడు శ్రీ నారాయణ గురు

శ్రీనారాయణ గురు జీవించిన (1856 –1928 )కాలం లో బ్రిటిష్ ఇండియాలో ట్రావెన్కోర్ సంస్థానంలో కేరళ ఉండేది. నిచ్చెనమెట్ల కుల వ్యవస్థతో, దేశం లో కెల్లా అమానుష రీతిలో నిమ్న కులాల పీడన, అణిచివేత, దోపిడీ కొనసాగుతుండేది. వీళ్లకు దేవాలయ ప్రవేశం లేదు. ఆ వీధుల్లో నడవడం నిషేధం. ప్రభుత్వ బడులలో చదువుకోవడానికి వీలులేదు. ప్రభుత్వ ఉద్యోగాలు లేవు. శాసన సభల్లో ప్రాతినిధ్యం లేదు. స్వయంగా నిమ్నకులమైన ఈలవా కులంలో జన్మించిన శ్రీ నారాయణ గురు ఈ కుల పీడన అనుభవించాడు. ఇటువంటి పటిష్టమైన కులవ్యవస్థ పునాదులను, అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని కూకటివేళ్లతో సహా పెకలించే మహోద్యమాన్ని తన దైన రీతిలో నడిపించి నిమ్నవర్గాలకు ఆరాధ్య దైవంగా నిలిచాడు.

బాల్యంలోనే బీజాలు : 28 ఆగస్టు 1855 నాడు తిరువాతపురం కు దగ్గరలోని చేపలాంతి అనే గ్రామంలో మాధవ్ ఆశాన్, కుట్టిఅమ్మ దంపతులకు శ్రీనారాయణ గురు జన్మించారు. విద్యాభ్యాసం అనంతరం ఉపాధ్యాయుడిగా కొంత కాలం పనిచేసి సత్యాన్వేషణ కోసం ఇల్లు విడిచి వెళ్లిపోయారు. దక్షిణ భారత పర్యటనలో ఎంతోమంది గురువులతో చర్చలు చేశారు. ఖురాన్, బైబిల్, వేదాలను అధ్యనం చేసి అన్ని మతాలసారం ఒకటే అని గ్రహించారు. ఎనిమిదేళ్లపాటు అడివిలో ఒక గుహలో వుంటూ కఠోర సాధన చేసి తన సత్యాన్వేషణలో కులవ్యవస్థకు విరుగుడుకు కార్యాచరణను, ఆధ్యాత్మికత మార్గాన్ని ఎంచుకున్నాడు.

శ్రీనారాయణ గురు మార్గం: "విద్య ద్వారానే స్వేచ్ఛ- సంఘటితమవడం ద్వారానే శక్తి – పరిశ్రమించడం ద్వారానే ప్రగతి" అని నిమ్నవర్గాలకు పిలుపునిచ్చాడు. అగ్రవర్ణాల గుడులలో నిమ్న వర్గాల ప్రజల మీద ఆంక్షలను నిరసించాడు. తిరువనంతపురంకు 40 కిలోమీటర్ల దూరంలోని అరువిప్పురం అనే గ్రామంలో 1888 సం.లో శివరాత్రి నాడు ఉదయం వేళ ఒక శివలింగాన్ని ప్రతిష్టించాడు.ఒక అంటరాని వాడు,అవర్ణుడు శివ లింగాన్ని ప్రతిష్టించడమేమిటని పూజారి వర్గాల ప్రతినిధి ఆగ్రహంతో తగాదాలకు వచ్చాడు. వేలాది మంది భక్తుల సమక్షంలో శ్రీ నారాయణ గురు శాంతంగా "అయ్యా! ఈ విగ్రహం మీ బ్రాహ్మల శివుడిది కాదు.మా అంటరానివాళ్ళ శివుడిది" అని జవాబు ఇవ్వడంతో ఆయన ఏమి అనలేక వెనుదిరిగాడు. నారాయణ గురు సమాధానం కేరళలో సాంఘిక విప్లవానికి నాంది పలికింది. ఆ శివాలయంలో అన్ని కులాలవాళ్ళకు ప్రవేశం కల్పిస్తూ ఆలయ ద్వారం మీద "ఎలాంటి కులపరమైన వివక్షలు, మతపరమైన శత్రుత్వాలు లేకుండా మనుషులంతా కలిసివుండే ఆదర్శ నిలయం ఇది" అని రాయించాడు. అంతవరకు అగ్రవర్ణాల గుడులతో అవమానాలు పొందిన నిమ్నజాతి ప్రజానీకం అరువిప్పాము దేవాలయానికి ఆరాధన కోసం పెద్ద సంఖ్యలో రావడం మొదలెట్టారు.అక్కడే వుంటూ వచ్చిన వాళ్ళతో సంభాషిస్తూ ఓపిగ్గా వాళ్లలో చైతన్యాన్ని ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే వారు. ఆ శివాలయంతో పాటు, ఒక సంస్కృత పాఠశాలను, గురుకులాన్ని ప్రారంభించి నిమ్న కులాల యువకులకు మతపరమైన శిక్షణ ఇస్తూ,హిందూ ధర్మ శాస్త్రాలు బోధించే వారు. మూఢనమ్మకాలను, దురాచారాలను, ఆడంబరంతో దుబారాగా చేసే క్రతువులను సంస్కరించి సులభమైన పద్ధతులు ప్రవేశ పెట్టారు. ఆయన సంస్కృతం, మలయాళం భాషలలో రచనలు చేశారు. అనువాదాలు చేశారు.

ఆ విధంగా నారాయణ గురు దేవాలయాల నిర్మాణం ద్వారా "మనుషులంతా ఒకటే కులం, ఒకే మతం, ఒకే దేవుడు", "కులం అడగొద్దు, కులం చెప్పొద్దూ, కులం గురించి ఆలోచించొద్దు", "మతం ఏదైనా గాని మనిషిని ఎదగనివ్వాలి" అని ప్రబోధించారు. ఆ దేవాలయాలకు అనుబంధంగా తోటలు, గ్రంధాలయాలు, ఉపన్యాస మందిరాలు, విద్యా సంస్థలు, పారిశ్రామిక సంస్థలు ఏర్పాటు చేశారు. ఇవి నిమ్న కులాల ఆధ్యాత్మిక, సాంఘిక, ఆర్థిక ప్రగతికి గొప్ప సాధనాలుగా ఉపయోగపడ్డాయి. ప్రజలలో స్నేహ సహకార భావనలు పెంపొందించాయి. సార్వజనీన సంక్షేమానికి ప్రతీకలుగా నిలిచాయి. శ్రీ నారాయణ ధర్మ పరిపాలన యోగం(ఎస్ఎన్డిపి) ఏర్పాటు చేసి, కేరళ అంతటా పాఠశాలలు తెరిచి ప్రజలకు విద్యనందించారు. స్థానిక వనరులతో పరిశ్రమలు స్థాపించి నిమ్న వర్గాల ఆర్థిక ప్రగతికి బాటలు వేశారు. ఉన్నత విద్యకోసం శ్రీ నారాయణ ట్రస్ట్ (ఎస్ఎన్ ) ఏర్పాటయింది. ఈ రోజు ఆ సంస్థ ఆధ్వర్యంలో అనేక కళాశాలలు నడుస్తున్నాయి.

ఆయన జీవిత కాలంలోనే నిమ్నవర్గాలు దేవాలయ రోడ్ల వాడకం కోసం వైకోమ్ పోరాటం సాగి దేశ ప్రజల దృష్టి నాకర్షించింది. ప్రభుత్వ బడులలో నిమ్న వర్గాల ప్రవేశం దొరికింది. శాసన సభలలో ప్రాతినిధ్యం లభించింది.

నేడు కేరళ రాష్ట్రం వంద శాతం అక్షరాస్యత సాధించడంలో నాటి శ్రీనారాయణ గురు ఉద్యమం పాత్ర ఉందనడంలో సందేహం లేదు. మూఢనమ్మకాలు, దురాచారాలకు వ్యతిరేకం గా సాగిన ఉద్యమం నిమ్నవర్గాలనే కాక అగ్రవర్ణాలలోని యువకులను, మేధావులను కూడా ఆకర్షించి ఆలోచింపచేసింది. ఎందరో యువకులు తర్వాత కాలంలో కమ్యూనిస్టు నాయకులయ్యారు.

ఈ విధంగా తన దైన రీతిలో సాంఘిక విప్లవానికి సారధ్యం వహించిన శ్రీ నారాయణ గురు 20 సెప్టెంబర్,1928 నాడు పరమపదించారు. ఆయన జన్మదినం, వర్ధంతులను కేరళ ప్రభుత్వం సెలవులుగా ప్రకటించింది. ఆ రెండు రోజులు పెద్దఎత్తున ఆయన అభిమానులు అనుయాయులు కేరళలో సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆయనను స్మరించుకుంటారు. ఆయన స్మృతిలో పోస్టల్ స్టాంపులు, నాణాలు ముద్రించబడ్డాయి. ✤

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు సగం జీతం కట్! - ఎంప్లాయీస్‌కి సగం జీతమే

రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు తగ్గించుకోవాలని చూస్తోంది. తప్పనిసరి ఖర్చులు తప్ప మిగతా వాటికి సంబంధించిన నిధుల్లో కోత విధించాలని భావిస్తోంది. లాక్‌డౌన్ కారణంగా రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం భారీగా తగ్గిపోయింది. దీంతో ఖర్చును తగ్గించుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇదే క్రమంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో 50 శాతం కోత విధించే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. రెగ్యులర్ ఉద్యోగులకు కూడా మార్చి మాదిరిగానే ఏప్రిల్‌లోనూ జీతాల్లో సగం కోత పెట్టాలని ఇప్పటికే నిర్ణయం జరిగిపోయింది. ఇదే పరిస్థితి ఆగస్టు వరకు ఉండొచ్చని అధికార వర్గాల్లో చర్చ నడుస్తోంది.

### ఎంతమంది ఉన్నారు – ఏమేం పనిచేస్తున్నారు?

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎంత మంది ఉన్నారు? వాళ్లు ఏమేం పనిచేస్తున్నారు? అనే వివరాలు సేకరించే పనిలో రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నట్టు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఏజెన్సీల కింద దాదాపు లక్ష మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరికి ప్రతి నెల దాదాపు రూ. 900 కోట్లు జీతాలుగా ప్రభుత్వం చెల్లిస్తోంది. ఇందులో సగం మందికి పూర్తి స్థాయి పని ఉండటం లేదన్న భావన ఉన్నతాధికారుల్లో ఉంది. ఖర్చులు తగ్గించుకునే పనిలో భాగంగా అవసరం లేని వారిని ఇంటికి పంపించే ఆలోచనలో ఉన్నట్టు ప్రభుత్వ వర్గాల్లో చర్చ నడుస్తోంది. దీనికి సీఎం అంగీకరిస్తే దాదాపు 40 వేల నుంచి 50 వేల మంది ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఓ సీనియర్ ఆఫీసర్ చెప్పారు.

### జీతాల్లో కోతతో 1,500 కోట్లు మిగులు

దేశవ్యాప్తంగా లాక్ డౌన్‌ను మే 3 వరకు పొడిగించడంతో ఉద్యోగులు, ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ ఆఫీసర్లు, ఎమ్మెల్యేలు, మంత్రుల ఏప్రిల్ జీతానికి కావాల్సిన ఆర్థిక వనరులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రతి నెలా వీళ్ల జీతాల కోసం దాదాపు రూ. 3,500 కోట్లు ఖర్చు అవుతుంటుంది. లాక్ డౌన్ కారణంగా మార్చి నెల జీతాల్లో కొంత మేరకు ఇవ్వడంతో ఖజానాలో దాదాపు రూ. 1,500 కోట్లు ఖర్చు మిగిలింది. రెండు రోజుల క్రితం ఆర్‌బిఐ వద్ద జరిగిన బాండ్ల వేలం పాటలో రాష్ట్ర ప్రభుత్వం రూ.2వేల కోట్ల రుణం పొందింది. ఈ నిధులను లాక్ డౌన్ సమయంలో తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు రూ. 1,500 చొప్పున ఆర్థిక సాయం కింద దాదాపు రూ. 1,120 కోట్లు ఖర్చు చేసింది. మిగతా నిధులను ఏప్రిల్ జీతాల కోసం కేటాయించే చాన్స్ ఉంది. వివిధ శాఖల దగ్గరున్న డిపాజిట్లు దాదాపు రూ.3 వేల కోట్లను ఆర్థిక శాఖ వెనక్కి తీసుకునే పనిలో పడింది. ఈ నిధులను కూడా జీతాల కోసం కేటాయించే చాన్స్ ఉన్నట్టు తెలిసింది.




ఏప్రిల్ నెల జీతాలు కూడా 50 శాతం ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయం జరిగింది. ఆగస్టు వరకు కూడా ఇదే పరిస్థితి ఉండొచ్చని ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

### కిస్తీల చెల్లింపు కష్టమే

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వివిధ రుణాల కింద ప్రతి నెలా దాదాపు రూ.3,400 కోట్ల కిస్తీలు చెల్లించాలి. అయితే లాక్ డౌన్ నేపథ్యంలో బకాయిలను చెల్లింపును 6 నెలల పాటు వాయిదా వేయాలని సిఎం కెసిఆర్ ప్రధాని మోడీకి లేఖ రాశారు. దీనిపై కేంద్రం నుంచి ఇంకా స్పందన రాలేదని తెలిసింది. బకాయిల చెల్లింపు వాయిదా వేయాలని తెలంగాణ మినహా మిగతా రాష్ట్రాలు నుంచి పెద్దగా డిమాండ్ లేదని ఐఏఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీంతో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రం తీసుకున్న అప్పులతో పాటు వివిధ కార్పొరేషన్ల కింద తీసుకున్న రుణానికి ప్రతి నెలా కిస్తీలు దాదాపు రూ.4వేల కోట్లు చెల్లించాలి. లాక్ డౌన్ సమయంలో ఈ బకాయిలను ఎలా చెల్లించాలనేది రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ✤

## ఆదిలాబాద్ జిల్లా మెడికల్ & హెల్త్ కమిటి ఏర్పాటు


తెలంగాణ యునైటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టియుఎం & హెచ్ఇయు) ఆదిలాబాద్ జిల్లా జనరల్‌బాడీ సమావేశం తేది.15.3.2020న జరిగింది. ముఖ్యవక్తగా భూపాల్, రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు. 2వ ఎఎన్ఎం, 104, యుపిహెచ్‌సి, రిమ్స్ ఉద్యోగులు పాల్గొన్నారు. నూతన జిల్లా కమిటి వేశారు. గౌరవ అధ్యక్షులు చిన్నాన్న, అధ్యక్షులు సురేందర్, ప్రధాన కార్యదర్శి నవీన్, కోశాధికారి ఆనంద మరియు కమిటి సభ్యులుగా ముక్రం, ప్రశాంత్‌పాండే, సముద్ర, అహల్య, గోపాల్, పద్మ, మణిలత ఎన్నుకోబడ్డారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్ ప్రసంగించారు. ✤

# అతిథులుగా వలస కార్మికులు

కరోనాపై కేరళలో సిఎం పినరయి విజయన్ నేతృత్వంలోని ప్రభుత్వం స్పందిస్తున్న తీరుపై దేశంతో పాటు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుతున్నాయి. ప్రధానంగా లాక్‌డౌన్‌తో ఉపాధి లేకుండా పోయి రోడ్డునపడ్డ వలస కార్మికులకు అక్కడి వామపక్ష ప్రభుత్వం అండగా నిలిచిన తీరు ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది. లాక్‌డౌన్ వేళ తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారికి శిబిరాలు ఏర్పాటు చేసి అవాసంతోపాటు అన్ని సదుపాయాలను అందిస్తున్నారు. కరోనా నేపథ్యంలో వారిని బయటకు రాకుండా చేసేందుకు పలు ప్రత్యేక చర్యలు చేపట్టింది. మార్చి 29న తమను సొంత ప్రాంతాలకు వెళ్లనివ్వాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది వలస కార్మికులు కొట్టాయం జిల్లాల్లో వీధుల్లోకి వచ్చారు. సమాచారం అందుకున్న అధికార యంత్రాంగం వెంటనే అక్కడకు చేరుకొని వారితో చర్చలు జరిపారు. ప్రభుత్వం వారి కోసం ఏర్పాటు చేసిన శిబిరాలకు పంపించేందుకు కార్మికులను ఒప్పించారు. ఇక్కడే లాక్‌డౌన్ సమయంలో వలస కార్మికుల పట్ల ఇతర రాష్ట్రాల కంటే విజయన్ ప్రభుత్వం భిన్నంగా స్పందించింది. ఆంక్షల సమయంలో ఉపాధి లేకపోవడంతో కార్మికులకు ఆహారం అనేది ప్రధాన సమస్యగా మారిందని కేరళ అదనపు ప్రధాన కార్యదర్శి సత్యజీత్ రాజన్ పేర్కొన్నారు. కుడుంబశ్రీ కమ్యూనిటీ కిచెన్ల ద్వారా వారికి పంపిణీ చేస్తున్న ఆహారం పట్ల కార్మికులు కొంత అసంతృప్తి ఉండడంతో మెనూ మార్చామని రైస్‌తో పాటు పచ్చడి, నార్త్ ఇండియన్ దాల్, చపాతీలు కూడా అందించామని చెప్పారు. వారి ఆహారపు అలవాట్లకు అనుగుణంగా వండు కునేందుకు నిత్యావసర సరుకులు కూడా అందించామని అన్నారు.

### కార్మికులకు ప్రత్యేక సదుపాయాలు

విజయన్ ప్రభుత్వం లాక్‌డౌన్ నేపథ్యంలో వలస కార్మికులకు ఆహారంతో పాటు ఇతర అవసరాలను కూడా తీర్చే ప్రక్రియను మొదలుపెట్టింది. కార్మికులకు శానిటైజర్లు, మాస్కులు, మెడిసన్ ఇవ్వడంతో పాటు వారికి సమయం గడిచేందుకు ఫోన్లు కూడా గుర్తించామని, అందుకు అనుగుణంగా ఒక సర్వీస్ ప్రొవైడర్‌తో ఒప్పందం కుదుర్చుకొని వారి ఫోన్లకు రీఛార్జి చేయిస్తున్నామని రాజన్ పేర్కొన్నారు. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసిందన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానం కేరళలో మంచి ఫలితాలను ఇస్తోంది. మార్చి 29 తరువాత దేశంలోని ముంబై, సూరత్, అహ్మదాబాద్, ఢిల్లీ, తదితర ప్రాంతాల్లో మాదిరిగా వలస కార్మికుల ఆందోళనలు జరగలేదు. లాక్‌డౌన్ పొడిగింపునకు సంబంధించి ప్రధాని మోడీ ఈనెల 13న ప్రకటన చేసిన తర్వాత కూడా రాష్ట్రంలో ఎక్కడా ఎటువంటి ఆందోళనలు చోటుచేసుకోలేదు. అదే రోజున ముంబైలోని బాంద్రా ప్రాంతంలో వందలాది మంది వలస కార్మికులు తమ సొంత ప్రాంతాలకు పంపాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగిన విషయం



తెలిసిందే. వారిపై మహారాష్ట్ర పోలీసులు లాఠీఛార్జి చేశారు.

### దేశంలోనే అధిక సంఖ్యలో శిబిరాలు

కరోనా వ్యాప్తి నేపథ్యంలో ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా కార్మికులు గుంపులుగా బయటకు రాకుండా వారికి ప్రత్యేక సదుపాయాలను సమకూర్చింది. వలస కార్మికుల కోసం కేరళ దేశంలోనే అధిక సంఖ్యలో శిబిరాలు ఏర్పాటు చేసింది. 3 లక్షల మందికి పైగా కార్మికుల కోసం 18,912 క్యాంపులను ప్రారంభించింది. దేశంలోని పెద్ద రాష్ట్రాలుగా ఉన్న ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో ఈ సంఖ్య వరుసగా 2230, 1135 ఉన్నాయి. కేరళలని ఒక్క ఎర్నాకులం జిల్లాలోనే 2,436 క్యాంపులు ఉండడం గమనార్హం. కేరళ ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబరాల్లో కార్మికులకు రోజుకు మూడు పూటలా ఆహారం, ఇంకా టీ, బిస్కెట్లు కూడా అందించారు. దీంతో పాటుగా సమయం గడిచేందుకు(టైంపాస్ కోసం) క్యారమ్ బోర్డులు, చెస్ బోర్డులు వంటివి అందించారు. కార్మికులకు పరీక్షల నిమిత్తం మొబైల్ వ్యాన్‌లను కూడా ఏర్పాటు చేశారు.

ఎర్నాకులం జిల్లాలో ఏర్పాటు చేసిన శిబిరాలు మోడల్‌గా నిలిచాయి. ఇక్కడ నాలుగు కేటగిరీలుగా శిబిరాలను ఏర్పాటు చేశారు. సంఘటిత, అసంఘటిత, నిర్మాణ రంగాల కార్మికులతో పాటు ఉపాధి లేని వారి కోసం ఆయా ప్రాంతాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి వారికి రేషన్ కిట్లు అందించారు. మరోవైపు లాక్‌డౌన్ వేళ కార్మికుల కోసం కౌన్సిలింగ్ సెంటర్లు కూడా ప్రారంభించామని కేరళ నోడల్ అధికారి ప్రణబ్ జ్యోతి పేర్కొన్నారు. 20 మంది సిబ్బందిని నియమించి కార్మికులకు సమస్యలపై ఫోన్ ద్వారా కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ✤

## వికారాబాద్ జిల్లా సిఐటియు రెండవ మహాసభ

వికారాబాద్ జిల్లా సిఐటియు రెండవ మహాసభలు 2020 మార్చి 14న తాండూర్ పట్టణంలో జరిగాయి. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మహాసభకు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి రిపోర్టు మల్లేషం ప్రవేశపెట్టారు. జిల్లా నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీనివాస్ (తాండూర్) కార్యదర్శిగా రామకృష్ణ, మధ్యాహ్న భోజనం, ఫీల్డ్ అసిస్టెంట్స్, విఆర్ఎ, లోడింగ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు. ✤

# సిఐటియు జిల్లా కమిటీలు చేసిన కృషి దృశ్యమాలిక



ఖమ్మంలో











నిజామాబాద్ జిల్లాలో



ఆదిలాబాద్ జిల్లాలో


నిర్మల్ జిల్లాలో


ఆసిఫాబాద్ జిల్లాలో


ఆసిఫాబాద్ జిల్లాలో


కరీంనగర్ జిల్లాలో


కామారెడ్డి జిల్లాలో



కరీంనగర్ జిల్లాలో



కరీంనగర్ జిల్లాలో


మంచిర్యాల జిల్లాలో


జగిత్యాల జిల్లాలో


పెద్దపల్లి జిల్లాలో


సిరిసిల్ల జిల్లాలో


భూపాలపల్లి జిల్లాలో


ములుగు జిల్లాలో



జనగాం జిల్లాలో



TMSRU ఆధ్వర్యంలో



వరంగల్ రూరల్ జిల్లాలో



వరంగల్ అర్బన్ జిల్లాలో



ఖమ్మంలో



ఖమ్మంలో



మహబూబాబాద్‌లో



సూర్యాపేటలో



నల్గొండ జిల్లాలో



నల్గొండ జిల్లాలో


భువనగిరి జిల్లాలో


సిద్ధిపేట జిల్లాలో


మెదక్ జిల్లాలో


మెదక్ జిల్లాలో


మేడ్చల్ జిల్లాలో


సంగారెడ్డి జిల్లాలో


సంగారెడ్డి జిల్లాలో


హైదరాబాద్ సెంట్రల్ జిల్లాలో


హైదరాబాద్ సెంట్రల్ జిల్లాలో


పోస్టల్


వికారాబాద్ జిల్లాలో


హైదరాబాద్ సౌత్ జిల్లాలో


హైదరాబాద్ సౌత్ జిల్లాలో


రంగారెడ్డి జిల్లాలో


రంగారెడ్డి జిల్లాలో


నాగర్‌కర్నూల్ జిల్లాలో


గద్వాల్ జిల్లాలో


మహబూబ్‌నగర్ జిల్లాలో


మహబూబ్‌నగర్ జిల్లాలో


వనపర్తి జిల్లాలో


నారాయణపేట జిల్లాలో
CITU


భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో


భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో



# కరోనాను ధీటుగా ఎదుర్కొంటున్న మహిళా దేశాధినేతలు

– అనువాదం : పద్మశ్రీ

ప్రపంచం నేడు ఒక సరికొత్త సంక్షోభంలో చిక్కుకుంది. ఏ సంక్షోభాన్ని ఎదుర్కోవాలన్నా దానికి సరైన నాయకత్వం అత్యంత ముఖ్యమైనది. అటువంటి నిజమైన నాయకత్వానికి ఉదాహరణగా కొందరు మహిళలు నేడు మనముందు నిలిచారు.

ఐస్‌లాండ్ నుండి తైవాన్ దాకా, జర్మనీ నుండి న్యూజిలాండ్ వరకూ, ఒక గజిబిజి సందర్భాన్ని నేర్పుగా, సమర్ధవంతంగా ఎలా ఎదుర్కోవచ్చో వీరు ప్రపంచానికి చూపిస్తున్నారు. ఫిన్లాండ్, ఐస్‌లాండ్ మరియు డెన్మార్క్‌లలో కరోనా మహమ్మారి తన ప్రతాపాన్ని చూపిస్తున్నప్పుడు ఆ దేశాధినేతలైన మహిళలు దానిని ఎలా నివారించాలో చేసి చూపారు. అయితే అవి చిన్న ద్వీపాలు, చిన్న దేశాలు కదా.... అందువల్లే సాధ్యపడింది' అని కొట్టి పారేసే వారూ ఉన్నారు. కానీ జర్మనీ పెద్దదేశం. అనేక విషయాలలో ముందంజలో ఉన్నది. అలాగే యునైటెడ్ కింగ్‌డమ్ (బ్రిటన్) కూడా చాలా అభివృద్ధి చెందిన, నాగరికత, ప్రాముఖ్యత కలిగిన ద్వీపం. ఈ దేశాల నాయకులు తమ అధికారాలను వినియోగించుకుని ఆకర్షణీయమైన, అనుసరణీయనీయమైన ప్రత్యామ్నాయ విధానాలను వారి అనుభవాలతో మనకు బహుమతిగా అందజేస్తున్నారు. ఈ క్రమంలో వారు నిజాలను, ప్రేమను, సాంకేతికతను తమ ఆయుధాలుగా చేసుకున్నారు.

జర్మనీ ఛాన్సలర్ ఎంజెలా మెర్కెల్ కరోనా పట్ల ముందుగానే అప్రత్తమయ్యారు. తన దేశ ప్రజలతో ప్రశాంతంగా మాట్లాడారు. 'ఇది జనాభాలో 70శాతం మందికి సోకే వైరస్. తీవ్రంగా వ్యాపిస్తుంది' అని చెప్పటమే కాదు. 'దీనిని సీరియస్‌గా పరిగణించాల'ని కూడా హెచ్చరించారు. ప్రజలు దానిని శిరసావహించారు. వెంటనే పరీక్షలు నిర్వహించటం ప్రారంభమైంది. ఇతర దేశాలలో చూసిన తిరస్కరణ, కోపం, అస్పష్టత మొదలైన దశలను జర్మనీ అధిగమించింది. అందువల్లనే ఇతర యూరోపియన్ దేశాల కంటే ఇక్కడ కరోనా రోగుల మరణాలు తక్కువగా ఉన్నాయి. ఆంక్షలను కూడా క్రమంగా సడలించవచ్చనే సంకేతాలు వెలువడుతున్నాయి.

ఇక కరోనాపై పోరాటంలో తైవాన్ నాయకురాలు సాయ్-ఇంగ్ లెన్ ముందు వరసలో ఉండటమే కాదు. వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నారు. ఎప్పుడైతే జనవరి చివరలో తమ దేశంలో ఒక కొత్త జబ్బు ప్రవేశించిందని అర్ధమైందో. దాని వ్యాప్తిని అరికట్టడానికి ఆమె 124 రకాల చర్యలను ప్రవేశపెట్టారు. అది కూడా ప్రపంచమంతటా సర్వసాధారణంగా పాటిస్తున్న లాక్‌డౌన్ విధానం లేకుండానే అనే విషయాన్ని మనం ఇక్కడ గమనించాలి. అంతేకాదు, ఇప్పుడు ఆమె తమ దేశం నుండి అమెరికా, యూరప్ దేశాలకు 10 మిలియన్ మాస్క్‌లను కూడా పంపుతున్నారు. వైరస్‌ను అత్యంత ప్రతిభావంతంగా అదుపులో ఉంచటం వల్ల ఇంతవరకు అక్కడ కేవలం ఆరు మరణాలు మాత్రమే సంభవించాయి. ప్రపంచంలోనే ఇది అద్భుతమైన విషయం.

ఇక న్యూజిలాండ్ అధినేత్రి జకెండా ఆర్డిన్ లాక్‌డౌన్‌ను ప్రాధమంగా వినియోగించటమే కాదు – తమ దేశంలో లాక్‌డౌన్‌ను ప్రకటించాల్సిన అవసరంపైన, దానిని ఏ స్థాయిలో అమలు చేయాలనే దానిపై చాలా స్పష్టమైన అవగాహనతో వున్నారు. దేశం మొత్తంలో కేవలం ఆరు కేసులు నమోదైన వెంటనే ఆమె బయటదేశాల నుండి న్యూజిలాండ్‌లోకి ప్రవేశించే వ్యక్తులు స్వయంగా ఐసోలేషన్‌లో ఉండాలని ప్రకటించారు. తర్వాత విదేశస్తులు దేశంలోకి ప్రవేశించకుండా పూర్తి నిషేధం విధించారు. జబ్బు వ్యాప్తిపై ఆమెకున్న స్పష్టత, అందుకనుగుణంగా సకాలంలో తీసుకున్న నిర్ణయాలే నేడు కరోనా ఉప్పెన నుండి న్యూజిలాండ్‌ను కాపాడుతున్నాయి. ఏప్రిల్ మధ్య నాటికి అక్కడ కేవలం నాలుగు మరణాలు మాత్రమే చోటుచేసుకున్నాయి. ఒక ప్రక్క ఇతర దేశాలు ఆంక్షలను సడలించటంపై దృష్టి సారిస్తుండగా, ఆర్డెన్ మాత్రం వాటిని మరింత కఠినతరం చేస్తున్నారు. న్యూజిలాండ్ దేశస్తులెవరైనా బయటి దేశాల నుండి తిరిగి వచ్చినట్లైతే నిర్ణీత శిబిరాలలో వారు 14 రోజులు నిర్బంధంలో గడపాలి.

అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవటంలో మహిళ దేశాధినేతలు ముందంజలో ఉన్నారు,

ఐస్‌లాండ్ ప్రధానమంత్రి కత్రోన్ జాక్‌బ్సట్టర్ తన నాయకత్వంలో పౌరులందరికి కరోనా వైరస్ నిర్ధారణకు ఉచిత పరీక్షలను చేస్తున్నారు. కోవిడ్-19 యొక్క అసలైన వ్యాప్తి, మరియు మరణాల రేటుపై కీలకమైన అధ్యయనం చేయటానికి ఈ చర్య తోడ్పడుతోంది. చాలా దేశాలలో అనుమానితులు లేదా లక్షణాలు తీవ్రంగా ఉన్నవారికి మాత్రమే పరీక్షలు పరిమితం చేస్తుండగా ఇస్‌లాంటి దేశంలో మాత్రం జల్లెడ పడుతున్నారు. దక్షిణ కొరియా కంటే ఐదు రెట్లు ఎక్కువ మందిని పరీక్షించారు. సమగ్ర ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. అందువల్లనే వారికి లాక్‌డౌన్ చేయాల్సిన అవసరం ఏర్పడలేదు. పాఠశాలలను కూడా మూసివేయలేదు.

గత డిసెంబర్‌లోనే ఫిన్లాండ్ అధ్యక్షురాలిగా ఎన్నికైన సన్నీ మారిని ప్రపంచంలోనే అతిపిన్న వయస్కురాలైన దేశాధినేత.

కరోనా వైరస్‌ను ఎదుర్కోవటంలో ఈ మిలీనియం మహిళ సోషల్ మీడియా వాడకందార్లను కీలక ఏజంట్లుగా ఉపయోగించు కున్నారు. ప్రతి ఒక్కరూ పత్రికలను చదవరనే విషయాన్ని గుర్తించి కరోనా సంబంధిత వాస్తవ సమాచారాన్ని అన్ని వయసుల వారికి అందించేందుకు సోషల్ మీడియాను వేదికగా చేసుకున్నారు.

ప్రేమతో ప్రపంచాన్ని జయించవచ్చు అనే నానుడిని నార్వే ప్రధానమంత్రి ఎర్నా సోల్బర్గ్ నిజం చేశారు. తమ దేశంలోని పిల్లలతో నేరుగా మాట్లాడటానికి వినూత్న పద్ధతిని అనుసరించారు. టెలివిజన్ ద్వారా వారిని చేరుకోవాలనుకున్నారు. గత కొద్ది రోజుల క్రితం డానిష్ ప్రధానమంత్రి మెట్టే ఫ్రెడరిక్సెన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాల పద్ధతిని ఈమె అనుకరించారు. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పెద్దవాళ్ళకు అనుమతి లేకపోవటం మరో ప్రత్యేకత. దేశం నలుమూలల నున్న పిల్లలతో మాట్లాడుతూ, వారి ప్రశ్నలకు అనుమానాలకు ఓపికగా సమాధానం చెప్పారు.

వైరస్ గురించి భయపడటంలో తప్పులేదని వారికి అర్థమయ్యేలా వివరించారు. ఆలోచనలలో సహజత్వం, స్పష్టత, అమలులో చిత్తశుద్ధి ఉంటే ప్రజల నమ్మకాన్ని చూరగొనటం అసాధ్యం కాదనే విషయాన్ని వీరంతా రుజువు చేశారు. అంతేకాదు, గతంలో కూడా ఎంతోమంది మహిళలు ఎన్నో సరళమైన, మానవత్వంతో కూడిన ఆవిష్కరణలు మనకు అందుబాటులోకి తెచ్చారు.

ఈ మహిళ నాయకులకు వారి ప్రజల పట్ల గల సానుభూతి, జాగ్రత్త, బాధ్యత చూస్తుంటే నేడు మనం మనుగడ సాగిస్తున్న ప్రపంచంకన్నా ఒక భిన్నమైన, ప్రత్యామ్నాయ లోకాన్ని మనం చూడబోతున్నామనే ఆశ ఏర్పడుతోంది. వారి వీడియో సందేశాల ద్వారా వారి చేతులు మనకు ఆత్మీయ ఆలింగనాన్ని ఇస్తున్నాయని పిస్తోంది. నాయకులు ఇంత ప్రేమాస్పదంగా మాట్లాడగలరని ఇప్పటి వరకూ నమ్మకం కలగలేదు. కానీ ఇప్పుడు నమ్మక తప్పదు.

ఇకపోతే ఈ నాయకులను, వారి కథనాలను ఇతర (పురష) దేశాధినేతలతో పోల్చి చూద్దాం. వైరస్ సంక్షోభాన్ని కొందరు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించి ప్రపంచాన్ని బెదిరించటానికి ఉపయోగించుకుంటుండగా, మరికొందరు ఇతరులపై నిందలు మోపుతూ కాలయాపన చేస్తున్నారు. న్యాయవ్యవస్థను గుప్పిట పెట్టుకుంటున్నారు. జర్నలిస్టులను, మీడియాను భూతాలుగా చూపిస్తున్నారు. దేశాన్ని చీకట్లోకి నెట్టేస్తున్నారు. (ట్రంప్, బోల్సనారో, ఓబ్రడార్, మోడి, డ్యురెట్టా, ఓర్బాన్, పుతిన్, నెతన్యాహూ, వగైరా, వగైరా).

మహిళల విభిన్న పరిపాలనా శైలి, వ్యవహార దక్షత వల్ల వారి నాయకత్వంతో దేశానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని అనేక సంవత్సరాల పరిశోధనలు సూచిస్తున్నాయి. కాగా వాస్తవంలో మహిళలు తమ సంస్థలకు నాయకత్వం వహించాలంటే, లేదా విజయం సాధించాలంటే వారు పురుషుల వలే ప్రవర్తించాలని అప్పటికే అనేక రాజకీయ సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు భావించటం దురదృష్టకరం.




పైన ప్రస్తావించుకున్న ఈ ఏడుగురు మహిళా దేశాధినేతల అనుభవాలు పురుషులు (నాయకులు) ఎంతో నేర్చుకోవటానికి కేస్ స్టడీలాగా ఉపయోగపడతాయనటంలో ఎటువంటి సందేహం లేదు.

✤

– ఫోర్బ్స్ సౌజన్యంతో

**గమనిక**

**కోవిడ్-19 కారణంగా లాక్‌డౌన్ అమలులో వున్నందువల్ల ఏప్రిల్ నెల సంచికను ముద్రించలేకపోయాము. అందువల్ల పాఠకులకు ఆన్‌లైన్‌లో తీసుకొస్తున్నాము. గమనించగలరు.**

- ఎడిటర్

# బ్యాంకుల్ని ముంచడానికే దివాలా చట్టం

- జి.తిరుపతయ్య

ప్రైవేటు కంపెనీలకూ లేదా ప్రైవేట్ బ్యాంకులకు నష్టాలొస్తే ప్రభుత్వరంగ సంస్థల ద్వారా ఆదుకోవడం ఒక పార్శ్వం, అంత కష్టమెందుకులే అని వచ్చిన నష్టాలని అందులోని ఖాతా దారులకు లేదా వాటా దారులకు అంటగడితే సరిపోలా... అనుకున్న ఆలోచనలోనిదే ఇన్సాల్వెన్సీ & బ్యాంక్రప్సీ కోడ్ (దివాలా చట్టం) 2016లో ప్రవేశపెట్టిన ఇన్సాల్వెన్సీ బ్యాంక్రప్టసి కోడ్ ముచ్చటగా మూడోసారి 2020 మార్చి 6న సవరించబడింది. దివాలా పరిష్కారాన్ని కోరుకునే కంపెనీపై ఎలాంటి క్రిమినల్ చర్యలు చేపట్టకుండా ఈ సవరణ ప్రభుత్వాన్ని, బ్యాంకులను నిలువరిస్తోంది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని కంపెనీలు స్థాపించి, తమ ఇష్టం వచ్చినట్టు వ్యాపారాలు నడుపుకొని, బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టడం నేరం. ఇకముందు ఈ నేరం క్రిమినల్ కేసు కాదు. కేవలం సివిల్ కేసు మాత్రమే అవుతుంది. విన్నవించిన వెంటనే తక్షణ దివాళా పరిష్కారాన్ని ఇవ్వాలని కూడా ఈ సవరణ సూచించింది, అంటే ఈజ్ ఆఫ్ డూయింగ్ మాత్రమే కాకుండా ఇది ఈజ్ ఆఫ్ క్లోజింగ్ అన్నమాట. అయితే ఇచ్చిన 180రోజుల గడువులో కావలసినంత చుట్టబెట్టుకోవడానికి నియమింపబడిన ఆర్బిట్రేటర్ల ద్వారా అవసరమైన చోట ఎక్కువ లేదా విలువ కట్టించడం, ఆస్తి అప్పుల పట్టికను పునర్మూల్యాంకనం చేయడం కోసం సమయాన్ని సాగదీయడం ఎగవేత దారులు వేస్తున్న మరో కోణం.

ఒకప్పుడు ఇన్సాల్వెన్సీ పిటిషన్ (ఐ.పి) పెట్టడం అంటే అవమానంతో తలదించుకునే పని. "అంతగాను కోర్టుకెళ్లితే ఐ.పి. బాంబుందిగా" అని అప్పుచేసి పప్పుకూడు సినిమాలో టైటిల్‌సాంగ్ మనం గుర్తుచేసుకోవాలి. ఇప్పుడు రొమ్ము విరిచి నిలవడం కోసం అది ఉపయోగపడుతుంది. ఈ కోడ్ క్రింద 2019-20 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో 60శాతం రుణాలు "క్షవరం" చేయబడ్డాయి (హెయిర్ కట్). మొత్తం 3312కేసులు దివాళా పరిష్కారానికి నమోదుకాగా అందులో 561కొత్త కేసులు. మూడవ త్రైమాసికంలో 88శాతం దివాలా పరిష్కారానికి అంగీకరించడం జరిగింది. గత 11 త్రైమాసికాల్లో దివాలా పరిష్కారాల కోసం నమోదవుతున్న సంఖ్య పెరుగుతూనే ఉంది. ఇన్సాల్వెన్సీ బ్యాంక్రప్టసి కోడ్ ఇందుకు బాగా ఉపయోగపడుతుంది. అయితే గత ఏడు త్రైమాసికాల్లో మరిన్ని ఎక్కువ అడ్మిట్ అయ్యాయి. మూడవ త్రైమాసికంలో మొత్తం కేసుల్లో 39శాతం మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్ నుంచి, 33శాతం రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ సెక్టార్ నుంచి, మిగతావి ట్రేడింగ్ సెక్టార్ నుంచి నమోదయ్యాయి. ఈ ఐబిసి ప్రకారం బ్యాంకు రుణాల్లో ప్రొవిజన్స్ మినహాయించుకుని మిగతా దానికి లిక్విడేషన్ చేయడం వల్ల రుణగ్రస్తులు ఈజీగా బయటపడుతున్నారు. ఏదైనా ఒక రుణ బకాయి మూడు నెలలుగా చెల్లించని యెడల అట్టి దానికి నిర్ణీత శాతం తమ బ్యాలన్స్ షీట్‌లో ఏర్పాటు(ప్రొవిజన్) చేయాలి, అట్టి ఏర్పాటును లాభాల్లోంచి మినహాయించాలి. రాని బాకీలకు ప్రొవిజన్ ఏర్పాటు చేయడం అనేది ఒకప్పుడు అరుదుగా జరిగేది. కానీ ఇప్పుడది దాదాపు 90శాతం రుణాలకు ఏర్పాటు చేయవలసి వస్తుందని చార్టర్డ్ అక్కౌంటెంట్లు అభిప్రాయపడుతున్నారు. ఇలా ఏర్పాటు చేసే ప్రొవిజన్స్ అంతా ఖాతాదారులకు పంచవలసిన లాభాల నుంచి మినహాయించుకుని ఏర్పాటు చేసినవే కదా! భద్రత కోసం బ్యాంకుల్లో దాచుకున్న మధ్యతరగతి బడుగు జీవుల సంబంధిత మొత్తాలను ఈ రకంగా ప్రొవిజన్స్ సర్దుబాటు (అడ్జస్ట్‌మెంట్) చేయడం అన్యాయం. ఇలా జరుగుతున్న కారణంగానే బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గిపోతున్నవి. ఒకవైపు డిపాజిట్లు తగ్గిపోతూ మరోవైపు ఇచ్చిన రుణాలు తిరిగి రాకపోతే బ్యాంకులు కచ్చితంగా కష్టాలు ఎదుర్కోవలసి ఉంటుంది. ప్రయివేట్ బ్యాంకులు అన్నీ కార్పొరేట్ రుణాలు ఎక్కువగా ఇస్తూ ఉంటాయి. కార్పొరేట్లకు ప్రభుత్వ లేదా రాజకీయ అండదండలు ఉంటాయి కాబట్టి రుణాలు చెల్లించకపోతే చట్టపరమైన చర్యలేవీ తీసుకోనివ్వటం లేదు. దీనికి తోడు ఇన్సాల్వెన్సీ బ్యాంక్రప్సీ కోడ్ వచ్చిన తరువాత ఒక ఎగవేతదారున్ని విల్ఫుల్ డిఫాల్టర్‌గా ప్రకటించాలంటే సవాలక్ష చిక్కుముళ్ళున్నవి. వాటన్నిటినీ దాటుకొచ్చినా కోర్టుల ద్వారా స్టే తీసుకొచ్చి కాలగమనంలో చివరకు ఎగవేత దారులే విజయం సాధిస్తున్నారు. అంతిమంగా నష్టపోయేది బ్యాంకులు, అందులో దాచుకున్న ఖాతాదారులు మాత్రమే. అయితే ఏదైనా ఒక బాంకు లేదా ఒక ఆర్థిక సంస్థ నష్టపోయినప్పుడు అందులో భాగస్తులైనవారు మాత్రమే కాక సాధారణ ప్రజలు కూడా నష్టపోతారు. ఎలాగంటే, ఒక బ్యాంకు కూలినప్పుడు దాని ప్రభావం ఇతర బ్యాంకులపై, ఆర్థిక సంస్థలపై పడుతుంది. మార్కెట్లు సాధారణ స్థితికి వచ్చే వరకు ఈ ప్రభావం ఉంటుంది.

ఉపాధి కరువతూ, వృద్ధిక్షీణిస్తూ తరిగిపోతున్న ఆర్థిక వ్యవస్థకు కరిగిపోతున్న బ్యాంకుల స్థితిగతులు కూడా కారణమే. అందుకే మూడీస్ అనే అంతర్జాతీయ రేటింగ్ సంస్థ 2019లో భారత వృద్ధిరేటు 6.6గా అంచనావేసి ఇప్పుడు అకస్మాత్తుగా 2020 సంవత్సరానికి 5.4కి తగ్గించింది. వీరి లెక్కల ప్రకారం 2019లో ఐదు శాతం వృద్ధి మాత్రమే నమోదయింది. మూడీస్ లాంటి మరో రేటింగ్ ఏజెన్సీ ప్రకారం 2019-20 ఆర్థిక సంవత్సరానికి 4.6 అని నమోదైంది. 2020-21కి 5.6 వరకు ఉండవచ్చని అది అభిప్రాయపడింది. అయితే కుంటుపడిన ఆర్థిక వ్యవస్థ కోలుకునే స్థాయి ఆశించిన దానికన్నా నిదానంగా ఉండవచ్చన్నది మూడీస్ అంచనా. 2020-21కి 6.7 వృద్ధిరేటు ఉండవచ్చని ఒకప్పుడు చెప్పిన మూడీస్ దానిని అకస్మాత్తుగా 5.8మాత్రమే ఉండవచ్చని తగ్గించింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనల్లో ఏ రకమైన ప్రోత్సాహం లేకపోవడమే మా తగ్గింపునకు కారణమని మూడీస్ రేటింగ్ ఏజెన్సీ ప్రకటించింది. మతతత్వ ఘర్షణల వల్ల ఏర్పడిన పరస్పర నమ్మకలేమి, ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకపోవడంతో ప్రయివేట్ ఇన్వెస్ట్‌మెంట్ బాగా తగ్గిపోయింది అన్న కారణాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న వైరస్ వ్యాధి వ్యాప్తి వంటి సమస్యలు భవిష్యత్తులో భారత వృద్ధిరేటు మరింత తగ్గిస్తాయని ఆర్థిక నిపుణులు మన్మోహన్‌సింగ్ కూడా అభిప్రాయపడ్డారు. బ్యాంకింగ్ రంగం ప్రభుత్వ రంగంలో ఉండవలసిన అవసరం లేదని గట్టిగా వాదించే ఐఐఎం ప్రొఫెసర్ భరత్ ఝున్ ఝున్ వాలా, సీనియర్ జర్నలిస్ట్ లతావెంకటేశన్ వంటి వారు దీనికి ఏమి సమాధానం చెప్పగలరు? గొప్ప ఆర్థిక వేత్తగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడ్డానని తనకు తాను ఎల్లప్పుడూ చెప్పుకునే సుబ్రహ్మణ్యన్ స్వామి మాత్రం భవిష్యత్తులో భారత వృద్ధి మరింత తగ్గుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

యస్ బ్యాంక్‌ని ఎస్‌బిఐ ఆదుకునేలా కేంద్రం వత్తిడి తెచ్చి పని కానిచ్చింది. ఇదేదో ఖాతాదారులను కాపాడేందుకు అని భ్రమ పడొద్దు సుమా! ప్రయివేటు బాంకులపై ఉన్నఫళంగా ప్రజల్లో నమ్మకాలు సన్నగిల్లరాదని ప్రభుత్వ / ప్రయివేటు వారి ఆకాంక్ష. అందుకే ఎస్‌బీఐతో పాటు ఐడీఎఫ్‌సీ ఫస్ట్ 250 కోట్లు, బంధన్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్ చెరో మూడొందల కోట్లు, ఐసిఐసిఐ, హెచ్‌డీఎఫ్‌సీ బాంకులు చెరో వెయ్యి కోట్లు యాక్సిస్ బ్యాంక్ ఆరు వందల కోట్లు, కోటక్ మహీంద్రా బ్యాంక్ ఐదు వందల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమయ్యాయి. ఎస్‌బిఐ మినహా మిగతా బ్యాంకులన్నీ మూడేండ్ల పాటు తమ పెట్టుబడిని లాక్‌ఇన్ చేయడానికి కూడా సిద్ధమయ్యాయి. ఎస్‌బిఐ కూడా మూడేండ్ల పాటు 26శాతం పెట్టుబడిని లాకిన్ చేస్తుంది. ఈ ప్రయివేటు బ్యాంకులన్నీ క్యూగట్టి పెట్టుబడులు పెట్టడానికి కారణం? వెరీ సింపుల్! యస్ బ్యాంకును ఆదుకోకపోతే దాని ప్రభావం మిగతా ప్రయివేటు వాటిపై పడి ప్రజలు ప్రయివేటు బాంకులంటేనే పారిపోతారన్న భయం వారిని వెంటాడుతుంది. అందుకే ఈ చర్యలు. యస్ బ్యాంక్ మలినం కేంద్రానికి అంటరాదని కాబోలు దానిలో ఎస్‌బీఐ పెట్టుబడులు పెట్టడమనేది మంచిదేనని, 1800 ఏటిఎంలు, వేలకొలది స్టాఫ్, శాఖలూ ఎస్‌బిఐ సొంతమవుతాయని ప్రచారానికి దిగారు. అదే లాభాల్లో ఉన్న బిపిసిఎల్‌ను కొనడానికి ప్రభుత్వ రంగ సంస్థలను నిషేధించారు. దీని అర్థమే.. లాభాలొచ్చేది ప్రయివేటు పరం, నష్టాలొచ్చేది ప్రజలకు అంటగట్టటం. యస్ బ్యాంక్ నికర నష్టం 18,650 కోట్ల రూపాయలని ప్రకటించారు. ఈ నష్టం రాని బాకీల కోసం ఏర్పాటు(ప్రొవిజన్స్) చేయడం ద్వార ఏర్పడిందని వివరణనిచ్చారు. ఫోరెన్సిక్ ఆడిట్ అనేది తూతూ మంత్రంగా ఉన్నది. అనగా, తీసుకున్న రుణం నిర్దేశిత లేదా ఉద్దేశిత పని కోసం కాక వేరే ఉపయోగించరాదు. ఉదా: బిందెల ఫ్యాక్టరీకి లోన్ తీసుకుని కాగితం ఫ్యాక్టరీ నడపటం లేదా మరో దానికి మళ్ళించటం. వీటన్నిటిపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించ నందునే రాని బాకీలు పెరుగుతున్నాయి. ఇప్పుడు సవరించిన ఐ.బి.సి. కోడ్ ప్రకారం రాని బాకీలన్నీ రైట్‌ఆఫ్ అయిపోతారు! ప్రయివేట్ బ్యాంకుల్లో నిరర్థక ఆస్తులే (ఎన్‌పీఏ) లేవన్నారు, ప్రభుత్వ రంగ బ్యాంకుల కన్నా అత్యంత పటిష్టంగా పనిచేస్తాయని గత ఐదేండ్లుగా ఒక్కటే ఊకదంపుడు! ఇప్పుడు కాదు అప్పుడు ప్రభుత్వ రంగ బ్యాంకులన్నిటినీ విలీనం చేయాలని పట్టుబట్టారు. 2018-19లో బ్యాంకుల విలీనాలు మొదలు పెట్టి మొత్తం 27 ప్రభుత్వ రంగ బ్యాంకులను కుదించి 12బ్యాంకులుగా సిద్ధం చేశారు. మొదటి, రెండవ దశలు గత సంవత్సరం పూర్తయ్యాయి. మూడవ దశ రేపు ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి అమల్లోకి రాబోతోంది. విలీనం అమలులోకి రాకముందే సర్వీస్ చార్జీలు పెంచుతున్నా మంటూ ఆంధ్ర బ్యాంకు నుంచి అప్పుడే మెసేజ్‌లు వస్తున్నాయి. ఈ విలీనాల వల్ల బ్యాంకు శాఖలను మూసి వేయడం ఉద్యోగులను కుదించడం ఎస్‌బిఐ విలీనాంతర అనుభవం. దీనికి తోడు ప్రయివేట్ బ్యాంకుల లోపభూయిష్ట పనితీరు కండ్లకు కట్టిన సత్యం. అయినప్పటికీ విలీనాలను కొనసాగించడం, రాని బాకీలను వసూలు చేసే పటిష్ట చట్టానికి బదులు ఎగవేతదారులను పెంచేలా ఇన్సాల్వెన్సీ బ్యాంక్రప్సీ వంటి రక్షణ కవచాన్ని ఎగవేతదారులకు కప్పడం ఆర్థిక వ్యవస్థకు మరింత అన్యాయమే. ✤

# అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శ్రామికుల పోరాటాలతో దద్ధరిల్లిన రాజధాని

- భూపాల్

కెసిఆర్ ముఖ్యమంత్రిగా రెండవసారి టిఆర్ఎస్ ప్రభుత్వం కొలువుదీరిన తరువాత తమ సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరిస్తాడని ఆశించిన వేతన జీవుల ఆశలపై ప్రభుత్వం నీళ్ళు చల్లడంతో అనేక రంగాలలో అసంతృప్తి ఒక్కసారిగా పెల్లుబికింది. మార్చి 8న ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంలో మాట్లాడుతూ ఆర్థిక మాంద్యం గురించి ప్రస్తావించారు. అలాగు తలసరి ఆదాయంలో మనమే గొప్ప అంటూ రూ.2,28,216 లుగా పెర్కొన్నారు. దేశతలసరి ఆదాయం రూ.1,35,050 ఎంతో ముందున్నామని సెలవిచ్చారు. కానీ వివిధ తరగతుల శ్రామికులు సుదీర్ఘకాలంగా ప్రభుత్వం ముందు ఉంచిన ఆర్థిక డిమాండ్లు గాని, ఇతరసమస్యలు గాని ప్రస్తావించక పోవడంతో కోపోద్రిక్తులయ్యారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందే రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత కార్మికవర్గం సమస్యలు పరిష్కరించాలని సిఐటియు చాలాకాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్టు ఉద్యోగులు, పెన్షనర్లు తో సహా వివిధ రంగాల కార్మికులు తమ సంఘాల ఆధ్వర్యంలో విడివిడిగా వినతిపత్రాలు, రాయబారాలు నడిపినా పెడచెవిన పెట్టింది. రాష్ట్రంలో వివిధ ఎన్నికలలో రాజకీయ ప్రయోజనాలను ఆశించి నిధులు ఖర్చు చేసింది తప్ప వేతన జీవులను పట్టించుకొనందున వారి ఆగ్రహం కట్టలు తెగింది. చలో అసెంబ్లీల పేరిట రాజధాని బాటపట్టారు. తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొని పోరాడారు. లక్షలాది మంది కార్మికవర్గానికి స్ఫూర్తినిచ్చారు. ఉత్తేజాన్నిచ్చారు. ప్రభుత్వ నిజస్వరూపాన్ని బట్టబయలు చేశారు.

### ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కాంట్రాక్టు ఉద్యోగుల పోరాటం!

రాష్ట్రంలో 3.5 లక్షల మంది ఉద్యోగులు, 2.5 లక్షల మంది పెన్షనర్లు, 1.5 లక్షల మంది కాంట్రాక్టు ఉద్యోగులు పని చేస్తున్నారు. ప్రతి 5 సం॥లకు ఒకసారి వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం సవరించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 2013 నుండి పిఆర్సి అమలు చేస్తూ 2014లో ఇచ్చింది. 2018 నాటికి గడువు ముగిసింది. 30 నెలలు గడిచినా వేతనాలు పెంచకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మాటలు చెపుతూ కాలం గడుపుతున్నారు. 2018 మే 16న 16 సంఘాల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నేటికీ అమలుకు నోచుకోకపోవడంతో ఉద్యమానికి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, పబ్లిక్‌సెక్టార్, కాంట్రాక్టు ఉద్యోగులు సంఘాలు మొత్తం 57 ఐక్య వేదికగా ఏర్పడి పోరాటాన్ని ప్రారంభించారు. దశల వారీ ఆందోళన అనంతరం మార్చి 13న 'చలో అసెంబ్లీ' కి పిలుపు నిచ్చారు. ప్రభుత్వం స్పందించి చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించవల్సింది పోయి అణిచివేతకు పాల్పడింది. హైదరాబాద్‌కు తరలిరాకుండా ముందస్తు అరెస్టులు చేసింది. గతంలో ఎన్నడూ చూడని విధంగా ప్రభుత్వ స్కూళ్ళకు వెళ్ళి పాఠాలు చెపుతున్న టీచర్లను కూడా పోలీసులు అరెస్టులు చేశారు. పెన్షనర్లు, కాంట్రాక్టు ఉద్యోగులు, మెడికల్ ఉద్యోగుల నాయకులను టార్గెట్ చేసి అరెస్టులకు పాల్పడ్డారు. సిఐటియు రాష్ట్ర కార్యాలయానికి తాళం వేసి, నాయకులను అరెస్టులు చేశారు. మహిళా టీచర్లను సైతం నిర్బంధించారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా సెలవులు రద్దు చేసింది. బెదిరింపులకు పాల్పడింది. సంఘాల నాయకుల ఇళ్ళ వద్ద పోలీసులతో నిఘా పెట్టింది. ఇన్ని చేసినా ఐక్యవేదిక పిలుపునందుకొని ముందు రోజు హైదరాబాద్‌కు వేలాదిమంది చేరుకొని తలదాచుకున్నారు. మార్చి 13 ఉదయం 9 గంటల నుండే సంఘాలు గుంపులుగా ఇందిరా పార్కు వైపు నుండి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరారు. వందల సంఖ్యలో పోలీసులు మోహరించి అడ్డుకున్నారు. టీచర్లు, ఉద్యోగులు, పెన్షనర్లు వీరోచితంగా ప్రతిఘటించారు. అనేకమందికి గాయాలయ్యాయి. మధ్యాహ్నం వరకు అరెస్టులు జరిగాయి. జంట నగరాలలోని 15 పోలీసు స్టేషన్లలో సుమారు 2వేల మందిని నిర్బంధించారు. ఎంఎల్‌సి నర్సిరెడ్డితో సహా అనేకమంది సంఘీభావం తెలిపారు. మహిళా టీచర్ల పోరాటపటిమ స్ఫూర్తినిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా చలో అసెంబ్లీ జయప్రదం అయ్యింది. లక్షలాది మంది ఉద్యోగులకు ఉత్తేజాన్నిచ్చింది. ఈ పోరాటంలో సంఘాల పాత్ర చాలా కీలకమైంది. ఉపాధ్యాయ రంగంలోనే ప్రధాన సంఘంగా చెప్పుకొనే పిఆర్‌టియు లేకపోవడం శోచనీయం. పిఆర్‌సి కోసం జరుగుతున్న ఈ పోరాటంలో కలిసి రావాలని కోరినా ప్రధాన సంఘాలైన టిఎన్‌జిఓ లు, టిజిఓ లు మద్దత్తు ఇవ్వకపోవడం సరైంది కాదనే భావన పోరాట శక్తుల్లో ఏర్పడింది.

### ఆశాల పోరాటం !

రాష్ట్రంలో 26వేల మంది ఆశా కార్యకర్తలకు ఫిక్సిడ్ వేతనం రూ.10,000/-లు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు, యూనిఫామ్స్ ఇవ్వాలని, ఎఎన్ఎం నియామకాల్లో 10/- వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఇ.ఎస్ఐ, పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని చాలా కాలంగా పోరాడుతున్నారు. గతంలో ప్రభుత్వం ఫిక్సిడ్ వేతనం ఇస్తామని ఆశలు కల్పించి ఇచ్చిన రూ.7500/-

లు వేతనం పారితోషకాలేనని చెప్పటంతో భ్రమలు తొలగిపోయి సిఐటియు క్రింద పోరాటాలకు సిద్ధపడ్డారు. పిహెచ్‌సి స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులు, రాష్ట్ర ఉన్నతాధికారులకు అనేక విజ్ఞప్తులు చేసినా పట్టించుకోకపోవడంతో మార్చి 12న 'చలో కమీషనరేట్' పేరిట అండగా ఆశా సంఘం పిలుపునందుకొని బయలుదేరడానికి సిద్ధపడ్డ వేలాదిమందిని ముందస్తుగా రాష్ట్రం నలుమూలల ఉన్న ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో అరెస్ట్‌లు చేసి నిర్భంధించారు. ఆశా వర్కర్లను సైతం వదలలేదు. సిఐటియు నాయకులను ముందుగానే అరెస్ట్ చేశారు. అయినా వందలాది మంది ఆశాలు వివిధ మార్గాలలో కోఠిలోని డైరెక్టర్ కార్యాలయానికి ఉదయం 7 గంటలకే చేరుకున్నారు. ప్రభుత్వం పోలీసులతో కమీషనర్ కార్యాలయాన్ని దిగ్బంధనం చేసి వచ్చిన వారిని వచ్చినట్లు బలవంతంగా అరెస్టులకు పాల్పడింది. దఫదఫాలుగా వస్తున్న ఆశాలను మధ్యాహ్నం వరకు అరెస్టులు చేసి గోషామహల్ స్టేడియం, గోల్కొండ, కంచన్‌బాగ్, అంబర్‌పేట, మలక్‌పేట, అఫ్జల్‌గూడ తదితర పోలీస్ స్టేషన్లలో నిర్భంధించారు. డైరెక్టర్ కార్యాలయం వద్ద సుమారు 14 వందల మంది ఆశాలు అరెస్టు కావడం ఆశాల పట్టుదలకు నిదర్శనం. రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి,మీనా, వాణి, సునీత తదితరులతో బాటు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్, హైదరాబాద్ నగర అధ్యక్షులు కె.ఈశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాస్, ఎన్.శ్రీరాములు, అనేకమంది అరెస్టు అయ్యారు. పోరాటం జయప్రదం అయ్యింది. ఇటీవల కాలంలో ప్రభుత్వంపై భ్రమలు తొలగి వేలాదిమంది ఆశలు కదంతొక్కడంతో మరోసారి 2015లోని 105 రోజుల సమ్మె గుర్తుకు తెచ్చింది.

**అంగన్‌వాడీల డైరెక్టరేట్ ముట్టడి !**

సుదీర్ఘకాలంగా పేరుకుపోయిన అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం కాకపోవడం, ప్రభుత్వానికి భజన చేసే సంఘం పట్ల భ్రమలు తొలుగుతుండడం, సిఐటియు సంఘం చేసిన నిరంతర కృషి వల్ల అంగన్‌వాడీలు ఉద్యమ బాటనెంచుకున్నారు. సిడిపిఓ, పిడి స్థాయిల్లో చేసిన ఆందోళనల అనంతరం మార్చి 3న హైదరాబాద్‌లో డైరెక్టరేట్ ముట్టడికి ప్రభుత్వ ఆంక్షలను ధిక్కరించి 3వేల మంది తరలివచ్చారు. పోలీసులు, రాష్ట్ర ఉన్నతాధికారులు సైతం ఆశ్చర్యపోయారు. ధర్నాకే అనుమతి లేదన్న అధికారులు చివరకు రెండు దఫాలుగా చర్చలు జరపవల్సిన పరిస్థితి ఏర్పడింది. అంగన్‌వాడీలు చాలా ఉత్తేజంగా కార్యక్రమంలో పాల్గొనడం, అన్ని జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో కలిసి రావడం గొప్ప విషయం. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, పి.జయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్, సిఐటియు నగర అధ్యక్షులు కె.ఈశ్వరరావు, ఐసిడిఎస్ లో యూనియన్ కూడా సంఘీభావం ప్రకటించింది.

**ఫీల్డ్ అసిస్టెంట్ల సమ్మె !**

ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాష్ట్రంలో సుమారు 7500 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు తమ ఉద్యోగ భద్రతకు ముప్పుగా పరిణమించిన సర్క్యులర్ నెం. 4779 ను రద్దు చేయాలని, జీతాలు పెంచాలని దశల వారీ పోరాటం తరువాత మార్చి 11న చలో కలెక్టరేట్ నిర్వహించారు. వందలాదిమంది ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.సాయిబాబు ప్రసంగించారు. సిఐటియు, ఐఎన్‌టియుసి, స్వతంత్ర సంఘాలు కలిసి జెఎసి గా ఏర్పడి పోరాటం చేశారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో మార్చి 12 నుండి నిరవధిక సమ్మెకు ధైర్యంగా పూనుకున్నారు. 10 రోజుల అనంతరం కరోనా ప్రభావం వల్ల ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు వాయిదా వేసుకున్నారు. సమ్మె కాలంలో ప్రతి మండల కేంద్రంలో టెంట్లు వేసుకొని సమ్మె చేశారు. ప్రభుత్వం వందలాదిమందిని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు, నోటీసులు ఇచ్చినా భయపడకపోవడం అభినందించదగ్గ విషయం. ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగులు కారని, సమ్మె అక్కరలేదని మాట్లాడుతూ తన కార్మిక వ్యతిరేక వైఖరిని మళ్ళీ బయట పెట్టుకున్నారు.

**గ్రామ పంచాయితీ కార్మికుల ఆందోళన !**

గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.51 ప్రకారం వేతనం రూ.8500/–లు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కోరుతూ అనేక దశలుగా నిరంతరం పోరాడుతున్నారు. అసెంబ్లీలో చర్చ జరిగినా, ముఖ్యమంత్రి ఆదేశించినా అమలుకాని స్థితిలో 5 ప్రాంతాలలో పాదయాత్రలకు సిద్ధపడ్డారు. ఈలోపు కరోనా వ్యాధి వల్ల వాయిదా వేసుకున్నారు.

ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఇతర అనేక రంగాల కార్మికులతో బాటు భవన నిర్మాణ కార్మికులు కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా ప్రభావితం కల్పించింది. అలాగే ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్, ఆర్టీసి ఉద్యోగుల సమస్యలు, మెడికల్ ఉద్యోగులు, మధ్యాహ్న భోజన కార్మికులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కూడా వివిధ రూపాలలో నిరసనలు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎంత అణచివేతకు పాల్పడినా లేదా కొన్ని తరగతులలో భయాలకు గురిచేసినా ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కార్మికవర్గం అనేక రంగాలలో ఐక్య పోరాటాలలో ముందుకు రావడం శుభపరిణామం. పాలకులు ఇప్పటికైనా కార్మికవర్గం సమస్యలపై దృష్టి పెట్టడం మంచిది. ✤

# కరోనా విపత్తులో ఉద్యోగులపై దాడి న్యాయమా?

— జి. వెంకటేష్

**క**రోనా మహమ్మారి ప్రపంచాన్ని మొత్తం వణికిస్తోంది. సుమారు 26 లక్షల మంది కరోనా బారినపడ్డారు. సుమారు లక్షాయాభై మంది ప్రాణాలు వదిలారు. వ్యాధి బారి నుండి కోలుకోవాల్సివారు 20 లక్షలకు పైనే ఉన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. యావత్ దేశంతోపాటు తెలంగాణ రాష్ట్రం వీలైనంత త్వరగా ఈ విపత్తు నుండి బయటపడాలని ఆకాంక్షిద్దాం. కరోనా వ్యాప్తి నిరోధంలో భాగంగా మన రాష్ట్రంలోనూ 21 రోజుల లాక్ డౌన్ పూర్తయింది. మే 3 వరకు మరో 19 రోజులు 'లాక్ డౌన్'ను కొనసాగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ విపత్తు నుండి బయటపడటానికి తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. ఇందులో స్వాగతించాల్సినవి కూడా కొన్ని ఉన్నాయి. ఈ క్రమంలోనే విస్మయం కలిగించే అంశం రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతాల్లో కోత విధిస్తూ విడుదల చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెంబర్ 27 (తేది.30.03.2020) కరోనా వ్యాప్తిని ఎదుర్కొనడానికి రేయింబవళ్ళు అత్యవసర విభాగాల్లో ఉన్న వైద్య ఆరోగ్య శాఖ, పారిశుధ్యం, పోలీస్ శాఖ సిబ్బంది విశేష సేవలందిస్తున్నారు. నీరు, విద్యుత్, రెవిన్యూ తదితర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు కూడా విధులు కొనసాగిస్తున్నారు. ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా బంద్ అయినప్పటికీ వ్యయ, ప్రయాసల కోర్చి డ్యూటీలు చేస్తున్న విషయం గమనార్హం. ముఖ్యంగా 10వ తరగతి పరీక్షలను ప్రభుత్వం వాయిదా వేసేవరకూ ఉపాధ్యాయులు అనేక సవాళ్ళ మధ్య చేసిన సేవలు మరువలేనివి. గత 30 నెలలుగా ప్రభుత్వ పిఆర్ సి ఇవ్వకున్నా, కనీసం ఐఆర్‌కు కూడా ప్రకటించకపోయినా, డి.ఎ. కోసం కొన్నిసార్లు జాప్యం జరిగినా తెలంగాణ సమాజానికి ప్రభుత్వోద్యోగులు సేవలందిస్తున్నారు. ఇంత చేసినా ఉద్యోగుల పట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న కాఠిన్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? కరోనా ప్రభావం వల్ల ఉద్యోగులపై కూడా ఆర్థిక భారాలు పడ్డాయనే విషయం మరువకూడదు. ఈ స్థితిలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పేరుతో జీతాల్లో కోత విధించడం ఏమిన్యాయం?

ప్రభుత్వోద్యోగుల జీతాల్లో 50% కోత అన్యాయం. దశాబ్దాల తరబడి సేవలందించిన రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లలో కూడా కోత విధించడం ఏమి మానవత్వం ? నెలల తరబడి జీతాల్లేక, జీ.ఓ. నెం.14 (విడుదలై నాలుగేళ్ళు కావస్తున్నా) దాని ప్రకారం కనీస వేతనాలకు నోచుకోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 10% కోత 4వ తరగతి ఉద్యోగుల్లో కూడా కోత విధించడం దుర్మార్గం.


**ఆత్మస్తుతి – పరనింద :** కరోనా ప్రమాదాన్ని గుర్తించడంలో కేంద్ర ప్రభుత్వం సుమారు 15 రోజుల ఆలస్యం చేసిందని అనేక వాదనలున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా మార్చి 9న కరోనా ప్రమాదం గురించి అసెంబ్లీలో ప్రతిపక్ష శాసనసభ్యులు ప్రస్తావించగా ముఖ్యమంత్రి గారు చులకనగా మాట్లాడారు. మరో వారం గడిచాక గాని దీని తీవ్రత గుర్తించలేదు. 2020 మార్చి నెల బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు ముగిసే ముందు 'కరోనా'ను ఎదుర్కొనడానికి 5 నుండి 10 వేల కోట్ల రూపాయలనైనా కేటాయిస్తామని ప్రకటించారు. ప్రభుత్వాధినేత మాటలను ప్రజలు కూడా నమ్మారు. అనేక సందర్భాల్లో ధనిక రాష్ట్రమని ఊదరగొట్టిన ప్రభుత్వం అకస్మాత్తుగా సంక్షోభ ప్రభావం రాష్ట్రంపై ఉందని 2020 జనవరి నుండి ప్రచారం మొదలు పెట్టారు. మార్చి నెలలో లాక్ డౌన్ విధించింది. వారం రోజులైతే జీతాల్లో భారీ కోతకు ఎలా తెగించారు? ఉద్యోగులకు జీతం తప్ప ఆదాయ మార్గాలు ఏముంటాయి? మన రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కార్పొరేట్ విద్యాలయాలు, హోటళ్ళ అధినేతలు, ఐటి దిగ్గజాలు, సినిమా రంగం, వాణిజ్య సంస్థలు లెక్కకు మిక్కిలి ఉన్నాయి. ఈ సంస్థలు ప్రతి ఏటా వందల, వేల కోట్ల రూపాయలు లాభాలు గడిస్తున్నాయి. కరోనా వంటి ప్రత్యేక సందర్భంలో ప్రభుత్వానికున్న విశేష అధికారాలనుపయోగించి ప్రత్యేక సెస్సు విధించవచ్చు. సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులను కూడా ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నుండి గట్టెక్కించడానికి ఉపయోగించవచ్చు. ఏ దేశంలోనైనా ఫైనాన్షియల్ మారిటోరియమ్ ప్రకటించిన ప్రత్యేక సందర్భాలలో మాత్రమే ప్రభుత్వాలు ప్రభుత్వోద్యోగుల జీతాల్లో కోత విధిస్తాయి. కానీ, అటువంటి పరిస్థితులు ఉత్పన్నం కాకముందు చేసిన ఈ నిర్ణయం అశనిపాతం. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కూడా తెలంగాణ ప్రభుత్వం మార్గంలోనే జీతాల్లో కోత విధించి విమర్శలకు గురయ్యాయి. ఆదే సమయంలో హరియాణా ప్రభుత్వం డాక్టర్లకు ఒక నెల జీతం అదనంగా ఇచ్చింది. దీన్ని మన రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకోపోవడం దురదృష్టకరం.

ప్రభుత్వ/ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలు కాంట్రాక్టర్లు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలన్నింటికీ ప్రభుత్వం జీ.ఓ.ఎం.ఎస్. నెం.45, ది. 22.03.2020, జిఎడి ద్వారా కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ 'కార్మికులకు పూర్తి జీతాలు చెల్లించాలన్నది' ఇందులోని సారాంశం. ప్రైవేట్ యాజమాన్యాలు సాధారణ పరిస్థితుల్లోనే చట్టాలను యధేచ్ఛగా ఉల్లంఘిస్తారు. అటువంటిది కంపెనీలు మూతపడిన ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ నిర్ణయం అమలుజరిగేలా చూడటం ప్రభుత్వానికి పెద్ద అగ్ని పరీక్షే. అందుకే కార్మికశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా ఈ జీఓ అమలు కోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చెయ్యాలని సిఐటియుతో సహా అన్ని కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ సంక్లిష్ట స్థితిలో ప్రభుత్వమే ఉద్యోగుల జీతాల్లో కోత విధించి ప్రైవేట్ యాజమాన్యాలకు తప్పుదారి చూపించింది. పని చేసిన

రోజులకే జీతాలు చెల్లిస్తామని యజమానులు చేసిన బెదిరింపులు ప్రభుత్వానికి తెలియవా? అంతేకాదు జి.ఓ. నెం.27 మార్చి నెల జీతం వరకే పరిమితం కాదు. ఈ జి.ఓ. ను రద్దు చేసేవరకు అమలులో ఉంటుందనడం అన్యాయం. ఇప్పటికైనా ప్రభుత్వం మీనమేషాలు లెక్కించకుండా ఈ జి.ఓ.ను తక్షణం రద్దు చేయడం విజ్ఞత అనిపించుకుంటుంది. మెడికల్ సిబ్బందికియిచ్చిన ఇన్సెంటివ్ అన్ని క్యాటగిరీల సిబ్బందితో సహా ఆషా వర్కర్లకూ వర్తింపజేయాలి. తెలంగాణ సమాజం యావత్తు గుర్తించేంతగా ఉస్మానియా, గాంధీ హాస్పిటల్ మొదలుకొని జిల్లా ప్రధాన ఆసుపత్రులు, పి.హెచ్.సి. ల వరకూ డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, పారామెడికల్, నాలుగవ తరగతి సిబ్బంది అహరహం సేవలందిస్తున్నారు. దశాబ్దాల తరబడి గౌరవ వేతనంతో పనిచేసే ఆషా వర్కర్ల 'శ్రమ'కు విలువ లేకుండా పోయింది. కుటుంబాలకు దూరమైన ప్రమాదకర పరిస్థితుల్లో కూడా విధులు నిర్వహించటం వెలకట్టలేనిది. కరోనా వ్యాప్తి నిరోధానికి పరిసరాల శుభ్రత కూడా కీలకమే. అందుకే పారిశుద్ధ్య విభాగంలో పని చేసే లక్ష మంది మున్సిపల్, గ్రామ పంచాయితీ కార్మికులు మండుటెండలో మాస్క్‌లు, గ్లౌజులు వంటి కనీస ఆరోగ్య రక్షణ పరికరాలు లేకుండా కూడా చాకిరీ చేస్తున్నారు. ఈ సిబ్బందికి ప్రభుత్వం ఇన్సెంటివ్ ప్రకటించడం హర్షణీయం. అదే సందర్భంలో పారిశుద్ధ్య సిబ్బందిలో భాగంగా ఉన్న ఎంటమాలజీ, పార్క్ లు, జిల్లాలో పనిచేసే వాటర్, పార్క్‌లు, ఎలక్ట్రికల్ తదితర సిబ్బందికి ఇన్సెంటివ్ ఇవ్వకపోవడం బాధాకరం. రెవిన్యూ, మండల కార్యాలయాలు, విద్యుత్ తదితర ఇతర ప్రభుత్వోద్యోగులకు విధులు నిర్వహణలో ఎదురౌతున్న కష్టాలు వర్ణించ వీలులేకున్నాయి. ప్రభుత్వ రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. అదనంగా ఆర్థిక భారమైనా, చెక్ పోస్టులు, తనిఖీల పేరుతో అడుగడుగునా పోలీసులు వేధింపులను సైతం తట్టుకుని విధులు నిర్వహించడం కత్తిమీద సాములా తయారైంది. అందుకే తెలంగాణా అభివృద్ధిలో రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఉద్యోగులు చేస్తున్న కృషిని ప్రస్తుత స్థితిలో వారి కష్టాలను దృష్టిలో వుంచుకుని ఉద్యోగుల జీతాల కోతపై ప్రభుత్వం తన వైఖరిని పునఃసమీక్షించుకోవడం శ్రేయస్కరం.

**బేషజాలకు స్వస్తి పలకండి :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాలు చేసే నిర్ణయాలకు సానుకూల, ప్రతికూల ప్రభావాలుంటాయి. రెంటినీ సమగ్రంగా విశ్లేషించేంతటి విజ్ఞత కూడా అవసరమే. రాష్ట్రంలోని పేద ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వోద్యోగులెప్పుడూ అండగానే ఉన్నారు. కరువులు, ప్రకృతి వైపరీత్యాలు, వరదలు ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు తమ జీతాల నుండి ఉదారంగా విరాళాలిచ్చిన ఉదంతాలు అనేకం వున్నాయి. అంతేకాదు కరోనా సహాయనిధికి ముఖ్యమంత్రి పిలుపు ఇవ్వకముందే విద్యుత్, రెవిన్యూ, ఉపాధ్యాయులు తదితర ఉద్యోగులు స్వచ్ఛందంగా విరాళాలిచ్చారు. మిగిలిన ఉద్యోగులు కూడా ఒకరోజు వేతనం విరాళంగా ఇవ్వాలని భావిస్తున్న తరుణంలో జీతాల్లో కోత అభ్యంతరకరం. ముఖ్యమంత్రికి కోపమొచ్చినప్పుడల్లా ఉద్యోగులపై అభాండాలు వేయడం, ప్రజలకు, ఉద్యోగుల మధ్య అగాధం సృష్టించడం, చులకన చేయడం సర్వసాధారణమైపోయిది. కేరళలోని వామపక్ష ప్రభుత్వం 'కరోనా'ను ఎదుర్కొనడానికి యావత్ పౌర సమాజంతో పాటు ఉద్యోగుల సేవలను సమర్ధవంతంగా వినియోగించుకున్నది. కొద్ది రోజుల్లోనే మంచి ఫలితాలను సాధించింది. కానీ మరలా ఏప్రిల్ 19న రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం అనంతరం ప్రెస్‌మీట్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అత్యవసర సేవల్లో ఉన్న ఉద్యోగులకు తప్ప మిగిలిన వారందరికి ఏప్రిల్ జీతంలో కూడా యధావిధిగా కోత ఉంటుందని ప్రకటించడం చాలా అన్యాయం. దయ తలచినట్లు పెన్షనర్లకు మాత్రం 75% మాత్రమే చెల్లిస్తామనడం దుర్మార్గం. పెన్షనర్ల జీతాల్లో కోత సరికాదని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి చీవాట్లు పెట్టింది. కనుక ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టకు, అహంకారానికి స్వస్తిపలికి జి.ఓ. 27ను రద్దు చేసి మార్చి నెలలో కోత విధించిన జీతాల్ని ఏప్రిల్ నెల జీతాలతో కలిపి చెల్లించాలి. ప్రస్తుత కరోనా ప్రమాదం నుండి బయట పడటానికి ఉద్యోగుల భాగస్వామ్యాన్ని మరింత పెంచే చర్యలు చేపట్టడం తెలంగాణ సమాజానికి మంచిది. ✤

## కామ్రేడ్ పిజుష్ నాగ్ కు అశ్రు నివాళి



త్రిపుర సిఐటియు రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కా. పిజుష్ నాగ్ ఏప్రిల్17, 2020 న అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన వయసు 84 సం. కా॥పిజుష్ నాగ్ గత 50 సంవత్స రాలుగా కార్మికోద్యమంతో మమేకమై పనిచేస్తున్నారు. కోల్ కత్తా లో చదువు ముగిసిన తరువాత ఇండియన్ ఎయిర్ లైన్స్ లో వర్కర్ గా చేరిన ఆయన తదనంతరం మెడికల్ representative వృత్తిని చేపట్టారు. 1970 నుండి కార్మికోద్యమంలో చురుకైన పాత్ర వహించారు. 1974లో త్రిపుర రాష్ట్రానికి చేరుకున్న కా. పిజుష్ అనేక బెదిరింపు లు, అడ్డంకులు అధిగమించి రాష్ట్రంలోని సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఐక్యం చేసి సంఘం బలపడేందుకు తోడ్పడ్డారు. ఒక దశబ్దానికి పైగా త్రిపుర రాష్ట్ర CITU ప్రధాన కార్యదర్శి గా పనిచేశారు. జనవరి 2020లో చెన్నైలో జరిగిన 16 వ మహాసభ వరకు CITU జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యునిగా ఉన్నారు. కా.పిజుష్ నాగ్ మృతి త్రిపుర కార్మిక ఉద్యమానికి కాక మొత్తం CITU కి కూడా తీరని లోటు. కా. పిజుష్ నాగ్ మృతికి తెలంగాణ రాష్ట్ర CITU కమిటీ తీవ్ర సంతాపం తెలియజేస్తుంది. ✤

# నియంత్రణ సంస్థల వైఫల్యాలు.. బ్యాంకుల సంక్షోభాలు..

– కె. వేణుగోపాల్

ఎస్ బ్యాంకు సంక్షోభం బ్యాంకింగ్ వ్యవస్థలో ముఖ్యంగా ప్రయివేట్ బ్యాంకింగ్ వ్యవస్థలోని సంక్షోభాన్ని మరొకసారి బయటపెట్టింది. ఈ మధ్యనే పిఎంపి బ్యాంకు సంక్షోభం వల్ల డిపాజిటర్లు పడ్డ ఇబ్బందులను మరిచిపోకముందే ఎస్ బ్యాంక్ సంక్షోభం రావడం జరిగింది. పెట్టుబడిదారులకు నూతన ఆర్థిక విధానాలు కలిగిస్తున్న లబ్దిని ప్రయివేట్ బ్యాంకుల సంక్షోభాలు తెలియజేస్తున్నాయి. అలాగే ఆర్‌బిఐ సెబీ లాంటి నియంత్రణ సంస్థల వైఫల్యాలనూ ఈ ప్రయివేట్ బ్యాంకుల సంక్షోభాలు తెలియజేస్తున్నాయి. ఇటీవల ఎకనామిక్ టైమ్స్ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్‌లో ప్రధాన మంత్రి మాట్లాడుతూ మేము నిజాయితీ పరులకు కోసం నిలబడతాం, ఆశ్రిత పెట్టుబడిదారులతో కఠినంగా వ్యవహరిస్తాం అని చెప్పారు. కానీ ఎస్ బ్యాంక్ సంక్షోభం ఉదారవాద ఆర్థిక వ్యవస్థలో నియంత్రణ సూత్రాలను పక్కనపెట్టి కార్పొరేట్లు ఎలా లాభపడతారు అనేది తెలియజేసింది.

ఎస్ బ్యాంకు పరిణామాలు మనకు కొన్నాళ్ళ కింద ఐసిఐసిఐ బ్యాంకులో జరిగిన విషయాలను గుర్తుకు తెస్తున్నాయి. ఈ రెండు బ్యాంకులలో చందా కొచ్చర్, రాణా కపూర్‌లు ముఖ్యమైన వ్యక్తులుగా ఉన్నారు. బ్యాంకు వ్యవహారాలను పూర్తిగా తమ నియంత్రణలో ఉంచుకున్నారు. దీని వల్ల కార్పొరేట్ పరిపాలన పద్ధతులు అమలు లేకుండా పోయాయి. అధిపతులుగా ఉన్న వ్యక్తులు బ్యాంకు ప్రయోజనాల కన్నా తమ వ్యక్తిగత, కుటుంబ ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేయడంతో బ్యాంకులు నష్టాల్లోకి వెళ్ళిపోయాయి.

ఎస్ బ్యాంక్ 2004లో స్థాపించబడింది. 2015 కల్లా ప్రయివేట్ రంగంలోని పెద్ద బ్యాంకుల్లో ఎస్ బ్యాంకు ఒకటిగా ఎదిగింది. 2020 మార్చి 5న ఎస్ బ్యాంక్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌ను రిజర్వు బ్యాంకు రద్దు చేసింది. బ్యాంకు ఆర్థిక పరిస్థితి దిగజారిందని ఆర్బీఐ తెలిపింది. తాము ఇచ్చిన రుణాలను ఎస్ బ్యాంకు రాబట్టుకోలేక పోతుందని, పెట్టుబడులను పెంచుకోలేక పోతుందని రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. పరిపాలన పద్ధతులలో కూడా లోపాలున్నాయని ఆర్‌బిఐ తెలిపింది. బ్యాంకును కాపాడుకోవాలంటే కొన్ని తక్షణ చర్యలు అవసరమని రిజర్వు బ్యాంకు తెలిపింది. ఇందులో భాగంగా బ్యాంకు ఖాతాదారు లందరూ ఒక నెల వరకు అంటే ఏప్రిల్ 3 వరకు 50000 రూపాయల కన్నా ఎక్కువ సొమ్మును బ్యాంకు నుంచి విత్ డ్రా చేసుకోవడంపై నిషేధం విధించింది. రిజర్వు బ్యాంకు యొక్క ఈ ప్రకటన ఒక్కసారిగా బ్యాంకు ఖాతాదారులలో అయోమయాన్ని, భయాన్ని సృష్టించింది.

ఎస్ బ్యాంకు పునర్వ్యవస్థీకరణ కోసం రిజర్వ్ బ్యాంకు ఇతర చర్యలను కూడా చేపట్టింది. దీని ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్ బ్యాంకులో 49శాతం వాటాను కొనుగోలు చేస్తుంది. ఎస్ బ్యాంక్ యొక్క మూలధన పెట్టుబడిని 800 కోట్ల నుంచి 5000 కోట్లకు పెంచుతారు. కాబట్టి ఎస్‌బీఐ సుమారు 2450 కోట్లను ఎస్ బ్యాంక్‌లో పెట్టుబడిగా పెట్టాల్సి వస్తుంది. అయితే ఎస్ బ్యాంక్ పూర్తిగా కోలుకోవడానికి సుమారు 20,000 కోట్ల రూపాయల పెట్టుబడి అవసరమని అంచనా వేస్తున్నారు. ఎస్‌బీఐ తన 49శాతం వాటాగా సుమారు 9800 కోట్ల రూపాయలను బ్యాంకులో పెట్టుబడిగా పెట్టాల్సి వస్తుంది. ఎస్‌బిఐ తన 26శాతం వాటాను మూడేండ్ల వరకు కొనసాగించాల్సి ఉంటుంది. ఇలా మరొకసారి ఒక పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ ప్రయివేట్ బ్యాంకును రక్షించనున్నది. దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడటానికి తాము ఎస్ బ్యాంకులో వాటాలు కొంటున్నామని ఎస్‌బిఐ చైర్మన్ రజనీష్ కుమార్ చెప్పారు. పునర్వ్యవస్థీకరించినాక బ్యాంకులో పని చేస్తున్న ఉద్యోగులకు కనీసం ఒక సంవత్సరం వరకు ఉద్యోగ భద్రత, వేతనాల రక్షణ ఉంటుంది. ఎస్ బ్యాంకు సంబంధించిన అన్ని శాఖలూ ఆఫీసులు యథావిధిగా కొనసాగుతాయి. ఖాతాదారుల డిపాజిట్లు, బాండ్‌లు రక్షింపబడ తాయి. అయితే మ్యూచువల్ ఫండ్ కంపెనీల టయర్–1 (ఏటీ1) బాండ్‌లు మాత్రం శాశ్వతంగా రద్దు చేయబడతాయి. ఇది దాదాపుగా 11 వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా.

ఎస్ బ్యాంకు సంక్షోభం నేపథ్యంలో ఎస్ బ్యాంక్ పనితీరుపై కొన్ని ప్రశ్నలు వస్తున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి ఎస్ బ్యాంకు సంక్షోభానికి యూపీఏ ప్రభుత్వమే కారణమన్నారు. యూపీఏ ప్రభుత్వం కూడా ప్రయివేటు బ్యాంకులకు అనుకూలంగానే పనిచేసింది. ఇందులో ఏ మాత్రమూ సందేహం లేదు. 2014లో ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. 2014 తర్వాత ఎస్ బ్యాంకులో జరిగిన పరిణామాలు ఏమిటి? ఎస్ బ్యాంకు పని తీరుపై 2015లోనే యూబీఎస్ అనే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీస్ కంపెనీ అభ్యంతరాలను తెలియజేసింది. బ్యాంక్ ఆస్తుల నాణ్యత గురించి అనుమానం వ్యక్తం చేసింది. తన నెట్ వర్త్ కన్నా ఎక్కువగా అప్పులను బ్యాంకు ఇచ్చిందని అదికూడా అప్పులు తీర్చలేని కంపెనీలకు బ్యాంకు రుణాలు ఇచ్చిందని యుబిఎస్ తెలియ జేసింది. ఇచ్చిన రుణాలలో 25శాతం కన్నా ఎక్కువగా ఎంబిఎఫ్‌సి కంపెనీలకు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు, నిర్మాణ రంగంలోని కంపెనీలకు రుణాలుగా ఇచ్చింది. ఈ మూడు రంగాల్లో కూడా గత మూడు సంవత్సరాలుగా ఎలాంటి వృద్ధి లేదు. దీనివల్ల మొండి బకాయిలు ఎస్ బ్యాంకులో విపరీతంగా పెరిగాయి. అయితే ఈ మొండి బకాయిలను కూడా తమ అకౌంట్లో చూపించకుండా బ్యాంకు జాగ్రత్త పడింది. మొండి బకాయిలను తన రుణాల్లో ఏడు శాతంగా చూపించడం జరిగింది. కానీ నిజానికది 30శాతంగా ఉంది. 2018–19 సంవత్సరంలో 3277 కోట్ల

రూపాయల మొండి బకాయిలను ఎస్ బ్యాంకు దాచి పెట్టింది. మరోవైపు ఖాతాదారులు కూడా తమ డిపాజిట్ సొమ్మును విత్ డ్రా చేసుకోవడం మొదలుపెట్టారు. గత సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబరు మధ్యలో దాదాపు 18000 కోట్ల రూపాయలను ఖాతాదారులు ఎస్ బ్యాంకు నుంచి ఉపసంహరించుకున్నారు. పెరుగుతున్న మొండిబకాయిలు, అలాగే పెరుగుతున్న ఖాతాదారుల నిష్క్రమణ బ్యాంక్ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపించింది.

ఎస్ బ్యాంకు ఇచ్చిన రుణాలు కూడా 2014 నుంచి భారీగా పెరిగాయి. 2014లో 55,000కోట్ల రూపాయలుగా ఉన్న బ్యాంకు రుణాలు 2019 సంవత్సరం కల్లా 2,41,000 కోట్ల రూపాయలకు పెరిగాయి. రుణాలలో దాదాపు 400శాతం పెరుగుదల గత ఐదేండ్లలో ఉన్నది. గత రెండేండ్లలో 1,09,000 కోట్ల రూపాయల అప్పులు ఇచ్చారు. మార్చి 2017లో 1,32,000 కోట్ల రూపాయలుగా ఉన్న బ్యాంకు లోను మార్చి 2019కి 2,41,000రూపాయలకు పెరిగింది. రెండేండ్లలోనే లోను ఖాతా 80 శాతం పెరిగింది. బ్యాంకు రుణాలు ఎవరికి ఇచ్చింది? ఏ కార్పొరేటు సంస్థలు బ్యాంకు రుణ వితరణ వల్ల లాభపడ్డారు? ఆర్థిక వ్యవస్థలో రుణాలు తీసుకొని పెట్టుబడులు పెట్టడానికి కార్పొరేట్ సంస్థలు జంకుతుంటే ఇంత పెద్ద మొత్తంలో ఎవరు రుణాలు తీసుకున్నారు? అలాగే ఇతర బ్యాంకులు రుణ వితరణ చేయలేక సతమతమై పోతుంటే ఒక ఎస్ బ్యాంక్ మాత్రం తన లోను ఖాతాను ఎలా పెంచుకోగలిగింది? దీన్ని లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉన్నది. వైఫల్యం చెందిన కార్పొరేట్ సంస్థలు బ్యాంకింగ్ వ్యవస్థలో ఉన్న లోపాలను ఉపయోగించుకుని ఎస్ బ్యాంక్ దగ్గర రుణాలు తీసుకొని వాటిని తాము ఇదివరకు తీసుకున్న అప్పులను చెల్లించడానికి ఉపయోగించుకున్నాయని స్పష్టమైపోయింది. సహకార బ్యాంకులు కూడా తాము తీసుకున్న రుణాలను చెల్లించడానికే ఎస్ బ్యాంక్ ద్వారా అప్పులు తీసుకున్నాయి. ఇదంతా ఒక పోంజి స్కీమ్ లాగా పని చేసింది. నోట్ల రద్దు తర్వాత ఆర్థిక సంస్థలు ఇచ్చిన రుణాలలో 80శాతం వరకు ఎస్ బ్యాంకు ఎన్‌బిఎఫ్‌సి కంపెనీల ద్వారా ఇచ్చినవే.

ప్రస్తుత ఆర్థిక మందగమనానికి కారణం బ్యాంకులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్‌బిఎఫ్‌సి, రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న సంక్షోభ పరిస్థితులేనని కేంద్ర ప్రభుత్వ మాజీ ఆర్థిక సలహాదారు అరవింద సుబ్రహ్మణ్యం చెప్పారు. వీటిని ఆయన ఫోర్ బ్యాలెన్స్ క్రైసిస్‌గా పేర్కొన్నారు. ఆర్‌బిఐ గాని, సెబి గాని, కేంద్ర ప్రభుత్వం గానీ ఈ సంక్షోభాలను పసిగట్టలేకపోయాయి.

నియంత్రణ వ్యవస్థ వైఫల్యాలను ఇది సూచిస్తున్నది. ఐఎల్ఎఫ్ఎస్, డిహెచ్ఎఫ్ఎల్ సంక్షోభాలను మన నియంత్రణ సంస్థలు ముందుగా తెలుసుకో లేకపోయాయి. పంజాబ్, మహారాష్ట్ర కోపరేటివ్ బ్యాంక్ విషయంలో కూడా ఇలాగే జరిగింది. ఆర్థిక వ్యవస్థ వృద్ధి 5శాతం కన్నా తక్కువగా ఉన్నప్పుడు బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభాలు ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును మరింత క్షీణింప చేస్తాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎస్ బ్యాంకు వ్యవస్థాపకులు రాణా కపూర్‌ను మనీ లాండరింగ్ అభియోగాలపై అరెస్టు చేసింది. కపూర్ భార్య ఆయన ముగ్గురు కుమార్తెలు విచారణను ఎదుర్కొంటున్నారు. ఎస్ బ్యాంక్ కార్పొరేట్ సంస్థలకు ఇచ్చిన రుణాలకు బదులుగా కపూర్ కుటుంబానికి సంబంధం ఉన్న షల్ కంపెనీలకు 'నాకిది నీకది' పద్ధతిలో పెట్టుబడులు వచ్చాయని ఆరోపణలు వస్తున్నాయి. డిహెచ్ఎఫ్ఎల్ కంపెనీకి ఇచ్చిన 600 కోట్ల రుణానికి సంబంధించిన విషయాలను ఈడీ విచారిస్తున్నది. కంపెనీస్ యాక్ట్, సెబి నిబంధనలు, ఆర్‌బిఐ నియంత్రణలను తప్పించుకొని ఎస్ బ్యాంక్ ప్రమోటర్లు తమ ఖాతాదారులను, ప్రజలను మోసం చేశారు. అయితే బ్యాంకులు దివాలా తీస్తే అది ఆ కంపెనీ ప్రమోటర్‌ని మాత్రమే నష్టపరచదు. కంపెనీలో పని చేస్తున్న సాధారణ ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోతారు. ఖాతాదారులు తాము దాచుకున్న సొమ్ము నష్టపోతారు. బ్యాంకుతో సంబంధం ఉన్న ఇతర కంపెనీలు, పరిశ్రమలు ఇబ్బందుల్లో పడతాయి. ఈ కంపెనీల మీద ఆధారపడ్డ అగ్జిలరి కంపెనీలు మూత పడే అవకాశాలు పెరుగుతాయి. ఎన్నో జీవనాలు ధ్వంసం అయ్యే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం – ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు చేసుకునే ఆరోపణల పర్వం కొనసాగుతుంది. కానీ మళ్లీ మళ్లీ వస్తున్న ఈ సంక్షోభాలకు కారణం ఏమిటి అనేది ఎవరూ లోతుగా విశ్లేషించరు. రోగ లక్షణాలను నయం చేయడానికి తాత్కాలికమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది కానీ అసలు రోగాన్ని సమూలంగా నిర్మూలించే దానికి తీసుకోవాల్సిన చర్యల గురించి మాత్రం ఎవరూ మాట్లాడరు. ఎస్ బ్యాంక్ సంక్షోభం ప్రయివేటు, పబ్లిక్ రంగ సంస్థల పనితీరుపై చర్చను ముందుకు తెచ్చింది. ప్రయివేట్ కంపెనీలు విఫలమవడం పబ్లిక్ రంగ సంస్థలు వాటిని కాపాడుకోవడం మనం చూస్తున్నాం. స్టాక్ మార్కెట్ సంక్షోభాలైనా, బ్యాంకులు, పరిశ్రమలు ఇతర ఆర్థిక సంస్థలు మూతపడుతున్న వేళ వాటిని ఆదుకుంటున్నది ఎస్‌బిఐ, ఎల్ఐసీ లాంటి పబ్లిక్ రంగంలో ఉన్న ప్రముఖ ఆర్థిక సంస్థలే. ప్రయివేట్ బ్యాంకులు ఆకర్షణీయమైన ప్రతిపాదనలతో, పబ్లిక్ రంగ బ్యాంకుల కన్నా ఎక్కువ వడ్డీని ఇస్తామన్నా హామీలతో ప్రజల నుంచి పెద్దఎత్తున డబ్బులు సేకరించడంలో విజయం సాధిస్తున్నాయి.

ఇలా సేకరించిన ప్రజల డబ్బును తమ సొంత అవసరాల కోసం వాడుకుంటున్నారు. ప్రభుత్వాలు నియంత్రణ సంస్థలు వారికి అండగా ఉండటంతో వారు చేస్తున్న మోసాలు బయటకు రాలేకపోతున్నాయి. ప్రజలను ముంచేసి కార్పొరేట్ సంస్థల, ప్రమోటర్ల కుటుంబాల ప్రయోజనాలను మాత్రమే అవి కాపాడుతున్నాయి. ఎస్ బ్యాంక్ సంక్షోభం దీనిని స్పష్టంగా తెలియజేసింది. పబ్లిక్ రంగ సంస్థలను, బ్యాంకులను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం బ్యాంకుల విలీనం పేరుతో వాటిని ప్రయివేటీకరించే ప్రయత్నం చేస్తున్నది. ఎస్ బ్యాంక్ సంక్షోభం నేపథ్యంలో ప్రపంచంలోనే గొప్ప బీమా సంస్థగా ఉన్న ఎల్ఐసీలో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను ప్రారంభించడం ఎవరికి ప్రయోజనకరంగా ఉంటుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వ బ్యాంకులు, బీమా సంస్థలు, ఇతర ఆర్థిక సంస్థల ప్రయివేటీకరణను అడ్డుకోవాలి. ఆర్థిక రంగంలోని నియంత్రణ సంస్థలకు పూర్తి స్వయం ప్రతిపత్తిని ఇవ్వాలి. నియంత్రణ సంస్థలు పారదర్శకంగా పని చేయాలి. ఈ సంస్థల కార్యకలాపాలలో ప్రభుత్వ జోక్యం ఉండకూడదు. అప్పుడే ఎస్ బ్యాంకు లాంటి సంక్షోభాలను నివారించగలుగుతాం.

✤

# సైలెన్స్ ప్లీజ్ ...!

"నాన్న! ఏమి డిసైడ్ చేసావ్!?"
...మౌనం...
"నువ్వు ఒప్పుకున్నా లేకున్నా, నేను అతడినే చేసుకుంటా!"
"సరే నేను ఆఫీస్ కు వెళుతున్నా" అని విసవిసలాడుతూ వెళ్ళిపోయింది కూతురు.
"నాన్నా! ఈయనే నా ఫియాన్సీ... రమేష్..."
తలెత్తి చూసాడు.
నమస్కారం అన్నట్లుగా చేతులు జోడించాడు ఆ కుర్రాడు.
ఏమి పట్టించుకోకుండా మళ్లి పేపర్లో తలదూర్చాడు.
ఇద్దరు ఆయనకు ఎదురుగా ఉన్న సోఫాలో కూర్చున్నారు.
"నేను మీ అమ్మాయి ప్రేమించుకున్నాం. ఒకరిని విడిచి ఒకరం ఉండలేము. పెళ్లిచేసుకుంటాం" అని గోడకు చెబుతున్నట్లే చెప్పాడు.

---

మళ్లి ఉదయాన్నే గొడవ.
"అదేంటి నాన్నా ! ఏమి మాట్లాడవు. నాకున్నది నువ్వే కదా! అమ్మ లేనే లేదు...నీకు ఇష్టం లేదా!? ఏదో ఒకటి చెప్పు.!?"

---

"సరే! నువ్వు బాధ్యత తీసుకోలేకపోతే, మేమె ఏదో గుడిలో పెళ్ళిచేసుకుని వస్తాం!" అని వెళ్ళిపోయింది.

---

ఆ రోజు సాయంత్రం ఇంటి ముందు ఆటో ఆగింది. కొత్త దంపతులు దిగారు. ఇద్దరి మెడలో పూల దండలు. చుట్టూ పక్కల వాళ్ళు వింతగా చూస్తున్నారు. ఎవరిని పట్టించుకోకుండా ఇంట్లోకి నడిచారు.
"నాన్నా! ఆశీర్వదించండి. "పాదాలకు నమస్కరించారు.
ఆయన పాదాలు వెనక్కి జరిపి లేచాడు.
మారు మాట్లాడకుండా లోపలకి నడిచాడు.
అమ్మాయి బట్టలు, సామాన్ల బాగు తెచ్చి పెట్టాడు. ఇక వెళ్లండన్నట్టు చూసాడు.
అమ్మాయి కళ్ళనుండి జలపాతం...కుర్రాడి కళ్ళలో దిగ్భ్రాంతి
కొద్ది నిమిషాలలో తేరుకుని ఆ బాగ్ తీసుకుని బయటకు నడిచారు.

---

కొన్ని రోజులు గడిచాయి.
అమ్మాయి అదే బాగుతో ఇంటి ముందు ప్రత్యక్షమైంది.
ఏమైందన్నట్టు చూసాడు.
"మోసపోయాను నాన్నా! వాడు పరమ దుర్మార్గుడు. మన ఆస్తి మీద కన్నేసి నన్ను వలలో వేసుకున్నాడు. నీ నుండి ఉలుకు పలుకు లేకపోయేసరికి నన్ను తన్ని తరిమేశాడు."అని బోరు మంది.
చిరునవ్వు నవ్వాడు నాన్న! లోపలి వెళ్ళు అన్నట్టు చేయి చూపించాడు.

✤

– సత్యభాస్కర్

# మనిషి × మృత్యువు

ప్రకృతితో చెలగాటమాడితే – అది ప్రకోపిస్తుంది!
దాని ఆగ్రహం ముందు – ఈ భూగోళంతో సహా
సమస్త మానవాళి – మాడి మసై పోవాల్సిందే!

ఇది చరిత్రలో – పదే పదే పునరావృతమైన దృశ్యమే
కొత్తేమి కాదు!

గతం నుండి గుణపాఠం నేర్వని
మానవాళికి, మరో పాఠం నేర్పించడానికా!?
లేక, ఈ నరజాతిని తుడిచి పెట్టి
కొత్త జీవులకు, ఈ నేలను అప్పగించడానికి
ప్రకృతి ఈ విధంగా పంజా విసురుతోందా!?

దురాశ, అహంకారం, ద్వేషం, అసూయ
లాభాపేక్ష, అమానుషత్వం రూపుదాల్చిన పెట్టుబడి
ప్రపంచమంతా విస్తరించి – పంచభూతాలను చెరబట్టి
తనదే ఆధిపత్యమని విర్రవీగుతుంటే
ప్రకృతి శిక్షించబూనుకుందా!?

కుల, మత, ప్రాంత, జాతి, లింగ వివక్షలతో
మనుషులమనే మరిచిపోయిన మృగాలు
రాజ్యమేలుతుంటే, చూడలేక ప్రకృతి
'ఇహ చాలంటూ'యావత్ మానవాళికే
తెరదించనుందా!?

మానవ ప్రపంచమంతా, ఒక తాటిమీదకొచ్చి
తమ జాతి మనుగడ కోసం
తమ అస్త్ర,శస్త్ర,సాంకేతిక,శాస్త్ర పరిజ్ఞానాలను
ఈ కరోనా మహమ్మారి మీద ప్రయోగిస్తారా!?
లేక,తమలో తాము కలహించుకుంటూ నశిస్తారా!?

✤

– సత్యభాస్కర్

# పాలకులకైనా... పాలితులకైనా...

గొడ్డు మాంసం కొన్నాడని అఖ్లాఖ్ ను
గొడ్డును చంపినట్టు చంపినపుడు - ఇంత బాధ లేదు.....!
సంచారజాతి ప్రజల్ని ఊరినుండి వెళ్ళగొట్టడానికి
ఆ జాతి పసిమొగ్గ ఆశల కన్నులైనా ఇంకా విచ్చుకోని
కాశ్మీరీ కుంకుమపూరెమ్మ ఎనిమిదేళ్ల అసిఫాను
గుడిలో బంధించి
వారం రోజులు అత్యాచారం చేసి చంపినపుడూ
ఇంత భయం లేదు.....!!

నక్సలైట్లనే నెపం మీద
మనుషుల్ని బూటకపు ఎన్‌కౌంటర్ లలో కాల్చి పడేసినపుడు
ఇంత స్పందన లేదు.....!
దేశద్రోహులంటూ
సాయిబాబా వరవరరావు మొదలు మేధావుల్ని
గృహనిర్బంధంలో జైలు నిర్బంధంలో శిలువేసినపుడూ
ఇంత సమాలోచన లేదు.....!!

ఢిల్లీలో పంజాబ్ లో విప్లవబావుటాలై గొంతెత్తిన విద్యార్థులను
రాజ్యహంకారం రంకెవేసి
కాళ్లు చేతులు తలలు విరగ్గొట్టి పారేసినపుడు
ఇంత ఆందోళన లేదు.....!
షాహీన్ బాగ్ ఉద్యమంలో నక్షత్రాలై నిలిచిన మహిళలను
మగపోలీసులు పొట్టుపొట్టుగా కొట్టినపుడూ
ఇంత ఆలోచన లేదు.....!!

ఒకనాడు కారంచేడులో దళితుల్ని సామూహికంగా హత్య చేసినప్పుడు
మరోనాడు గుజరాత్ లో దళిత మహిళపై
బహిరంగంగా అత్యాచారం చేసినప్పుడు
ఇంత వణుకు లేదు.....!
ఈశాన్య రాష్ట్రాలలో మోహరించబడిన కేంద్ర పోలీస్ ఫోర్స్ దాష్టీకాలను
ఇరోం షర్మిల లాంటివాళ్లు దశాబ్దాల పాటు ప్రశ్నించినపుడూ
ఇంత అలర్ట్ లేదు.....!!

దక్షిణాఫ్రికాలో సిరియాలో లక్షలాదిమంది పసికందులు
ఆకలి చావులు చస్తున్నప్పుడు - ఇంత ఆర్ద్రత లేదు.....!
పేదవాళ్లు ఉట్టికి స్వర్గానికి అందలేక వగచుతున్నప్పుడు
తరాలకు తరాలు పీడనలో మ్రగ్గుతున్నప్పుడు
ఆధిపత్యాలు అణచివేతలు
వికృత రూపాలు దాల్చుతున్నప్పుడూ-ఇంత ఆవేదన లేదు.....!!

కార్పొరేట్ కుట్రలు కోట్లాది రూపాయల్ని దోచి దోచి
కోట్లాదిమంది ప్రజల్ని పేదవాళ్లను చేస్తున్నప్పుడు
ఇంత అలజడి లేదు....!
అవినీతి రాజకీయం ఓటుకు పదివేలు పంచి
అధికారం మరిగి అరాచకం చేస్తున్నప్పుడూ
ఇంత ఆదుర్దా లేదు.....!!

ఎన్ ఆర్ సి మరియు సిఎఎ లతో
రాజ్యాంగ మౌలిక సూత్రాల్ని విస్మరించి
నేతలు మతప్రాతిపదికన దేశ ప్రజల్ని విభజించపూనినపుడు
ఇంత కలవరం లేదు...!
శ్రమ పొలంలో తమ రెక్కలు ముక్కలు చేసుకుని
దేశానికి అన్నం పెట్టిన రైతులు
తమ బిడ్డలకు అన్నం పెట్టుకోలేక
ఆత్మహత్యలు చేసుకున్నప్పుడూ - ఇంత కనికరం లేదు...!!

మత మౌఢ్యానికి వ్యతిరేకంగా నిలబడ్డారని
నరేంద్ర ధబోల్కర్, గోవింద్ పన్సారే, కల్బుర్గి, గౌరీలంకేశ్ ల
ఊపిరి తీసినపుడు - ఇంత ఉలుకు లేదు...!
ఆర్టికల్ 370 రద్దుతో గత 237 రోజులుగా
కాశ్మీర్ ఊపిరిని జైలులో నిర్బంధించి ఉంచినా
ఇంత ఉద్వేగం లేదు...!!

ఇప్పుడు కరోనా వచ్చింది...!
మనిషి నుండి మనిషికి శరవేగంగా ప్రాకుతుంది...
రోజుల్లో ప్రాణాల్ని హరిస్తుంది...
సామూహికంగా మనుషుల్ని బలిగొంటుంది...
అంటేనే అందరి ప్రాణం ఝల్లుమంటుంది...
చావు మనదాకా వస్తోందంటే
హృదయం గుర్తొస్తోందొక్కొక్కరికీ !!

ఇప్పుడు మానవతా రాగాలు...
దూర సుదూర మమతా గానాలు...
అందరూ బాగుండాలనే ఆకాంక్షలు...
ప్రేమ ఆప్యాయత అన్నీ ఉపరితలం మీదికొచ్చాయి...!
కాలుష్యం స్ఫురణకొస్తోంది...
దేవుడికి కాదు సైన్సుకు దండం పెట్టాలని స్మరణకొస్తోంది!!

ఇప్పుడు ప్రతి మనిషి తనచుట్టూ తాను కంచె నాటుకున్నా సరే...
తల్లీబిడ్డలు తాకుకోకున్నా సరే...
ఎవరి చావుకెవరూ హాజరు కాకున్నా సరే...
కన్నీటిని కర్తవ్యంగా మ్రింగుకున్నా సరే...
ప్రాణం మిగిలితే చాలు అనిపిస్తోంది...!
బ్రతుకంటే ఎంత తీపి... ఉంటే ఉండనీ... తప్పు లేదు.....
కానీ...అమానవీయత అసమానతలే అసలు వ్యాధులని
కనీసం కరోనా భయం పోయాకైనా గుర్తుకొచ్చేనా మరి??!!

ఫ్రెంచి విప్లవం చెప్పినా-రాబోయే నూతన విప్లవాలు చెప్పినా...
ప్రకృతి చెప్పినా...సైన్స్ చెప్పినా...
స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలే ప్రపంచ విలువలని...
ప్రైవేటు ఆస్తికి కళ్లెమే అత్యాశల విరుగుడని...
గుడిసె పెరిగి మల్టీప్లెక్స్ తరగడమే మార్గమని.....
మనిషిని మనిషి ప్రేమించడమే అంతిమమని...
తెలిసి వచ్చేనా... ఈ కరోనాతోనైనా...ఇకనైనా...?????!!!!!

- జి. కళావతి

## ఏప్రిల్ 21 జాతీయ నిరసన దినం - సిఐటియు తెలంగాణ రాష్ట్ర రిపోర్ట్

సిఐటియు అఖిల భారత కేంద్రం ఇచ్చిన జాతీయ నిరసన దినం పిలుపు రాష్ట్రంలోని **34** జిల్లాలలో, **1210** కేంద్రాల్లో విజయవంతంగా జరిగింది. మొత్తం **13,697** మంది పాల్గొన్నారు. కార్యక్రమ వివరాలు : **238** మండలాలు, **561** గ్రామాలు – **53** మున్సిపల్ పట్టణాలు, **187** వార్డులు – **593** పనిప్రదేశాలు, **597** కుటుంబాలు – **24** క్లస్టర్ లు **74** పరిశ్రమలలో కలిపి సుమారు **60** రకాల కార్మికులు పాల్గొన్నారు. ప్ల కార్డులు, నల్ల రిబ్బన్లు, డిమాండ్ బాడ్జీలు, బ్యానర్లు తదితర రూపాలలో నిరసన జరిగింది. లాక్ డౌన్ నిబంధనలు, భౌతిక దూరం పాటిస్తూనే ఈ కార్యక్రమం చేపట్టాము.

నిర్వహణ : ఈ నిరసన కార్యక్రమం జయప్రదంగా జరగటానికి ఏప్రిల్ **19**న కామ్రేడ్ కె.హేమలత గారితో ఆన్ లైన్ క్లాస్ నిర్వహించాము. **270** మంది విన్నారు. అదేవిధంగా రాష్ట్ర కేంద్రం నుండి నిర్దిష్ట సూచనలతో సర్క్యులర్ క్షేత్ర స్థాయి వరకు పంపించాము. సిఐటియు తెలంగాణ రాష్ట్ర యూట్యూబ్ ఛానల్‌ను కూడా వినియోగించాము.

స్పందన : వలస కార్మికులు, దినసరి కూలీలు, అతితక్కువ వేతనాలతో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న కేంద్రప్రభుత్వ వైఖరిని ఎండగట్టడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడింది. మనం రూపొందించిన డిమాండ్లు కూడా విస్తృత కార్మికవర్గానికి వర్తించేవి కావటం వల్ల ఆలోచింపచేసేవిగా ఉన్నాయి. కరోనా సంక్షోభ సమయంలో కార్మిక వర్గ సమస్యలపై సిఐటియు చొరవతో జరిపిన ఈ నిరసన పట్ల సానుకూల స్పందన వ్యక్తమైంది.

| క్ర. సం. | జిల్లా పేరు | మొత్తం నిరసనలు | | ఎన్ని మండలాల్లో జరిగింది | ఎన్ని గ్రామాల్లో జరిగింది | ఎన్ని మున్సిపల్ పట్టణాల్లో కేంద్రాల్లో | ఎన్ని మున్సిపల్ వార్డుల్లో జరిగింది | ఎన్ని పని ప్రాంతాల్లో జరిగింది | ఎన్ని పరి శ్రమల్లో జరిగింది | ఎన్ని క్లస్టర్స్‌లో జరిగింది | ఎన్ని రూపాల్లో జరిగింది | ఎన్ని ఇండ్ల ముందు జరిగింది | ఎన్ని రంగాల నుండి పాల్గొన్నారు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఎన్ని కేంద్రాలు | ఎంతమంది పాల్గొన్నారు | | | | | | | | | | |
| 1 | అదిలాబాద్ | 7 | 150 | 7 | 14 | | | 7 | | | | | 4 |
| 2 | మంచిర్యాల | 24 | 386 | 12 | 8 | 1 | 6 | 17 | 4 | 1 | 4 | | 12 |
| 3 | కుమురంభీం | 48 | 450 | 14 | 48 | 1 | 16 | 10 | | | | 15 | 6 |
| 4 | నిర్మల్ | 17 | 106 | 11 | 15 | 3 | 6 | 5 | | | | 6 | 2 |
| 5 | కరీంనగర్ | 49 | 322 | 6 | 17 | 2 | 14 | 17 | 10 | | | 12 | 11 |
| 6 | జగిత్యాల | 10 | 120 | 10 | 50 | 1 | 1 | 30 | 0 | | | 15 | 7 |
| 7 | పెద్దపల్లి | 27 | 891 | 10 | | 4 | 7 | | 3 | | | 7 | 12 |
| 8 | సిరిసిల్లా | 5 | 40 | 4 | 4 | 2 | 3 | 2 | | | 2 | 14 | 3 |
| 9 | నిజామాబాద్ | 43 | 800 | 18 | 38 | 3 | 32 | 100 | 0 | | | 6 | 11 |
| 10 | కామారెడ్డి | | | సమాచారం లేదు | | | | | | | | | |
| 11 | వరంగల్ అర్బన్ | 21 | 316 | 7 | 16 | 1 | 17 | 5 | 0 | 1 | 2 | | 5 |
| 12 | వరంగల్ రూరల్ | 10 | 153 | 7 | 9 | 1 | 3 | 1 | 0 | 0 | 2 | | 10 |
| 13 | భూపాలపల్లి | 158 | 850 | 9 | 106 | 1 | 7 | 120 | 1 | 0 | 4 | 7 | 6 |
| 14 | ములుగు | 35 | 230 | 8 | 35 | 0 | 0 | 10 | 0 | 0 | 1 | 17 | 5 |
| 15 | జనగాం | 31 | 285 | 6 | 23 | 1 | 0 | 23 | 0 | 0 | 2 | 0 | 4 |
| 16 | మహబూబాబాద్ | 8 | 100 | 5 | 0 | 3 | 3 | 1 | 0 | 0 | 1 | 0 | 4 |
| 17 | ఖమ్మం | 64 | 770 | | 17 | 4 | 14 | 13 | | 1 | 2 | 26 | 9 |
| 18 | కొత్తగూడెం | 47 | 810 | 14 | 16 | 4 | 4 | 15 | | | 4 | | 9 |
| 19 | మెదక్ | 69 | 450 | 20 | 42 | 4 | 3 | 32 | 4 | 2 | 3 | 30 | 12 |
| 20 | సంగారెడ్డి | 73 | 895 | 26 | 30 | 8 | 15 | 120 | 31 | 10 | 5 | | 11 |
| 21 | సిద్ధిపేట | 48 | 560 | 16 | 33 | 3 | 3 | 0 | 1 | 1 | 1 | 2 | 9 |
| 22 | మహబూబ్‌నగర్ | 80 | 520 | 11 | | 3 | | 12 | | | | | 8 |
| 23 | వనపర్తి | 48 | 620 | 9 | | 4 | | 11 | | | | | 9 |
| 24 | నాగర్‌కర్నూల్ | 22 | 220 | 8 | | 4 | | 8 | | | | | 8 |
| 25 | గద్వాల్ | 22 | 520 | 8 | | 4 | | 8 | | | | | 8 |
| 26 | నారాయణపేట్ | 22 | 520 | 7 | | 1 | | 5 | | | | | 8 |
| 27 | నల్గొండ | 52 | 780 | 15 | | 7 | | 22 | | | | | 12 |
| 28 | సూర్యాపేట | 22 | 580 | 14 | | 3 | | 12 | | | | | 8 |
| 29 | భువనగిరి | 56 | 540 | 11 | 36 | 6 | 20 | 10 | 6 | 3 | 2 | 10 | 10 |
| 30 | వికారాబాద్ | 5 | 136 | 3 | 2 | 1 | 1 | 0 | 0 | 0 | | 1 | 5 |
| 31 | మేడ్చల్ | 49 | 1118 | 8 | 5 | 4 | 10 | 19 | 20 | 5 | | 350 | 8 |
| 32 | రంగారెడ్డి | 37 | 203 | 17 | 50 | 5 | 20 | 2 | 0 | 3 | | 70 | 6 |
| 33 | హైదరాబాద్‌సెంట్రల్ | 76 | 740 | 0 | 0 | 0 | 8 | 55 | 0 | 0 | | 25 | 12 |
| 34 | హైదరాబాద్‌సౌత్ | 8 | 125 | 0 | 0 | 0 | 8 | 2 | 0 | 1 | | 8 | 6 |
| | | **1293** | **15306** | **321** | **614** | **89** | **221** | **694** | **80** | **28** | **35** | **621** | |

Manaworker (Monthly) Date of Pub: 2/04/2020 Date of Post.: 6/01/2020 RNI No. TELTEL/2014/59323 H/SD/491/2018-20

# సిఐటియు మే డే ప్రతిజ్ఞ

**ఈ 2020 మే డే సందర్భంగా కార్మికులు, పీడిత ప్రజలమైన మేము చేస్తున్న ప్రతిజ్ఞ...**

- కరోనా వైరస్ కు వ్యతిరేకంగా, సురక్షితంగా ఉండటానికి, మన ఆరోగ్యం కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాడదాము.
- ఎనిమిది గంటల పనిదినం అనే హక్కు ఏదైతే దాడికి గురికాబోతోందో దానిని కాపాడుకోవటానికి ఐక్యంగా పోరాడదాము.
- కార్పొరేట్, బడా వ్యాపారవేత్తల సంపద, ఏదైతే కార్మికుల శ్రమ ఫలితంగా సృష్టించబడిందో, దానిని రక్షించే క్రమంలో కరోనా వైరస్ ప్రభావం వల్ల తీవ్రతరమైన ఆర్థిక సంక్షోభం యొక్క భారం మొత్తాన్ని కార్మికవర్గం పైన వెయ్యాలని, వారిని మరింత పేదలుగా మార్చాలని ప్రయత్నిస్తున్న పెట్టుబడిదారుల, వారి కొమ్ము కాచే ప్రభుత్వాల మోసం, కుతంత్రాలకు వ్యతిరేకంగా, కార్మికులు కష్టపడి సాధించుకున్న హక్కులపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా, కార్మికవర్గ ఐక్యతకు భంగం కలిగించే అన్ని ప్రయత్నాలను తిప్పికొట్టడానికి మేము ఏకమవుదాము. ఐక్యంగా పోరాడదాము.
- కార్మికవర్గంతో పాటు అన్ని పీడిత వర్గాల ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసి, వారిని మతం, కులం, రంగు, కులం, లింగం ప్రాతిపదికన విడగొట్టాలని ప్రయత్నిస్తున్న ప్రభుత్వ కుయుక్తులను ఐక్యంగా తిప్పికొడదాము.
- సామ్రాజ్యవాదం ప్రపంచంపై తన ఆధిపత్యాన్ని పెంచుకొని, తద్వారా అంతర్జాతీయ పెట్టుబడి యొక్క ఆదేశాలను అమలు చేసే క్రమంలో కార్మికులు, ప్రజలపై చేస్తున్న దాడులను త్రిప్పికొట్టడానికి ఐక్యమవుదాము.
- పెట్టుబడిదారీ దోపిడీ వ్యవను అంతమొందించి, దోపిడీ రహిత నూతన సోషలిస్టు సమాజాన్ని నిర్మించటానికై పోరాటాలను మరింత ఉద్ధృతం చేయటానికి ఏకమవుదాం.

**మే డే వర్ధిల్లాలి ! - కార్మిక వర్గ ఐక్యత వర్ధిల్లాలి!**

**కార్మిక కర్షక మైత్రి వర్ధిల్లాలి! - సోషలిజం వర్ధిల్లాలి!**

**క్యాపిటలిజం నశించాలి!!**



Printer, Publisher P. Rajarao on behalf of CITU Telangana State Committee, Printed at Navatelangana Printers Pvt.,Ltd. Plot No.21/1, Azamabad, Industrial Area, Near RTC Kalyana Mandapam, Musheerabad, Hyderabad - 20. Published from CITU Office, 1-7-139/44, SRK Nagar, Zamistanpur, Hyderabad - 20. Editor : Padmasri.